

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA

TELUGU DAILY

నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 231 | ఎడిటర్ : బి. వెంకటేశం | ఆదివారం, నవంబర్, 24, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-






## మహారాష్ట్ర సీఎం పీఠం దక్కేదెవరికి..?

### షిండే, ఫడ్నవిస్ మధ్యనే పోటీ

**ముంబయి,నవంబర్ 23:**
మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తేలిపోయాయి. బీజేపీ సారథ్యం లోని 'మహాయుతి' కూటమి.. కాంగ్రెస్ సారథ్యంలోని 'మహా వికాస్ అఘాడి'ని విజయానికి అతిదూరంగా పరిమితం చేసి అఖండ విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో ఇప్పుడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి పీఠం ఎవరిని వరించనుందనే అంశంపైనే ప్రధానంగా అందరి దృష్టి ఉంది. షిండే ముఖ్యమంత్రిగానే అసెంబ్లీ ఎన్నికలు వెళ్తున్నామని బీజేపీ అధిష్ఠానం ముందుగానే ప్రకటించినప్పటికీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. దేవేంద్ర ఫడ్నవిస్‌కు అసెంబ్లీ ఎన్నికల ప్రచార కీలక బాధ్యతలను బీజేపీ అప్పగించడం, అందుకు తగ్గట్టే ఆయన సమర్ధవంతంగా పార్టీని విజయపథంలో నిలపడంతో దేవేంద్ర ఫడ్నవిస్ చూపించిన చాణ క్యం ఆ పార్టీ అధిష్ఠానం ప్రశంసలు అందుకుంటోంది. మహాయూతి కూటమి తిరిగి అధికారంలోకి వస్తే సీఎం ఎవరనే ప్రశ్నకు ఎన్నికల ముందు నుంచి ఫడ్నవిస్ తన అభిప్రాయాన్ని కుండబద్ధలు కొడుతూ వచ్చారు. దీనిపై కేంద్ర మంత్రి అమిత్‌షా కూటమి నేతలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని, కూటమి నేతలందరితో సంప్రదించిన తర్వాతే సీఎం ఎంపిక ఉంటుందని చెప్పారని, దీనిపై ఎలాంటి వాదనలు, ప్రశ్నలకు తావులేదని అన్నారు. ఇదే విషయాన్ని కౌటింగ్‌కు కొద్ది గంటల ముందు కూడా ఫడ్నవిస్ పునరుద్ఘాటించారు.

# మహారాష్ట్ర పట్టం.. మహా'యుక్తి'కే..

## పడిలేచిన కమలం.. అధికారం నిలబెట్టుకొన్న మహాయుతి..!



**ముంబయి,నవంబర్ 23: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని మహాయుతిసర్కారు పట్టు నిలుపుకొంది. 2019 నుంచి ముగ్గురు ముఖ్యమంత్రులు, నలుగురు డిప్యూటీ సీఎంలను చూసిన ఈ రాష్ట్ర ఎన్నికలు హెూరాహెూరీగా జరిగాయి. ఓబీసీ ఓట్ల సమీకరణ, ఆకర్షణీయమైన పథకాలు, మహిళల ఓట్లు విజయంలో కీలక భూమిక పోషించాయి. భాజపా, శివసేన శిందే, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ.. ఇలా మూడు పార్టీలు మెరుగైన ప్రదర్శన చేయడం కూటమి విజయానికి దోహదం చేశాయి. ఈ ఎన్నికలను అత్యధికంగా ప్రభావితం చేసిన అంశం ఓబీసీ సమీకరణ. కీలకమైన మరాఠా ఓటర్లు మహావికాస్ అఘాడీలోని కాంగ్రెస్ వైపు కొంత మొగ్గు చూపుతున్నట్లు గ్రహించిన కమల బృందం తన వ్యూహానికి పదును పెట్టింది.**

మరాఠా వంటి బలమైనవర్గం కాకుండా ఉన్న ఇతరత్రా వర్గాలన్నింటినీ భాజపా ఏకీకృతం చేసింది. ముఖ్యంగా ఓబీసీ ఓట్ల పైనే ప్రధానంగా దృష్టి పెట్టింది. భాజపా ఈ రాష్ట్రంలో 90ల నుంచే వీరిని తమ వైపు ఆకర్షించడానికి యత్నాలు మొదలుపెట్టింది. ముఖ్యంగా మాలి, ధంగర్, వంజరి వర్గాలు కమలనాథులకు అండగా ఉన్నాయి. మరాఠాలకు ఓబీసీ రిజర్వేషన్లు ప్రకటిస్తే తమ వాటా తగ్గుతుం దని చాలా జాతుల్లో భయాలున్నాయి. వాటిని కమలం పార్టీ ఓట్లుగా మలుచుకుంది. మరోవైపు మహావికాస్ అఘాడీ మాత్రం పూర్తిగా మరాఠా రిజర్వేషన్ల అంశం పైనే ఆధారపడింది. అధికారంలోకి వస్తే వారికి రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చింది. చిత్రం ఏంటంటే, మరాఠా వర్గానికి ఏక్‌నాథ్ శిందే అక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నా రు. 'మహాయుతి' ముఖ్య నేతగా పేరొందా రు. దాంతో మహావికాస్ అఘాడీ ఆశించిన స్థాయిలో పెద్ద ఎత్తున మరాఠా ఓట్లు వాళ్లకి పడలేదు. ఈసారి ప్రధాన పార్టీలైన భాజపా–కాంగ్రెస్ 76 సీట్లలో ముఖాముఖి తలపడ్డాయి. గత కొన్నేళ్లుగా పలుచోట్ల జరిగిన ఇలాంటి పోరులో హస్తం పార్టీ పక్షాన సానుకూల ఫలితాలు వచ్చిన సందర్భాలు అతి తక్కువ. ఈసారి ఫలితాలను జాగ్రత్తగా గమనిస్తే.. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 44 సీట్లను గెలుచుకోగా.. ఈసారి ఆ సంఖ్య గణనీయంగా పడిపోయింది. ఆమేరకు భాజపాకు సీట్ల సంఖ్యలో పెరుగుదల కనిపించింది. మహారాష్ట్ర రాజకీయాల్లో 11 జిల్లాలున్న విదర్భలో విజయాన్ని అధికారానికి ద్వారంగా భావిస్తారు. ఇక్కడ 62 స్థానాలున్నాయి. కొన్నేళ్లుగా ఇక్కడ భాజపా ఆధిక్యాన్ని ప్రదర్శిస్తోంది. ఇక షుగర్ బెల్ట్ లో బిజెపి బలంగా ఉన్న శరద్ పవర్‌ఎన్సీపికి చుక్కలు చూపింది.. ఇక ముంబైలోనూ, చుట్టు ఉన్న అర్బన్ ప్రాంతాలలో థాక్రే శివసేనకు ఎదురు దెబ్బలే తగిలాయి.. గతంకంటే ఎంవిఎ కూటమి 60శాతం స్థానాలు తగ్గాయంటే బిజెపి హవా ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. మహారాష్ట్ర అసెం బ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమిలోని బీజేపీ 149, శివసేన ఏక్‌నాథ్ షిండే పార్టీ 81,ఎన్సీపీ అజిత్ పవార్ వర్గం 59 స్థానాల్లో పోటీ చేశాయి. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమిలోని కాంగ్రెస్ 101,శివసేన–యూబీటీ 95, ఎన్సీపీ–ఎస్పీ 86 స్థానాల్లో బరిలోకి దిగాయి. ఇక శనివారం కౌంటింగ్ జరుగుతుండగా..ఇప్పటి వరకు ప్రకటించిన ఫలితాల్లో అధికార మహాయుతి కూటమిలోని బీజేపీ132చోట్ల, శివసేన షిండే పార్టీ 55 స్థానాలు, అజిత్ పవార్ ఎన్సీపీ 41 చోట్ల విజయం సాధించాయి. మొత్తమ్మీద బీజేపీకూటమి 228స్థానాల అధిక్యంలో కొనసాగుతోంది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమిలోని కాంగ్రెస్16, శివసేన -యూబీటీ 21,ఎన్సీపీ–ఎస్పీ 10 స్థానాల్లో అధిక్యంలోఉన్నాయి.. ఈకూటమి 47 స్థానాలకు పరిమితం కానున్నట్లు ఓట్ల లెక్కింపు సరళిని బట్టి తెలుస్తోంది.. కాగా, ఎంఐఎం రెండు సీట్లలో పాగా వేసింది. మరో 11 చోట్ల ఇతరులు అధీక్యంలో కొనసాగుతున్నారు. మహాయుతి విజయం వెనుక ఓబీసీ అంశం బలంగా పని చేసిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అదేవిధంగా బీజేపీ నేతల ప్రచారంతో వారు ఇచ్చిన ఎన్నిక లహామీలు ప్రజల్లోకి వెళ్లాయి. సమిష్టిగా మహాయుతి నేతలు పని చేయటమే విజయానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

### 'అది ఫార్మాసిటీ కాదు

## ఇండస్ట్రియల్ కారిడార్'

### కొడంగల్ భూసేకరణపై సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్,నవంబర్ 23,తెలంగాణ పత్రిక :** కొడంగల్‌లో ఏర్పాటు చేసేది ఫార్మా సిటీ కాదని ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. లగచర్ల ఘటనపైన శనివారం సీఎంకు వామ పక్ష పార్టీల ప్రతినిధుల బృందం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి.. కొడంగల్ ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి తన భాధ్యత అని, నా సొంత నియోజకవర్గ ప్రజలను నేనెందుకు ఇబ్బంది పెడతానన్నారు. నియోజకవర్గంలో యువత,మహిళలకు ఉపాధి కల్పించడమే తన ఉద్దేశమని స్పష్టం చేశారు. కొడంగల్ లో కాలుష్యరహిత పరిశ్రమలే ఏర్పాటు చేస్తామని చెప్పారు. భూసేకరణ పరిహారం పెంపును సైతం పరిశీలిస్తామని అన్నారు. భూసేకరణ నేపత్యంలో గురువారం వామపక్ష పార్టీలు వికారాబాద్ జిల్లా లగచర్ల, రోటిబండ తండాల్లో పర్యటించి అక్కడి రైతులు, మహిళలతో మాట్లాడారు. లగచ్ల రైతుల గోడను సీఎం రేవంత్ రెడ్డికి వినిపిస్తామని ఆ సందర్భంలో చెప్పారు. ఈ నేపథ్యంలో ఇవాళ సీఎంతో భేటీ అయ్యారు. వ్యవసాయ శాఖపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయం వేదికగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజాప్రభుత్వ విజయోత్సవాల్లో భాగంగా ఈనెల 30న మహబూబ్ నగర్‌లో జరుగనున్నరైతు సదస్సు పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలోని రైతులందరూ మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేసే సదస్సులో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## భద్రాద్రి రామయ్య ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం: మంత్రి పొంగులేటి

**భద్రాచలం,నవంబర్ 23,తెలంగాణ పత్రిక :**
ఇందిరమ్మ రాజ్యంలో భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని అభివృద్ధి చేసి తీరతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆలయ అభివృద్ధిపై అధికారులతో చర్చించారు. తొలుత ఆలయం వద్దకు వచ్చిన మంత్రికి మంగళ వాయిద్యాలు, పూలమాలలతో ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన ఆలయంలోని సీతారామచంద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. మం త్రికి ఉపాలయంలోని లక్ష్మీ తాయారు అమ్మవారి ఆలయంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదం, చిత్రపటాన్ని అందించారు. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మంత్రితో కలిసి స్వామివారిని దర్శించుకు న్నారు. అనంతరం భద్రాచలంలోని ఏఎంసీ కాలనీలో గతంలో నిర్మిం చిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను మంత్రి పరిశీలించారు. అక్కడ కాంట్రా క్టర్‌తో మాట్లాడారు. లెక్కల్లో చాలా తేడాలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తదుపరి పట్టణ శివారులోని ఓ ఫంక్షన్ హాలులో భద్రాచలం అభివృద్ధిపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.



మంత్రి మాట్లాడుతూ భద్రాద్రి ఆలయాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా మొదటి విడత రూ.68 కోట్లతో స్థల పరిశీలన పనులు త్వరలోనే మొదలు పెడతామన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో మరిన్ని నిధులను మంజూరు చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి తెలిపారు.

### ఉక్రెయిన్‌పై మరోమారు

## క్షిపణి దాడికి సిద్ధమవుతున్న రష్యా..!



**న్యూఢిల్లీ,నవంబర్ 23:**
అమెరికా, బ్రిటన్ తయారీ ఆయుధాలను తమ భూభాగంపై ప్రయోగించిన ఉక్రెయిన్‌పై రగిలిపోతున్న రష్యా మరొక కొత్త క్షిపణి ప్రయోగానికి సిద్ధమైంది. ఈ విషయాన్ని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్వయంగా వెల్లడించారు. ఉక్రెయిన్‌పై క్షిపణి ప్రయోగానికి తమ బలగాలు సిద్ధంగా ఉన్నాయని పుతిన్ తెలిపారు. ఉక్రెయిన్‌లోని డ్నిప్రో నగరంపై గురువారం తాము ఒరెష్నిక్ క్షిపణిని ప్రయోగించినట్లు రష్యా తెలియజేసింది. పరస్పర క్షిపణి ప్రయోగాలతో సుదీర్ఘంగా సాగుతున్న యుద్ధంలో మరింత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పుతిన్ శుక్రవారం రక్షణ మంత్రిత్వశాఖ అధికా రులు, ఆయుధ తయారీదారులతో సమావేశమై వారిని అభినందించా రు. అమెరికా సరఫరా చేసిన ఎటిఎసిఎంఎస్ క్షిపణులతో పాటె యుకె తయారీ స్టార్మ్ షాడో క్షిపణులను తమపై ప్రయోగించడంతో మండి పడుతున్న రష్యా అణ్వాయుధాలు ప్రయోగించకతప్పదన్న హెచ్చరి కలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఖండాంతర క్షిపణి ప్రయోగం తో రష్యాహెచ్చరికలు జారీ చేసింది. ఉక్రెయిన్ ఇదే విధంగా దూకుడు ప్రదర్శిస్తే మరిన్ని ఖండాంతర క్షిపణుల ప్రయోగానికి వెనుకాడబోమని రష్యా హెచ్చరించింది.

## ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలు తప్పనిసరి



### అధికారులకు మంత్రి దామోదర ఆదేశం

**హైదరాబాద్,నవంబర్23,తెలంగాణ పత్రిక :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్‌ఆస్పత్రులు ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. ప్రభుత్వ దవా ఖానాలు, ప్రైవేటు ఆస్పత్రుల్లో ఫైర్ సేఫ్టీపై వెంటనే తనిఖీలు నిర్వహించి నివేదిక తయారు చేయాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆస్పత్రుల్లో అగ్నిప్రమాదాల నివారణపై ఆరోగ్యశాఖ అధికారులతో మంత్రి రాజనర్సింహ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం ఝాన్సీలోని మహారాణి లక్ష్మీబాయి మెడికల్ కాలేజీ అగ్నిప్రమాదంపై రాజనర్సింహ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆ ప్రమాదంలో 10మంది చిన్నారులు మృతిచెందడంపై మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజనర్సింహ అధికారులను అప్రమత్తం చేశారు. ఇలాంటి ఘటనలు తెలంగాణలో చోటు చేసుకోకుండా చూడాలని, అందుకు ముందుగానే అన్ని ఆస్పత్రుల్లో ఫైర్ సేఫ్టీపై తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు.



### గురుకుల విద్యార్థినికి ఎమ్మెల్సీ కవిత పరామర్శ

**హైదరాబాద్,నవంబర్23,తెలంగాణ పత్రిక : ఫుడ్ పాయిజన్ తో అస్వస్థతకు గురై నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న గురుకుల విద్యార్థిని శైలజ, కుటుంబసభ్యులను ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. కుమ్రంభీం అసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల వసతిగృహంలో ఫుడ్ పాయిజన్ కారణంగా శైలజ అస్వస్థతకు గురైంది. విద్యార్థిని శైలజను పరామర్శించిన అనంతరం కవిత మీడియాలో మాట్లాడారు.**

## జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఎగిరేది కాషాయ జెండానే: ఎంపీ ఈటల

**హైదరాబాద్,నవంబర్ 23,తెలంగాణ పత్రిక :** రాబోయే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో ఎ గిరేది కాషాయ జెండానే అని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ధీమా వ్యక్తం చేశారు. మల్కాజిగిరిలోని పద్మావతి ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ సభ్యత్వ నమోదు వర్క్‌షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు గెలువాలంటే బూతుకమి టీలు పటిష్టంగా ఉండాలని, పార్టీ మీద కమిట్మెంట్, ప్రజలతో సంబంధా లు, పనిచేసే గుణం, సమర్థత ఉన్నవారికే బూతు కమిటీ బాధ్యతలు ఇవ్వాలని అన్నారు. పాతనాయకులు, సీనియర్లకు సముచిత స్థానం కల్పించాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎంతో పొత్తు ఉండదం టూ ఎంపీ స్పష్టం చేశారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు తల్లోజు ఆచారి,ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, జనార్ధన్‌రెడ్డి, జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, గిరివర్ధన్‌రెడ్డి, మీసాల చంద్రయ్య, భానుప్రకాష్, సూర్యారావు, వీకే మహేష్, వాసంశెట్టి శ్రీనివాస్, నరహరి తేజ, బాలచందర్‌గౌడ్ పాల్గొన్నారు.



# పోలీస్ వ్యవస్థ పూర్తిగా దిగజారిపోయింది

### -బిఆర్ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తల పైన అక్రమ కేసులు
### 3 మండలంలోనీ పోలీస్ స్టేషన్ లో ఎక్కువ అక్రమ కేసులే
### మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట నవంబర్ 23( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**నర్సంపేట నియోజక వర్గ , బిఆర్ఎస్ పట్టణ, మండల పార్టి అధ్యక్షులు మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ, మాజీ మార్కెట్ ఛైర్మెన్లు, క్లస్టర్ బాధ్యులు, ప్రజాప్రతినిధులు, పి ఎ సి ఎస్ ఛైర్మెన్, ముఖ్య నాయకుల సమావేశం నర్సంపేట వాసవి కళ్యాణమండపంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ....నర్సంపేట నియోజకవర్గం లో పోలీస్ వ్యవస్థ పూర్తిగా దిగజారిపోయింది, పోలీస్ చర్యలు హద్దులు మీరినాయి ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసి లేఖలు రాసిన పరిష్కారం లేదు మున్సిపాలిటీల్లో,గ్రామాలలో,తండాలలో, భూతగాదలలో పోలీసు ల జోక్యం పెరిగింది .అమాయకుల పైన ముఖ్యంగా గిరిజనుల పైన, దళితులపైన,బలహీనవర్గాలపైన, పోలీస్ లు ఏక పక్షంగా , కేసులు పెడుతున్నారు.బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తల పైన అక్రమ కేసులు పెడుతున్న ఎస్ఐ, సీఐ లను గుర్తించినాం , వారికి దీటుగా మండల పార్టీలు పనిచేయాలి. జరుగుతున్న అవినీతి,అక్రమ కేసులపైనా రాష్ట్ర స్థాయి ఏజెన్సీ లు సంప్రదించి న్యాయపోరాటం చేస్తాం. హైకోర్టును ఎస్సీ ఎస్టీ కమిషన్లతో పాటు హెచ్ ఆర్ సి కి ఫిర్యాదు చేయడానికి, బిఆర్ఎస్ లీగల్ సెల్ అడ్వకేట్లను ఏర్పాటు చేసినం. నెక్కొండ,చెన్నారావు పేట, నర్సంపేట పోలీస్ స్టేషన్ లో ఎక్కువ అక్రమ కేసులు నమోదు చేస్తున్నారు. అధికార పార్టీ నేతలు, పోలీస్ లు చేస్తున్నా అవినీతి అక్రమాలపైనా అన్ని ఆదారాలు ఉన్నవి. అవసరమైతే పోలీస్ స్టేషన్ల ముందు నిరసనలు , ధర్నాలకు సిద్ధంగా ఉండాలి. ఎన్ని కేసులు అయిన భయపడవద్దు,పార్టీ అండగా ఉంటుంది. ఎవరి పైన కేసు జరిగిన దానికి నేనే బాధ్యత వహిస్తా. ఈ నెల 25 వ తేదీన మహబూబాబాద్ జిల్లాలో జరిగే లగచర్ల బాధితులకు అండగా మహబూబాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న సభకు అధిక సంఖ్యలో హాజరు కావాలి .చరిత్ర మలుపు తెప్పిన రోజు నవంబర్ 29 కేసిఆర్ దీక్ష దివాస్ ను నియోజకవర్గంలో పెద్దఎత్తున నిర్వహించాలి. త్వరలోనే కెసిఆర్ సమక్షంలో నియోజకవర్గ పార్టీ శ్రేణులతో ప్రత్యేక సమావేశ కార్యక్రమం ఉంటుంది. నర్సంపేట నియోజక వర్గ అభివృద్ధికి నేను స్వయంగా కెసిఆర్ ని ఒప్పించి అనేక నిధులను తీసుకువస్తే నేడు వాటిని రద్దు చేపించినారు, వీటిపైన నిరసనలకు సిద్ధంగా ఉండాలి.ప్రజా సమస్యలు రైతుల సమస్యలు అయిన రైతు రుణమాఫీ, రైతు భరోసా, వరిధాన్యం, పత్తి కొనుగోళ్లకు దిక్కులేదు ..సంవత్సర కాలంలో ఒక్క ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమం నర్సంపేట నియోజకవర్గం లో జరగలేదు.నేను తెచ్చిన నిధులతోనే పనులు జరుగుతున్నవి ప్రారంభోత్సవాలు జరుగుతున్నవి.

## ఆపదలో ఆదుకున్న108 సిబ్బంది



**పెబ్బేరు నవంబర్23 (తెలంగాణ పత్రిక)**బాధితుడి వద్ద ఉన్న నగదును కంపెనీ సభ్యులకు అందజేసిన 108 సిబ్బందిని నిజాయితీని పలువురు అభినంధించారు. వివరాల్లోకి వెళితే అనంతపురం జిల్లా మదనపల్లి నుంచి డిసిఎం డ్రైవర్ ఇంతీయాజ్ శుక్రవారం టమాట లోడు హైదరాబాద్ కు తీసుకువెళ్ళాడు. తిరిగి వస్తుండగా పెబ్బేరు సమీప 44వ జాతీయ రహదారి బాలాజీదాబా దగ్గర ముందుగా వెళుతున్న టిప్పర్ ను డిసిఎం డీ కొట్టిన సంఘటన శుక్రవారం రాత్రి 10:30నిమిషాలకు చోటు చేసుకుంది.ఈ ఘటనలో డిసిఎం ముందు భాగం నుజ్జు నుజ్జు కావడంతో డ్రైవర్ స్టిరింగ్ మధ్యలో ఇరుక్కుపోయాడు. 108 సిబ్బంది ఖాజా, మహమ్మద్ లు దాదాపుగా 20నిమిషాల పాటు తీవ్రంగా శ్రమించి డ్రైవర్ ను ప్రమాదంను బయటకు తీశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ తో ఉన్న రూ. 3లక్షల కంపెనీకి చెందిన నారాయణ స్వామికి అందజేశారు. 108సిబ్బంది మానవత్వంతో డిసిఎం డ్రైవర్ ను ప్రాణాపాయం నుంచి కాపాడడంతో పాటు నగదును అందజేసి తమ నిజాయితీ నిరూపించారు. దింతో పలువురు 108 సిబ్బంది ఖాజా, మహమ్మద్ లను అభినందించి ప్రశంసించారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్న మంత్రి పొంగులేటి





**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్,23):** భద్రాచలం : భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారిని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఆలయంలోకి ఆహ్వానించి మంత్రికి వరిపట్టం పెట్టి స్వామి వారి యొక్క క్షేత్ర విశిష్టతను మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రామాలయంలో ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ తాయారు అమ్మ వారి కోవెలలో మంత్రి పొంగులేటికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్, ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు , అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.... భద్రాచలం రామాలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని దీనిలో భాగంగా ఇప్పటికే 70 కోట్ల రూపాయలను రామాలయం మాడవీదుల అభివృద్ధి కొరకు విడుదల చేయడం జరిగిందని ఈ మాడవీధుల అభివృద్ధికి సుమారు రెండు ఎకరాలకు పైగా భూమి కావాలని ఇప్పటికే అధికారులు దానికి సంబంధించినటువంటి ల్యాండ్ కూడా ప్రజల వద్ద నుండి ప్రజలకు వ్యాల్యూ చేసి భూమిని గుర్తించడం జరిగిందని త్వరలోనే రామాలయం అభివృద్ధి జరగడం ఖాయమని ఆయన అన్నారు. అనంతరం ఆలయ అధికారులతో కలిసి రామాలయ మాడవీధుల అభివృద్ధి పనుల వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు .అంతేకాకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులం ఉన్నామని ముగ్గురం కలిసి భద్రాచలం రామాలయం అభివృద్ధిలో ముందుంటామని ఆయన అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి తుమ్మల కూడా రామాలయం అభివృద్ధికి వెనకడుగు వేయరని పేర్కొన్నారు. భద్రాచలం రామాలయం మీద ప్రేమ ఉంది కనుక భద్రాచలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించడం జరిగిందని మరొకసారి ఆయన గుర్తు చేశారు.లి

# సంక్షేమ హాస్టలల్లో విద్యార్థులపై చలి పంజా

### ప్రారంభమైన చలి తీవ్రత,కప్పుకోవడానికి రగ్గులు రాక
### తీవ్ర ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు
### రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు రగ్గులు,స్వెటర్లు పంపిణి చేయాలి
### (ఏ ఐ ఎస్ బి)జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్




**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 23 తెలంగాణ పత్రిక**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సంక్షేమ వసతి గృహలల్లో విద్యార్థులకు అందించే రగ్గులను రాష్ట్ర ప్రభుత్వం ఇంకా పంపిణి చేయకపోవడంతో విద్యార్థులు చలి బారినపడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వలు మారిన,అధికారులు మారిన సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు మాత్రం తిప్పలు తప్పడం లేదని ఆయన అన్నారు.ఒక వైపు సరైన వసతులు లేని అద్దె భవనలలో హాస్టల్ నిర్వహణ కొనసాగుతు ఉంటే వాటికీ సరిఅయిన కిటికీలు,తలుపులు లేకపోవడంతో చలి నుండి విద్యార్థులు నరకాయతన అనుభవిస్తునరాని ఆయన పేర్కొన్నారు.మరియు విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే రగ్గులను పంపించడంలో అలసత్వం వహించడం వలన విద్యార్థులు రాత్రి సమయంలో ఇబ్బందులకు గురవుతున్నారని,పేద విద్యార్థులంటే రాష్ట్ర ప్రభుత్వనికి చిన్న చూపో లేదా వారికీ ఓటు హక్కు లేదనే కారణమో తెలియదు కానీ విద్యార్థులకు అందించే మౌలిక సదుపాయల కల్పన పట్ల రాష్ట్ర ప్రభుత్వం అలసత్వంపై విద్యార్థుల తల్లీ,తండ్రులు మండిపడుతున్నారని ఆయన అన్నారు.మరియు విద్యార్థులకు 2019 లో నాణ్యత గల రగ్గులను ప్రభుత్వం పంపిణి చేసింది అప్పటి నుండి ఇప్పటి వరకు నాసిరకమైన పలుచని రగ్గులను పంపిణి చేయడం జరిగిందని ఆయన అన్నారు.చలి నుండి విద్యార్థులు రక్షణ పొందేందుకు క్వాలిటి కలిగిన రగ్గులతో పాటు స్వేటర్లను పంపిణి చేయాలి మరియు కిటికీలు,డోర్లు లేని పాత బిల్డింగ్ లకు మారమ్మతులు చేయించి విద్యార్థులు చలి బారి నుండి కాపాడేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.మరియు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అధికారులు స్పందించి సకాలంలో విద్యార్థులకు రగ్గులను పంపిణి చేయాలనీ ఆయన కోరారు...

# మహారాష్ట్ర ఎన్నికల ఫలితంలో భాగంగా, బాణసంచ పేల్చిన మండల బిజెపి పార్టీ

### బిజెపి మండల అధ్యక్షుడు
### గుండబోయిన మల్లేష్ యాదవ్ అధ్వర్యంలో





**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 23. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు లో, భారతీయ జనతా పార్టీ మహారాష్ట్ర ఫలితం లో భాగంగా, గూడూరు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు గుండెబోయిన మలేష్ యాదవ్ ఆధ్వర్యంలో, బాణాసంచా పేల్చి, స్వీట్లను పంచి, ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. సదానంతరం బిజెపి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ.. దేశంలో భారతీయ జనతా పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని, ఎక్కడ ఎన్నికలు జరిగినా భారతీయ జనతా పార్టీకి ప్రజలు అందరూ పట్టం కడుతున్నారని అన్నారు, నరేంద్ర మోడీ అభివృద్ధికి ప్రజలలో విశ్వాసం పెరిగి, బిజెపిని గెలిపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ పార్టీల కన్నా దీనమైన పరిస్థితిలో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి కోట్లాది రూపాయలు తీసుకెళ్లి కుమ్మరించిన, తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి అధికార కాంగ్రెస్ పార్టీని, దేశంలోనూ కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదని అన్నారు. మహారాష్ట్రలో ఘనవిజయం అందించిన ప్రజలందరికీ మండల పార్టీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నేడు ఈ కార్యక్రమంలో మేరెడ్డి సురేందర్, చెల్పూరి శ్రీశైలం, సమ్మెట సుధాకర్ గౌడ్, రాసమల్ల వెంకన్న, పడాల నాగరాజు, బత్తుల లక్ష్మణ్, చిలుకూరి రాజు, నల్లగొండ అనిల్, వెలగం రవి, కోరే అనిల్, బల్సుకూరి సంపత్, పాపని శ్రీనివాస్, చెంచు నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ కు 24 తేదీన గరికపాటి నరసింహారావు రాక




**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 23 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో డాక్టర్ గరికపాటి నరసింహారావు ప్రవచనం కలదు. ఈ కార్యక్రమాన్ని బాన్సువాడ శ్రీ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు బాన్సువాడ చరిత్రలోనే ఇంత పెద్ద ప్రవచన కర్త రావడం మొట్టమొదటిసారి.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరుతున్నాం.వారు ఎంతో మంచి ప్రవచకులు ఈరోజు మనకు అవసరం ఉన్న విషయాలు జ్ఞానాన్ని నిస్వార్థంగా పంచే గరికపాటి ప్రవచనాన్ని తప్పకుండా వినాలి మీరందరూ తప్పకుండా సమయాన్ని కేటాయించి మా గురు స్వాములు ఏర్పాటు చేసిన మహత్తరమైన కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా మేము మనస్ఫూర్తిగా కోరుతున్నాం.శ్రీ గరికపాటి నరసింహారావు ప్రవచనం ముక్కుసూటిగా ఉంటుంది.ప్రజల మెప్పు కొరకు మాట్లాడే వ్యక్తి కాదు. ఏది మాట్లాడినా శాస్త్ర యుక్తంగా నిజాలు చెప్పి ప్రజలను ఆధ్యాత్మికము వైపు తిప్పే మహనీయులు.గరికపాటి నరసింహారావు బాన్సువాడకు రావడం మన అందరి అదృష్టం. కావున ప్రతి ఒక్కరు సమయాన్ని కేటాయించి ఈ అవకాశాన్ని మీరందరూ వినియోగించుకోవాలని మా గురుస్వామి ఎంతో కష్టపడి వారిని ఒప్పిచ్చి బాన్సువాడ కు తీసుకువస్తున్నారు.వారి రాక నిజంగా బాన్సువాడ ప్రజల అదృష్టం.శ్రీ గరికపాటి నరసింహారావు ఎన్నో విదేశాలలో ప్రయాణించి అక్కడ ఎన్నో పెద్దపెద్ద మహాసభలు ఏర్పాటు చేసి అక్కడున్న వారిని మన నాగరికతను మన ఆధ్యాత్మిక విషయాలను మన భక్తి విషయాలను చాటి చెప్పిన మహనీయులు వారు.కావున బాన్సువాడ లో ఉన్న విద్యార్థులు విద్యార్థినిలు వ్యాపారస్తులు బాన్స్వాడలో ఉన్న అన్ని ఆలయాల సభ్యులు అమ్మ స్వాములు అయ్యస్వాములు చుట్టుపక్క ఉన్న గ్రామాల్లో ఉన్న ఆధ్యాత్మికంగా భక్తిలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని మంచి మంచి విషయాలను తెలుసుకోవాల్సిందిగా మీ అందరిని కోరుతున్నాం. మరొక్కసారి మీ అందరిని మనస్ఫూర్తిగా ఈ కార్యక్రమాన్ని విజంతం చేయాల్సిందిగా కోరుతున్నాము.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే











**హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)** హనుమకొండ జిల్లా సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) 6 మంది లబ్ధిదారులకు సుమారు రూ.2 లక్షల 6 వేల రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన – సారయ్య డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, సీనియర్ నాయకులు అడుప మహేష్, మెట్టుగుట్ట దేవస్థానం చైర్మన్ పైడిపాల రఘు చందర్, కాజీపేట మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, యకంబ్ర చారి, సౌరం అభిలాష్ , గ్రామ శాఖ అధ్యక్షులు ముచ్చేర్ల స్టాలిన్, గొలుసుల సంతోష్, ఈర్ల రాజేందర్, నర్సింగోజు నరేందర్ చారి, లింగాస్వామి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ హార్టికల్చరల్ విద్యార్థులు వెల్జెర్ల లో సందర్శన

### ప్రాథమిక పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు




**తెలంగాణా పత్రిక:-** షాద్ నగర్ నవంబర్ 24శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ హార్టికల్చరల్ యూనివర్శిటీ లో గ్రామీణ అవేర్నెస్ వర్క్ ఎక్స్పీరియన్స్ ప్రోగ్రామ్ (%=ూఔజ్యూ%) విద్యార్థులు ఫరూఖ్ నగర్ మండలం వెలి జర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. కిచెన్ గార్డెన్ అభివృద్ధికి శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ హార్టికల్చరల్ యూనివర్శిటీ, కాలేజ్ ఆఫ్ హార్టికల్చర్ మోజార్ల బీఎస్సీ నాలుగవ సంవత్సరం ఆర్ హెచ్ డబ్ల్యు ఈ పి విద్యార్థుల సహకారంతో వివిధ రకాల మొక్కలతో గార్డెన్ ఏర్పాటు చేశారు. పకృతి నీ పరిరక్షించడంలో తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా విద్యాసంస్థలకు అందిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత తమపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం పంటల సాగు, గ్రీన్హౌస్ నిర్వహణ, సేంద్రీయ వ్యవసాయం మరియు సంబంధిత ఉద్యానవన పద్ధతుల్లో ఆచరణాత్మక నైపుణ్యాలను అందించడం వంటి కార్యకలాపాలను, విద్యార్థుల ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని పెంపొందించడం
వంటి కార్యచరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో హర్షిత, వైష్ణవి ,ఝాన్సీ, అశ్విత, స్నేహ ,చరిత,హర్షిత రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు సుఖేందర్ రెడ్డి, జీవశాస్త్రం ఉపాధ్యాయుడు వెంకటేష్, రవీందర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక

|| సంపాదకీయం ||

# ప్రకృతి విధ్వంసం తక్షణ మేలుకొలుపే మార్గం

ప్రపంచ మానవాళి ఇప్పుడు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య ప్రకృతి విధ్వంసం. పర్యావరణ మార్పుల ద్వారా ఎదురవుతున్న సమస్యలు, అకాల వర్షాలు, వరదలు, విపరీతమైన ఎండలు,మారుతున్న రుతువులు ఇదీ ప్రస్తుతం ప్రపంచ పరిస్థితి. ఎడారుల్లో వరదలు వస్తున్నాయి, హిమాలయాల్లో మంచు మాయమవుతున్నది. ఓవైపు నగరాలు మునిగి పోతున్నాయి. మరోవైపు గ్రామాలు నీటి కోసం అల్లాడుతున్నాయి. రుతువులు గతి తప్పుతున్నాయి. కరోనా వంటి కొత్త జబ్బులు భయపెడు తున్నాయి. వీటన్నింటికీ మూలం అంతరిస్తున్న అడవులు, కనుమరుగవుతు న్న పచ్చదనం. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన హరితహారం కృషి హైదరాబాద్ సిగలో మరో కలికితురాయి చేరింది. 2020 సంవత్సరానికిగాను హైదరాబాద్ మహానగరం 'ట్రీ సిటీ ఆఫ్ ది వరల్డ్'గా గుర్తింపు పొందింది. ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనాభా విపరీతంనైజేషన్, అర్బోర్ డే ఫౌండేషన్ సంయుక్తంగా హైదరాబాద్‌కు ఈ పురస్కారాన్నిచ్చాయి. జనాభా పెరగటమే కాదు, పెరుగుతున్న ప్రజల అవసరాల కోసం జరుగుతున్న అభివృద్ధి ప్రకృతికి గొడ్డలిపెట్టు అవుతున్నది. సహజ వనరులను విచక్షణారహితంగా వాడుతున్నారు. మరి ఈ విధ్వంసా నికి అంతం లేదా, పౌరులుగా మన బాధ్యత ఎంతన్నది ఒక్కసారి ప్రతీ ఒక్కరూ ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. మన వంతుగా ప్రకృతి సమతుల్యతను కాపాడేందుకు, పర్యావరణాన్ని కాపాడుకునేం దుకు ఎలా నడుం బిగించామన్నది ముఖ్యం. ప్రతీ ఒక్కరు తమ వంతు బాధ్యతగా పర్యావరణ హితానికి పాటుపడాలి. నడిచే ప్రకృతి పాఠశాల: పద్మశ్రీ జాదవ్ పయంగ్ సమాజ హితాన్ని కోరుతూ చేసే నిస్వార్థ ప్రయత్నం ఆలస్యంగానైనా గమ్యాన్ని ముద్దాడుతుంది. పద్మశ్రీ, ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పేరొందిన జాదవ్ మొలాయ్ పయంగ్ ప్రయాణమే ఇందుకు తిరుగులేని ఉదాహరణ. పర్యావరణ మార్పులు తద్వారా ఎదురయ్యే సమస్యలపై ఎవరూ మాట్లాడని సమయంలోనే ఆయన ఆచరణ మొదలుపెట్టారు. దేశానికి ఈశాన్య ప్రాంతం మజులీలో ఆయన చేసిన ప్రకృతి యజ్ఞం ఓఅడవినే సృష్టించింది. ఫలితం గురించి ఆశించకుండా ప్రయత్నాన్ని మాత్రమే కొనసాగించారు. ఈ అవిరళ శ్రమలోఆయన ఎక్కడా ఫలితంపై ఆశ వీడలేదు, గుర్తింపును ఆశించలేదు. పనిచేస్తూ వెళ్తే వాటంతటవే అవార్డులు వచ్చాయి. అమాయకపు మొఖం, బోసి నవ్వుతో కనిపించే అరువై నాలుగేండ్ల పయంగ్ ఆశయాల ప్రయాణం బ్రహ్మపుత్ర నది అంతటి విశాలమైనది. ఇటీవల నా అసోం పర్యటనలో ఆయనతో కొంత సమయం గడపటం, అత్యంత స్ఫూర్తిదాయకమైన ఆయన అనుభవాలు పంచుకోవటం అదృష్టంగా భావిస్తున్నా. స్వయంగా 'గ్రీన్ ఇండియా ఛాలెంజ్'లో పాల్గొని మమ్మల్ని జాదవ్ పయంగ్ ఆశీర్వదించటం మా భవిష్యత్ కార్యక్రమాలకు ఆక్సిజన్‌లా భావిస్తున్నాం. నలభై ఐదేండ్ల కింద ఆయన యుక్త వయస్సులో ఉన్నప్పుడు అసోం మజులీ తీరంలో కొన్ని పాములు, ఇతర నీటి జంతువులు చనిపోయి ఉండటాన్ని గుర్తించిన పయంగ్ అప్పుడే ప్రమాదాన్ని పసిగట్టారు. తీరం కోతకు గురికావటం, జంతువులు, సరీ సృపాలకు నిలువ నీడలేదని గుర్తించి కొన్ని వెదురు మొక్కలు నాటి సంరక్షించారు. అలా పెరిగిన వెదురువనం క్రమంగా చిన్న జంతువులకు ఆవాసంగా మారింది. ఇది గుర్తించిన జాదవ్ క్రమంగా బ్రహ్మపుత్ర నదీతీరం వెంట మొక్కలు నాటుతూ వెళ్లారు. అలా ముప్ఫై ఏండ్ల పాటు ఏకంగా 1,360 ఎకరాల్లో అడవిని పెంచారు. అనతికాలంలోనే సమీప మైదాన ప్రాంతాలన్నీ పచ్చదనం పరుచుకోవటం మొదలైంది. కొన్నేండ్ల తర్వాత అటుగా వచ్చిన అటవీ అధికారులే ఆశ్చర్యపోయారు. జాదవ్ కృషిని గుర్తిస్తూ ఆయన పేరు పైనే మొలాయ్ అడవిగా (మొలాయ్ రిజర్వ్ ఫారెస్ట్ బ్లాక్) అధికారికంగా నామకరణం చేశారు. జాదవ్ పెంచిన చిట్టడవి క్రమంగా చిక్కటి అడవిలా విస్తరిం చింది. ఉడతలు, జింకలు, రైనోలు, ఏనుగులు, బెంగాల్ టైగర్‌లతో పాటు వందలాది రకాల పక్షులు, జంతు జాలా నికి ఆవాసంగా మారింది. ఏటా సీజన్‌లో వందకు పైగా ఏనుగుల గుంపు మొలాయ్ అటవీ ప్రాం తంలో కొన్ని నెలల పాటు సేద తీరుతాయి. అసోం అడవుల్లో వేటగాళ్ల బుల్లెట్లకు బలవుతున్న రైనోలు ఇక్కడ మాత్రం స్వేచ్ఛగా విహరిస్తాయి. దివంగత అబ్దుల్ కలాం చెప్పినట్టు ఉడతను పెంచుకుంటే వెళ్లిపోతుంది, పక్షిని పెంచుకుంటే ఎగిరిపోతుంది. కా నీ, చెట్టును పెంచితే ఆ రెండూ మన ఆవరణలోనే వచ్చి చేరుతాయనే నానుడి మొలాయ్ అడవితో నిజమైంది. ఒంటరి ప్రకృతి సైనికుడిలా జాదవ్ పయంగ్ చేసిన కృషిని కేంద్ర ప్రభుత్వం గుర్తించి 2015లో దేశంలోనే అత్యున్నత 4వ పౌర పురస్కారం పద్మశ్రీతో సత్కరించింది. మాతో గడిపిన సమయంలో ఆయన జీవన పయనాన్ని నెమరువేసు కున్నారు. బ్రహ్మపుత్ర నది, అసోం, మజులీ, అడవితో తన అనుబంధాన్ని పంచుకున్నారు. పర్యావరణ మార్పులు, మానవాళికి పొంచి ఉన్న ముప్పుపై ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాలకు నివాసయోగ్యమైన పరిసరాలను అందించటం ప్రతీ ఒక్కరూ తమ బాధ్యతగా గుర్తించాలని అన్నారు. పర్యావరణ విద్యను తప్పనిసరి చేయటమే కాదు, ప్రకృతి పాఠాలు తరగతి గది నుంచి బాహ్య ప్రపంచానికి మారాలని ఆకాంక్షిం చారు. కేవలం పుస్తకాల్లో ఉన్నది బోధించకుండా, క్షేత్రస్థాయిలో జరుగుతున్న ప్రకృతి విధ్వంసాన్ని నేటి పౌరులకు అర్థమయ్యేలా చేయాలని జాదవ్ పయంగ్ చెప్తున్నారు. ప్రకృతి పునరుజ్జీవనం అనేది ఎవరో చేసేది కాదని, ప్రతీ పౌరుడూ విధిగా అనుసరించాల్సిన బాధ్యత అని అన్నారు. పెరుగుతున్న జనాభాను, వారి అవసరాలను తీర్చే అభివృద్ధిని ప్రస్తుత పరిస్థితుల్లో కాదనలేమని, కానీ, అడవులు, సహజ వనరులపై పడుతున్న భారాన్ని మాత్రం తగ్గించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వనరులను కాపాడుతూనే అభివృద్ధి చేసే ప్రత్యామ్నాయ మార్గాలపై పరిశోధనలు జరగాలని తెలిపారు. ఈశాన్య హిమాలయాలకు పొంచి ఉన్న ముప్పుపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వరదలు, రుతువుల్లో మార్పులు,అనూహ్య వ్యాధులకు ప్రకృతి ప్రకోపమే కారణమని జాదవ్ అంటున్నారు. మన రాష్ట్రంలో వనజీవి రామయ్య వంటివారున్నా రు. జాదవ్‌ను చూస్తే మన రామయ్య గుర్తుకువచ్చారు. ప్రకృతి కోసం పరితపించే ఇలాంటి మనుషులు ఇంకా పెరగాలి. ఇది కేవలం ఏ ఒక్కరి బాధ్యతనో కాదు. మనందరి సమష్టి బాధ్యత. అడవుల విధ్వంసం- పర్యావరణహిత చర్యలు: గ్లోబల్ ఫారెస్ట్ వాచ్ నివేదిక ప్రకారం భారతదేశం 2000-23 మధ్య 2.33 మిలియన్ హెక్టార్ల (57,57,555 ఎకరాల) అటవీ భూమిని కోల్పోయింది. విచక్షణారహి తంగాకొనసాగుతున్న అడవుల నరికివేతకు తోడు, అభివృద్ధి కార్యక్రమాల పేరుతో మళ్లించిన అటవీ భూమి కూడా ఇందులో ఉన్నది. అయితే, ప్రకృతిసంపదకు నిలయమైన ఐదు ఈశాన్య రాష్ట్రాలు అసోం, మిజోరం, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్‌లో ఈ అటవీ విధ్వంసం ఎక్కువగా ఉండటం మాత్రం ఆందోళన కలిగించే విషయం. మిగతా ప్రాంతాలతో పోలిస్తే అసోం 2050 నాటికల్లా 330 శాతం ఎక్కువ పర్యావరణపరమైన ప్రమాదాలను ఎదుర్కోబోతు న్నది.

# నిజమైన అర్హులకు న్యాయం చేసే బాధ్యత నాది

**-పేదలకు ఇవ్వడం మా ప్రాథమిక హక్కు**
**తప్పకుండా మీ ఎమ్మెల్యేగా మీకు ఇల్లు అందిస్తాం**
**-డబ్బులు ఇచ్చిన, డబ్బులు తీసుకున్న వారిపై చట్టపరమైన చర్యలు**
**-ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)** హనుమకొండ జిల్లా పశ్చిమ నియోజకవర్గం పరిధిలో నిర్మించిన రెండు పడకల ఇళ్లను నిజమైన అర్హులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారంగా గతంలో రెండు పడకల కోసం కేటాయించిన స్థలంలో ఉన్న అర్హులకు ఇళ్లను అందిస్తానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండలోని అంబేద్కర్ నగర్, జితేందర్ నగర్ లలో పర్యటించారు. నేరుగా స్థానిక ప్రజల అవస గృహలను పరిశీలించారు. నిర్మాణం చేపట్టి చాలా ఏళ్లుగా తమ స్వార్థ రాజకీయాల కోసం, దళారుల లబ్దిల కోసం జాప్యం చేశారాని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ.. నాలుగు నుంచి ఐదు సార్లు జిల్లా కలెక్టర్, ఎంపీతో చర్చలు జరిపామని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రెండు పడకల ఇళ్లకు ప్రభుత్వంకొత్త విధివిధానాలను రూపొందిస్తున్నక్రమంలో కొద్దిగా జాప్యం జరిగినా మాట వాస్తవమే. గతంలో కూడా చెప్పిన,ఎన్నికల ముందు కూడా చాలా సందర్భాల్లో చెప్పిన డబ్బులు ఇచ్చిన వాళ్లకు, అర్హులు కానీ వాళ్లకు ఇల్లు రావని, మా పార్టీ వాళ్ళు అయినా, ప్రతిపక్ష పార్టీ వాళ్ళైనా డబ్బులు తీసుకుంటే సహించేది లేదన్నారు. ఇప్పటికే కలెక్టర్ కార్యాలయంలో భూ నిర్వాసితుల లబ్ధిదారుల పేర్లు ఉన్నాయి. వాళ్ళకి చట్ట ప్రకారమే ఇళ్లను అందిస్తాం పోతన నగర్, న్యూ శాయంపేట నిర్వాసితులకు ఇళ్లను అందించే భాద్యత నాది. నేను గతంలో పాదయాత్ర చేసినప్పుడు ప్రతి ఒక్కరి సమస్య చూసిన తప్పకుండా న్యాయం చేస్తాను. ఇళ్ల పేరుతో డబ్బులు తీసుకొని తిరిగి ఇవ్వని వాళ్లను బాజాప్తా జైల్లో పెట్టిస్తా.. అని స్పష్టం చేశారు. మా ప్రజా ప్రభుత్వం తెరిచిన పుస్తకం లాగా పరిపాలన కొనసాగిస్తుందని, ఇల్లు రాని వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో చోటు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, బ్లాక్సా కాంగ్రెస్య అధ్యక్షులు బంక సంపత్, నాయకులు తోట పవన్, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# గిరిజన సంక్షేమ కళాశాల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ

**వసతి గృహాలకు సరఫరా అయ్యే ఇతర ఆహార పదార్థాలు నాణ్యత లేకుంటే తిరిగి పంపించాలి**
**ప్రతి వసతి గృహంలో బాధ్యత గల ఫుడ్ సూపర్వైజర్,విద్యార్థుల మెస్ కమిటీ ఏర్పాటు చేయాలి**
**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





**వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 23 తెలంగాణ పత్రిక** వనపర్తి జిల్లా వసతి గృహాలకు సరఫరా అయ్యే బియ్యం, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలు నాణ్యత లేకుంటే తిరిగి పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం ఉదయం వనపర్తి పట్టణంలోని గిరిజన సంక్షేమ కళాశాల వసతి గృహాన్ని, ఐజయ్య కాలనీలోని ప్రభుత్వ షెడ్యూల్డు కులముల బాలుర వసతి గృహం, కలశాల వసతి గృహాలను సందర్శించారు. ప్రతి వసతి గృహంలో బాధ్యత గల ఫుడ్ సూపర్వైజర్,విద్యార్థుల మెస్ కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పిల్లలకు వండిపెట్టే బియ్యం,కూరగాయలు,ఇతర ఆహార పదార్థాల నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. ఆహార పదార్థాలు వచ్చినప్పుడు మెస్ కమిటీ సభ్యుల సంతకాలు రిజిస్టర్లో తీసుకోవాలని, నాణ్యత విషయంలో రాజి పడొద్దన్నారు. బియ్యం కానీ కూరగాయలు బాగు లేకుంటే తిరిగి పంపించాలని సూచించారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని, ప్లేట్లు, చేతులు శుభ్రంగా సబ్బుతో కడుక్కునే విధంగా సిబ్బంది పర్యవేక్షణ చేయాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్,డైలి రిజిస్టరు ఖచ్చితంగా నిర్వహించాలని వాటిలో ఫుడ్ సూపర్వైజర్ తో పాటు మెస్ కమిటీ సభ్యుల సంతకాలు ఉండాలని ఆదేశించారు. రిజిస్టర్ల నిర్వహణ సరిగ్గా లేకపోవడం పై కలక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భోజనం ఫిల్టర్ నీళ్ళతో ఒకసారి కడిగి వండాలని శుభ్రత విషయాల్లో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆహార నాణ్యత బాధ్యతను ఫుడ్ సూపర్వైజర్ చూసుకోవాలని,తేడా వస్తె బాధ్యత వహించాలని ఆదేశించారు. ఎస్సి బాలుర కళాశాల వసతి గృహ విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా, భోజనం బాగుంటుందా అని విద్యార్థులతో ఆరా తీశారు. భోజనం బాగుందని, భోజనశాల లేకపోవడం వల్ల ఆరుబయట భోజనం చేయాల్సి వస్తుందని కలక్టర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన కలక్టర్ ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని సూచించారు. తహసిల్దార్ రమేష్ రెడ్డి, డి.సి. ఒ. తిరుపతయ్య, మన్నాన్,ప్రిన్సిపాల్, హాస్టల్ వార్డెన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ ప్రాంత ప్రజలు కార్పొరేట్ శ్రీ చైతన్య విద్యాసంస్థను బహిష్కరించండి. పి.డి.ఎస్.యు (ఎస్) టీ.ఎస్.పివిద్యార్థి సంఘాల విజ్ఞప్తి

**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 23 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణం లో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (స్టూడెంట్) పి.డి.ఎస్.యు (ఎస్) తెలంగాణ స్టూడెంట్ పరిషత్ టీ.ఎస్.పి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో స్థానిక బాన్స్ వాడ పట్టణంలోని సాయికిర్తి జూనియర్ కళాశాలలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు.ఎస్ జిల్లా అధ్యక్షులు ఎన్.బాల్ రాజ్,టీ.ఎస్.పి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ లు మాట్లాడుతూ బాన్సువాడ మరియు చుట్టుపక్కల ప్రాంత ప్రజలను ఈ కార్పొరేట్ విద్యాసంస్థ అయిన శ్రీ చైతన్య విద్య సంస్థను బహిష్కరించాలని, ఈ విద్య సంస్థల ప్రజలు మరియు విద్యార్థులు నమ్మవొద్దని, ఎందుకంటే రాష్ట్ర వ్యాప్తంగా. ఈ విద్యాసంస్థలో మన ప్రాంత విద్యార్థులు చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. లక్షల్లో ఫీజులు,విద్యార్థులపై సిబ్బంది వేధింపులు ఈ విద్యాసంస్థలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నాయి. మనం చూస్తూనే ఉన్నాం. కావున మన ప్రాంత ప్రజలు ఈ విద్యాసంస్థకు దూరంగా ఉండాలని బహిష్కరించాలని. ఈ సందర్భంగా బాన్సువాడ ప్రాంత ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాం. ఎందుకంటే మన బాన్సువాడ ప్రాంతం లో ఎక్కువ పెద్ద మొత్తంలో రైతు కుటుంబాలు ఉంటాయి. పూర్తిగా వ్యవసాయ పంటలపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తాము. ఈ విద్య సంస్థ లో లక్షల రూపాయలు కట్టలేము. మన విద్యార్థుల ప్రాణాలు నిలబెట్టుకోలేము కావున దయచేసి విద్యార్థులు వారి తల్లితండ్రులు ఆలోచించాలని కోరుకుంటున్నాము. ఈ విద్యాసంస్థకి బాన్సువాడ లో ఇంకా ఎలాంటి అనుమతులు లేవు. అనుమతులు లేకుండానే అద్దెకు భవనాన్ని తీసుకొని కొనసాగింపు చర్యలు మొదలు పెడుతున్నారు. కావున ప్రజలు ఎ వద్దకు వారు క్యాన్వాసింగ్ కోసం వచ్చినప్పుడు కానీ మీకు వారినుండి ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు కానీ వారిని తిరస్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు.ఎస్ నాయకులు శివకవి,కార్తీక్,సాయికుమార్,విట్టల్ టీ.ఎస్.పి నాయకులు రాజు,కిరణ్,అశోక్ లు పాల్గొనడం జరిగింది.



# రోగనిరోధక శక్తి యాక్షన్ ప్లాన్ పై నిర్వహణ

**వలిగొండ మండలం తెలంగాణ పత్రిక నవంబర్ 23.**డాక్టర్ కే. రామకృష్ణ గారి జిల్లా రోగ నిరోధకశక్తి అధికారి (%eaxా)గ్రాబుజ% వేములకొండలో సందర్శనజిల్లా రోగ నిరోధకశక్తి అధికారి (%eaxా%) డాక్టర్ కే. రామకృష్ణ. ఈ రోజు %గాజ% వేములకొండను సందర్శించారు. ఈ సందర్భ రోగ నిరోధకత యోజనను బలపరిచేందుకు మరియు ప్రాంతంలో పిల్లలు మరియు గర్భిణులకు సమయానికి టీకాలు అందించేందుకు చేయబడింది. ఈ సందర్భంలో, %గాజ% వేములకొండ వైద్య అధికారి డాక్టర్ ప్రభోధ్ రోగ నిరోధక శక్తి మైక్రో యాక్షన్ ప్లాన్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్లాన్ లో చర్చించిన ముఖ్యాంశాలు:కోల్డ్ చైన్ నిర్వహణ: టీకాలను సరైన విధంగా నిల్వ చేసి, వాటి ప్రభావితత్వాన్ని కాపాడుకోవడం. లబ్దిదారుల గుర్తింపు: మరియు ఇతర వ్యాక్సిన్ నిరోధిత వ్యాధుల (%ెూాణ%) కోసం 0-19 సంవత్సరాల వయస్సు గల పిల్లలను గుర్తించడం. టీకా షెడ్యూల్: జాతీయ టీకా షెడ్యూల్ ప్రకారం సమయానికి టీకాలు ఇవ్వడం. సిబ్బంది సమన్వయం: %ూాాూాూా, ూాచీ% లు మరియు ఇతర ఆరోగ్య వర్కర్ల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడం. సమాజిక అవగాహన: ప్రజల మధ్య టీకాలపై అవగాహన పెంచడం. నిర్వహణ : టీకాల నిర్వహణపై సరిగా డేటా నమోదు చేయడం మరియు గ్యాప్‌లు గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం. ప్రతికూల సంఘటనల నివేదిక: వ్యాక్సిన్ సంబంధిత ప్రతికూల సంఘటనలను నిర్వహించడం మరియు నివేదించడం. మానిటరింగ్ మరియు మూల్యాంకనం: టీకాల ప్రగతిని ఎప్పటికప్పుడు మానిటర్ చేసి, అవసరమైన సవరణ చర్యలు తీసుకోవడం. సర్ సిబ్బందితో పర్యవేక్షణ నిర్వహించి, టీకా కవచాన్ని పెంచడంలో సమన్వయాన్ని మరియు సహకారాన్ని కొనసాగించాలని శిక్షణ ఇచ్చారు. సత్యనారాయణ గారు కూడా ఈ సమావేశంలో పాల్గొని, కార్యక్రమం యొక్క ప్రభావాన్ని పెంచేందుకు విలువైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భ రోగ నిరోధకత యోజన యొక్క విజయాన్ని సాధించడానికి మంచి సిద్ధాంతం మరియు సహకారం చాలా అవసరమని పునరుద్ఘాటించింది.



# సర్వే వివరాలను అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలి

**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)** సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) వివరాలను అత్యంత జాగ్రత్తగా ఈ నెల 30వ తేదీ నాటికి ఆన్ లైన్ లో నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సర్వే వివరాలను డేటా ఎంట్రీ చేయడంపై ఎంపీడీవోలు, ఎంపీఓ, ఎంపీఎస్వోలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ.. ఎన్యుమరేటర్లు చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఈ నెల (23/11/2024) నుండి 30వ తేదీ వరకు వివరాల నమోదును పూర్తి చేయాలన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్, ఎన్యుమరేటర్ కలిసి సర్వే వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. సర్వే పత్రాలను భద్రంగా భద్రపరచాలన్నారు. సర్వే పత్రాల భద్రత విషయంలో సూపర్వైజర్లు బాధ్యతగా వ్యవహరించా లన్నారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి సత్య నారాయణ రెడ్డి,మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఈడీఎం శ్రీధర్, ఎంపిడివోలు, ఎంపీఓలు, ఎంపీ ఎస్ ఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



పబ్లిక్ నోటీస్

ఎం/ఎస్,సంధియా ఇంటర్నేషనల్ (గ్రానైట్స్) విలేజ్, గ్రామం నాగుల మల్యాల,మండలం, కొత్తపల్లి, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం 1 హెక్టార్లు, 2 హెక్టార్లు, 2హెక్టార్లు, 2.57 హెక్టార్లు మరియు 5.30 హెక్టార్లు లోహానికి సంబంధించిన కొనసాగింపు కోసం రాష్ట్రం నుండి పర్యావరణ అనుమతులు పొందినట్లు సమాచారం పర్యావరణ ప్రభావమదింపు అథారిటీ,తెలంగాణ రాష్ట్రసర్వే నంబర్ 156. ఈఆర్డర్ కాపీని పర్యావరణ మంత్రిత్వ శాఖ వెబ్సైట్ పరివేష్ డబ్ల్యూడబ్ల్యూ డబ్ల్యూ. పరివేష్.ఎన్ఐసి.ఇన్ నుండి లేదా తెలంగాణ కాలుష్యంనియంత్రణ మండలి నుండి పొందవచ్చు.

శ్రీ జే లింగా రావు
సంధ్య
ఇంటర్నేషనల్ గ్రానైట్స్

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొందుర్గును సందర్శించిన

### డాక్టర్ వి విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ



**తెలంగాణా పత్రిక:– షాద్ నగర్ నవంబర్ 24**షాద్ నగర్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ వి విజయలక్ష్మి శనివారము మధ్యాహ్నము కొందుర్గు మండల కేంద్రమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి ఆసుపత్రి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆస్పత్రి సిబ్బంది అందరూ కూడా సమయపాలన పాటించి అందరూ విధులకు హాజరుకావాలని సిబ్బందికి తెలియజేశారు . ఎవరైతే సిబ్బంది సమయపాలన పాటించకపోతే వారిపై తగు చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. సూపర్వైజర్ సిబ్బంది అందరూ కూడా వారికి కేటాయించిన సబ్ సెంటర్లను సందర్శించి ఏఎన్ఎంల మరియు ఆశాల యొక్క పనితీరును పరిశీలించాలని తెలియజేశారు. ఎన్ సి డి మరియు అబా క్రియేషన్ కార్డు లను, మీకిచ్చిన టార్గెట్ ను ఇమ్మిడియట్గా కంప్లీట్ చేయాలని తెలియజేశారు. గర్భవతులకు సరియైన సమయానికి పరీక్షలు నిర్వహించి, వారికి ఐరన్ మాత్రలు తప్పకుండా అందజేయాలని తెలియజేశారు. పుట్టినప్పటినుంచి అయిదు సంవత్సరంలోని పిల్లలందరికీ వ్యాక్సినేషన్లను తప్పకుండా ఇవ్వాలని తెలియజేశారు. ఆన్లైన్ డాటాను ఎప్పటికప్పుడు కంప్లీట్ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొందుర్గ వైద్యాధికారి అమృత జోసఫ్, హెల్త్ ఎడ్యుకేటర్ జె శ్రీనివాసులు, డిపిఎమ్ఓ వెంకటేశ్వర్లు, సి హెచ్ ఓ మంజుల వాణి, పి హెచ్ ఎన్ లుదియా, ఎం పి హెచ్ ఈ ఓ లు శ్రీనివాస్, అన్వర్ సీనియర్ అసిస్టెంట్ భగవత్, డీఈవో, హెల్త్ అసిస్టెంట్లు రాఘవులు మరియు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# ఖబడ్దార్ కౌశిక్ రెడ్డి...ప్రణవ్

### - దళితులను మోసం చేసిందే బిఆర్ఎస్ పార్టీ
### - దళిత బంధు ఆగిపోవడానికి కారణం కౌశిక్ రెడ్డి,బీఆర్ఎస్
### - అడ్డుకోవడం కాదు కాంగ్రెస్ పార్టీనీ ఆదరిస్తున్నారు

**హుజురాబాద్ నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)**దళిత బంధు విషయంలో పూటకో మాట మాట్లాడే కౌశిక్ రెడ్డి ముందు తాను సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తున్న ఉత్తరువు కాపీనీ చదవమని హితవు పలికారు,కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాల్లో తిరగనియ్యడం కాదు ఆదరిస్తున్నారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.వీణవంక మండలం బొంతుపల్లి గ్రామములో ఆయన మీడియాతో మాట్లాడుతూ చదువురాని వ్యక్తి చేసే పనులు అన్ని ఇలాగే ఉంటాయని ఎమ్మెల్యే చెప్పున్నట్టుగా ఆ లెటర్లో దళిత బంధు ఇవ్వమని,ఆపమని ఎక్కడాలేదని అందుకు సంబంధించిన డబ్బులకు వడ్డీ పడే విషయంలో సైబర్ క్రైమ్ నేరగాళ్లు దోచుకునే అవకాశం ఉన్నందున అలాంటి సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉ ఒడేందుకు ప్రభుత్వం అకౌంట్ లను వెరిఫై చేసి స్టేటస్ కో మెయింటెన్ చేయమని మాత్రమే చెప్పారని తెలిపారు. రాజకీయ వబ్బం గడుపుకోవడానికి జూన్ లో వచ్చిన లెటర్ ను ఇప్పుడు వైరల్ చేస్తూ దళితులను తప్పుదోవ పట్టిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను కాదు ముందు కౌశిక్ రెడ్డిని హుజురాబాద్ నుంచి బహిష్కరించాలని,అసలు హుజురాబాద్ లో దళిత బంధు ఆగిపోవడానికి ప్రధానకారణం కౌశిక్ రెడ్డి అని మరోసారి తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇవ్వనందుకు,దళితబంధు ఇవ్వనందుకు,కొత్త రేషన్ కార్డులు ఇవ్వనందుకు,దళితులకు మూడెకరాల భూమి ఇవ్వనందుకు ,నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వనందుకు గ్రామాల్లో తిరగనియ్యర్ధని అన్నారు.ప్రజల విశ్వాసాన్ని కోల్పోయి అధికారం పోయి,పార్లమెంట్ ఎన్నికల్లో గుండుసున్న వచ్చినా మారడం లేదని అన్నారు. మరొకసారి కాంగ్రెస్ పార్టీ నాయకులపై,కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోబమని హెచ్చరించారు.



# గడప గడపకు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను అందజేస్త. ప్రణవ్

### - మన ఊరు-మన కాంగ్రెస్ కార్యక్రమానికి శ్రీకారం
### - గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి.
### - సమగ్ర కులగణన సర్వేను ప్రజలందరు ఉపయోగించుకోవాలి.
### - సీఎంఆర్ఎఫ్ చెక్కులు నేరుగా లబ్దిదారుల ఇంటికి పంపిణీ



**హుజురాబాద్ నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)**గ్రామ సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని దాంట్లో భాగంగానే మన ఊరు–మన కాంగ్రెస్ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళ్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం రోజున వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో తొమ్మిది లక్షల 20వేల విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. పేద ప్రజలకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,మన ఊరు మన కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలకు,ప్రజలకు భరోసానిస్తూ గ్రామంలోని ప్రధాన సమస్యలను తెలుసుకుంటూ ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అలాగే సమగ్ర కులగనన ద్వారా రాబోయే కాలంలో ప్రజలకు మరిన్ని మంచి కార్యక్రమాలు తీసుకురావడానికి ఉపయోగపడుతుందని, ఈ సర్వే పట్ల అవగాహన లేని వ్యక్తులు సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని దీనిపై ఎలాంటి ఆందోళన చెదవలసిన అవసరం లేదని అన్నారు. వీణవంక మండలానికి సంబందించి ఇప్పటికే 78 లక్షల అభివృద్ధి నిధులు మంజూరుచేశామని,దానికి సంబందించి ప్రొసీడింగ్స్ కూడా వచ్చాయని రాబోయే కాలంలో మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవాలయాలపై జరుగుతున్న దాడులను రాష్ట్ర ప్రభుత్వం అరికట్టాలి

### తెలంగాణలో ఉన్న దేవాలయాలలో సీసీ కెమెరాలు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలి
### దేవాలయాల జోలికొస్తే ఖబర్దార్
### ఎంపీ డీకే అరుణమ్మ



**తెలంగాణా పత్రిక :–షాద్ నగర్ నవంబర్ 24**షాద్ నగర్ పట్టణంలోని జానంపేటలో గల బస్వన్న దేవాలయంలో శివలింగం ధ్వంసం చేసిన సందర్భంగా ఎంపీ అరుణమ్మ గారు దేవాలయాన్ని సందర్శించడం జరిగింది. దేవాలయాలపై జరుగుతున్న దాడుల గురించి అరుణమ్మ గారు మాట్లాడుతూ హిందువుల మనోభావాలు దెబ్బతీసే విదంగా తెలంగాణ రాష్ట్రంలో దేవాలయలపై ఇన్ని దాడులు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలపాలని అన్నారు. తెలంగాణలో అనేక ప్రాంతాల్లో అమ్మవారి విగ్రహాలు, శివలింగాలు, గ్రామ దేవతల విగ్రహాలు ధ్వంసం చేయడం మంచిది కాదని ఇలాంటి పనులు మానుకుంటే మంచిది ఇలాంటివి మల్లి పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని అరుణమ్మ గారు పోలీస్ వారిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, ,చెంది మహేందర్ రెడ్డి,ఆకుల ప్రదీప్, చెట్ల వెంకటేష్,భూపాల చారి,మోహన్ సింగ్,మనోహర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి,కుడుముల బాలరాజ్, మురళి, వెంకటేష్,మహేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, దొడల వెంకటేష్,మహేష్, గణేష్,కాసజు శివ, బాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ కు అవగాహన సదస్సు

**పెబ్బేరు నవంబర్ 23 ( తెలంగాణ పత్రిక )**పెబ్బేరు పట్టణ కేంద్రం శనివారం ఏర్పాటు చేసినలో బి ఆర్ ఎస్ సోషల్ మీడియా వారియర్స్,సోషల్ మీడియా వారియర్స్ సదస్సుకు టిఆర్ఎస్ సోషల్ మీడియా, కార్యకర్తలకు అవగాహన కల్పించి ప్రతి సోషల్ మీడియా కార్యకర్త నిరంతరం ప్రభుత్వం ఇచ్చిన అమలు కాని హామీలపై, ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తూ పార్టీ ఇచ్చిన సమాచారాన్ని నిరంతరం ప్రజలకు చేరవేస్తూ ప్రతి ఒక్కరూ సైనికుల వలె పనిచేయాలని భవిష్యత్తులో మన బిఆర్ఎస్ పార్టీ తప్పక అధికారంలోకి వస్తుందన్నారు.మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అండగా ఉ ంటారన్నారు. ఈ సమావేశానికిమండల అధ్యక్షులు వనం రాములు



యాదవ్, పట్టణ అధ్యక్షులు దిలీప్ కుమార్, సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్డె రమేష్, ముఖ్య అతిథి సునీల్ వాల్మీకి, ,పెబ్బేరుఉమ్మడిమండలాల, బిఆర్ఎస్ పార్టీ వారియర్స్ పాల్గొన్నారు

# ఈశా గ్రామోత్సవ్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు

### మహిళలు అభివృద్దే ఈశా లక్ష్యం....కలెక్టర్ ఇలా త్రిపాఠి





**తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 23:**ఈశా గ్రామోత్సవం ద్వారా నల్గొండ జిల్లాలోని మహిళలు, వాలంటీర్లలో స్ఫూర్తిని పెంపొందింప చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. శనివారం ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన ఈశా గ్రామోత్సవం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .నల్గొండ జిల్లాలో ఈశా గ్రామోత్సవం నిర్వహించడం సంతోషమని ,అందుకు కలెక్టర్ ఈశా ఫౌండేషన్ ను అభినందించారు. జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న ఈశా గ్రామోత్సవ్ లో గెలుపొందిన వారు రాష్ట్ర స్థాయికి, తదనంతరం జాతీయ స్థాయికి వెళ్తే అక్కడ 5 లక్షల రూపాయల ప్రైజ్ మనీ పొందవచ్చు అని తెలిపారు. జిల్లా నుంచి పాల్గొంటున్న క్రీడాకారులు నల్గొండ జిల్లాకు బహుమతి తీసుకువచ్చే విధంగా చూడాలని కోరారు. మనస్ఫూర్తితో, చిత్తశుద్ధితో పనిచేస్తే తప్పనిసరిగా ఏదైనా సాధ్యమవుతుందన్నారు. కోయంబత్తూర్ లో ఉన్న ఈశా అతిపెద్ద కేంద్రాన్ని సందర్శించే విధంగా జిల్లా మహిళలు, వాలంటీర్లను ఉచితంగా తీసుకువెళ్లేలా ఈశా ఫౌండేషన్ చర్యలు తీసుకోవాలని, దాని ద్వారా నల్గొండ జిల్లాలో మహిళలు క్రీడాకారులకు మంచి స్ఫూర్తి వస్తుంది అని అన్నారు .నల్గొండ జిల్లాను దక్షిణ భారతదేశంలో ఒక మంచి గుర్తింపు వచ్చేలా చూడాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన వాలీబాల్, జడ కోలాటం కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పాల్గొని మహిళలకు స్ఫూర్తిని ఇచ్చారు. జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల అధికారి సి. హెచ్. విష్ణుమూర్తి, జిల్లా పౌర సంబంధాల అధికారి యు. వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ప్రసాద్, ఏచూరి శారద తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# పోచారం శ్రీనివాస్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు స్పందించిన బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు

**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 23 తెలంగాణ పత్రిక** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గ నస్రుల్లాబాద్ బీర్కూర్, ఉమ్మడి మండల,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఓ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ నిన్న కొంతమంది,చిల్లర మల్లర నాయకులు చిల్లరగా మాట్లాడుతున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి పై అవాకులు చివాకులు మాట్లాడుతూ మాట్లాడడం సిగ్గుచేటు, అసలు కాంగ్రెస్ పార్టీ వర్జివల్ సర్టిఫికెట్, అని మాట్లాడుతున్న వారే,అసలు కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకులు వారు కారు, రోజుకో పార్టీ మారుతూ,రీతి లేకుండా,ఎవరైనా ఉన్నారంటే,అది ఈ చిల్లర గళ్ళే అని తెలిపారు. అసలు మీరు నమ్ముకున్న ఏనుగు రవీందర్ రెడ్డి కూడా రోజుకో పార్టీ మారుతూ వచ్చినోడె,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్వయానా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి,ఇంటికి వెళ్లి, పార్టీలోకి ఆహ్వానించినా సంగతి మర్చిపోవద్దని,అది తెలుసుకొని మాట్లాడితే మంచిదని,ఇంకొకసారి,మా నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి



గురించి గానీ,కాంగ్రెస్ పార్టీలో,చిచ్చు పెట్టే, ప్రయత్నం చేస్తే, మీ అంతు చూస్తామని ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,పెరిక శ్రీనివాస్, ఉమ్మడి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల,సీనియర్ నాయకులు మజీద్, మాజీ ఎంపీపీ పాల్య విఠల్,రఘు,ప్రతాప్ సింగ్,ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరు

### - మున్సిపల్ కౌన్సిలర్ గాజుల భాస్కర్

**హుజురాబాద్ నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)**దళిత బంధు రెండో విడత అకౌంటులను ఫ్రీజింగ్ చేయమని కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లా కలెక్టర్ సర్క్యులర్ ఇవ్వడం జరిగింది దీనిని హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా బహిర్గతం చేయడం జరిగింది. ఇన్ని రోజులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే దళిత బంధు నిధులను ఆపిందని వారి అకౌంట్ ని ఫ్రీజింగ్ లో పెట్టిందని ఎమ్మెల్యే గారి మీద నిందలు వేసి అబద్దాలను ప్రచారం చేశారని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం లో ఫ్రీజింగ్ చేసిందని ఈ సర్క్యులర్ తో తెలిసిందని ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఈ విషయాన్ని దళిత సోదర సోదరీమణులు గమనించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రణవ్ బాబు ప్రతి ఊరిలో రెండో విడత దళిత బంధు విషయంలో దళిత సోదరులు నిలదీసి అడగాలని కౌన్సిలర్ గాజుల భాస్కర్ పిలుపునివ్వడం జరిగింది. దీనిలో భాగంగా ఉదయం ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది అరెస్టులతో దళితులను ఆపలేరు రెండో విడత దళిత బంధు విడుదల చేసే వరకు ఎన్ని కేసులు పెట్టినా ప్రజాప్రతినిధిగా పోరాటం చేస్తూనే ఉంటామని తెలియజేయడం జరిగింది ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు దళిత బంధు రెండో విడత నిధుల గురించి జిల్లా మంత్రి తో మాట్లాడి అకౌంట్ ఫ్రీజింగ్ ఎత్తివేసి నిధులను విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని లేదంటే రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో దళితులు కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్తారని హెచ్చరించడం జరిగింది.



# విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ నసురుల్లాబాద్ ప్రఖండ నూతన కమిటీ

**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 23 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం హైందవ ధర్మాన్ని హిందూ సంస్కృతి సంప్రదాయాలని దేవాలయాలను మత మార్పుల నుంచి హిందూ బంధువులను లవ్ జిహాద్ నుండి హిందూ అమ్మాయిలను గుడిలను గోమాతని భూమాతని కాపాడతమని హిందూ దేవి దేవతల జోలికొస్తే సహించమని హైందవ ధర్మ రక్షక దళాలుగా ఉండి హైందవ ధర్మాన్ని కాపాడాలని ప్రతి గ్రామంలోపట సత్సంగాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని విశ్వహిందూ పరిషత్ విశ్వహిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి తమ్మల కృష్ణ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా త్రి ప్రఖండ సంఘటన మంత్రి వినోద్ కుమార్ జిల్లా గోరక్షక్ తులసి దాస్ పాల్గొని విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ బాధ్యతలు ఇవ్వడం జరిగింది. నూతన కమిటీ సభ్యులు అధ్యక్షులు. అరిగే నారాయణ ఉప అధ్యక్షులు అరెళ్ల సునీల్



గౌడ్,కోశాధికారి అంజయ్య,కార్యదర్శి,శివసాగర్ సస్టాంగ్ ప్రముఖ్,రాఘవ,ధర్మ ప్రసాద్,వినోద్ సంయోజక్,నాగరాజు సహ సంయోజక్ బండారి కృష్ణ గోరక్షక్ సంయోజక్,మహాదేవ్ రామకృష్ణ బలోప సన్.మహేందర్ సేవా ప్రముఖ్,చంద్రకాంత్ ప్రచార ప్రముఖ్.భాస్కర్

# మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై బిజెపి విజయోత్సవ సంబరాలు నాయకులు





**కొడిమ్యాల నవంబర్ 23. తెలంగాణ పత్రిక.**కొడిమ్యాల భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై బిజెపి మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ మహారాష్ట్ర ఎన్నికల ఫలితంలో ఘన విజయం సాధించిన మహాయుతి కూటమికి శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ యావత్ భారత దేశ ప్రజలందరూ కూడా భారతీయ జనతా పార్టీ నాయకుడైనటువంటి దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యొక్క నాయకత్వాన్ని ఎలా సమర్థిస్తున్నారో మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు ..ప్రపంచ దేశ విదేశాలలో భారతదేశ కీర్తి ప్రతిష్టలు అతి ఉన్నతమైన స్థానాలలో నిలపడానికి ప్రయత్నం చేస్తున్నటువంటి ఆ మహనీయుడు మన నరేంద్రుడి నాయకత్వం బలపరిచి, వారిని ఆశీర్వదించి , అభిమానించి, హక్కున్న చేర్చుకున్న మహారాష్ట్ర ప్రజలకు మరియు బిజెపి నాయకులు కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొనిమ్యాల మండల కేంద్రంలోని వివిధ పదాధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరుబాట

## గెలిచినా, ఓడిన కార్మికుల పక్షానే ఏఐటీయుసి



**మందమర్రి, నవంబర్ 23 (తెలంగాణ పత్రిక):**-ఏఐటియుసి యూనియన్ గెలిచిన, ఓడిన నిరంతరం కార్మికుల పక్షానే నిలుస్తూ, కార్మిక సమస్యల పరిష్కారానికి కోసం పోరుబాటకు సైతం వెనుకాడబోమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బెల్లంపల్లి బ్రాంచ్ ఇంచార్జ్ చిప్ప నరసయ్య, బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ లు స్పష్టం చేశారు. ఏరియాలోని కాసీపేట 2 గని పై యూనియన్ గని పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్ అధ్యక్షతన కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ద్వార సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కోల్ కట్టింగ్ కార్మికులకు నాణ్యమైన బిట్లు, డ్రిల్ల్ రాడ్లు రావట్లేదని ఆరోపించారు. షిఫ్టులో టెక్నీషియన్లకు హెల్పర్లను ఇవ్వాలని, వారికి హ్యాండ్ గ్లౌజ్ లు రావట్లేదన్నారు. కార్మికులకు నాణ్యమైన బూట్లు హెల్మెట్ రావట్లేదని తెలిపారు. ఫ్యాన్ హౌస్ దగ్గర ఫ్యాన్ ఆపరేటర్ ఉండడానికి రూమ్ ఏర్పాటు చెయ్యాలిని, బైక్ షెడ్ నిర్మించాలిని, బ్యాంక్ హెడ్ షెడ్ ను విస్తారించాలని, బ్లాక్ స్మిత్, వెల్డర్, దగ్గర షెడ్లు నిర్మించాలిని డిమాండ్ చేశారు. లైన్ మెన్ కార్మికులకు ఫిష్ బొల్ట్స్, కీళ్లలు రావడం లేదని , వెంటిలేషన్ కొరకు వాడే బ్రాటీస్ క్లాత్ రావడం లేదని, రూఫ్ సపోర్టింగ్ కొరకు2.4 రూఫ్ బొల్ట్స్, డబుల్ స్ట్రప్స్ రేకులు రావడం లేదని ఆరోపించారు. కార్మికేతరులు ఆక్రమించుకున్న సింగరేణి క్వార్టర్ల లను తిరిగి స్వాధీనం చేసుకొని, కార్మికులకు ఉండడానికి క్వార్టర్ లలో సదుపాయాలు కల్పించాలిని డిమాండ్ చేశారు. చలికాలం కార్మికులకు గరం కోట్లు ఇవ్వడం లేదని, మెయిన్ రోడ్డు నుండి గని వరకు వీది దీపాలు ఏర్పాటు చేయ్యాలన్నారు. గనిలో స్కావేంజర్ ని నియమించాలని, కార్మికులు సామాను భద్రపరుచుట కొరకై రెస్ట్ హాల్ లు నిర్మించాలని, ల్యాంప్ రూంలో కొత్త ఎక్స్ప్లోడర్స్, ఛార్జర్స్ లు వ తెప్పించాలిని, క్యాప్ లాంప్ స్పెర్ పార్ట్స్ రావడం లేదని, ఇంటర్నల్, అవుట్ సైడ్ లైటింగ్ ఏర్పాటు చేయడానికి ట్యూబ్ లైట్స్ రావడం లేదని ఆరోపించారు. టెండల్ పనికి ఉపయోగించే మాలిన రోప్ తాడు అత్యవసరం ఉందని, ఎస్కాట్ పనులకు వాడే



5,10 టన్నుల నైలన్ రోప్ స్లింగ్స్ అవసరం ఉందని, అదేవిధంగా రెండు 5 టన్నుల కుప్పిలు, ఒక 10 టన్నుల కుప్పి తెప్పించాలని డిమాండ్ చేశారు. ల్యాంప్ రూం, క్యాంటిన్ నుండి మ్యాన్ వే వరకు అదేవిధంగా బాత్రూం లకు వెళ్లేదారిలో ఇంటర్నల్ రోడ్స్ వేయించాలని కోరారు. అనంతరం సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరుతూ గని మేనేజర్ జి లక్ష్మీనారాయణ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గని యూనియన్ అసిస్టెంట్ పిట్ కార్యదర్శి బొద్దుల వెంకటేష్, పిట్ కమిటీ ఉపాధ్యక్షులు కొండపల్లి నరసయ్య, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ సుభాష్ చంద్రబోస్, సూరమల్ల వినయ్ కుమార్, నాయకులు జహిద్, దేవులపల్లి శ్రీనివాస్, మూర్తి, సాగర్, బి రవి, మణికంత, తిరుపతి, లింగయ్య, శివ గౌడ్, మహేష్ లు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి సుదర్శన హోమం..

### భక్తులు తరలివచ్చి తరించాలి-కృష్ణమాచార్యులు



**( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 23**:మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలోని చారిత్రక మహిమాన్విత శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేడు(ఆదివారం) సుదర్శన హోమం-శాంతి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు తిరునగిరి కృష్ణమాచార్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శివకేశవులకు అత్యంత ప్రీతికరమైన పవిత్రమైన కార్తీక మాసంలో జరిగే పూజాదిక్రతవులలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దర్శన భాగ్యమును పొంది తీర్థ ప్రసాదములు స్వీకరించాలని కోరారు.

## జాతీయస్థాయికి ఎంపికైన అద్వైతను

## అభినందించిన కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి

### - జాతీయస్థాయిలో రాణించి

### జిల్లాకు పేరు తీసుకురావాలని పిలుపు..



**చిగురుమామిడి,నవంబర్23(తెలంగాణ పత్రిక):**జాతీయస్థాయికి ఎంపికైన కమటం అద్వైతను కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి శనివారం అభినందించారు.డిసెంబర్ 11నుంచి 17వరకు పంజాబ్ రాష్ట్రంలో లుధియానాలో జరగనున్న స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ టోర్నమెంట్ లో కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గుండి గోపాల్ రావుపేటకు చెందిన అక్షర హైస్కూల్లో చదువుతున్నటువంటి కమటం అద్వైత అండర్14 బాలికల విభాగంలో మైనస్ 22బరువు విభాగంలో నేషనల్ కు ఎంపికైనారు.ఎంపిక అయిన విషయం తెలుసుకున్న కరీంనగర్ జిల్లా సిపి అభిషేక్ మహంతి అద్వైతను అభినందిస్తూ జాతీయస్థాయి టోర్నమెంట్లో బాగా ఆడి జిల్లాకు పేరు తీసుకుకోవాలని సూచించారు.అక్షర స్కూల్ చైర్మన్ మినుకుల మునీందర్,డైరెక్టర్ రాధా,కరీంనగర్ కరాటే జనరల్ సెక్రటరీ డాక్టర్ బొల్లి ఐలయ్య ముదిరాజ్,ఇంటర్నేషనల్ జపాన్ బ్లాక్ బెల్ట్ డిప్లమా కోచ్ సుంకె రాజు,తల్లిదండ్రులు కమటం శ్రీనివాస్ మమత,అద్వైతకు హర్షం వ్యక్తం చేశారు.

## గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో

# హరిహరసుతహో అయ్యప్ప స్వామి మహా పడిపూజ

### భక్తజనుల శరణు ఘోషత్తుహో మారుమోగిన గోపనపల్లి రంగనాథ్ స్వామి దేవాలయ ప్రాంగణం. భారీ సంఖ్యలో తరలివచ్చిన అయ్యప్ప స్వాములు.



**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 22, (తెలంగాణ పత్రిక)**గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీహో గోపనపల్లి రంగనాథ్ స్వామి దేవాలయం వద్ద ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్, బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుహో శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, హాజరై అయ్యప్ప స్వామి కి ప్రత్యేక పూజలు చేశారు.ఆధ్యాత్మికతతో నిండిన వేడుక దేవాలయ ప్రాంగణం. రంగురంగుల పూలతో అలంకరించబడి. ప్రత్యేక మండపంలో శ్రీ విఘ్నేశ్వరుడు, శ్రీ సుబ్రమణ్యస్వామి, శ్రీ అయ్యప్ప స్వామి చిత్రపటాలకు పూజలు నిర్వహించారు. అయ్యప్ప భజనలతో శరణు ఘోషలతో ప్రాంగణంహో మారుమోగింది. స్వామి వారికి విశిష్ట పూజా కార్యక్రమాలుపాలాభిషేకం, నెయ్యాభిషేకం, మరియు పదునెట్టంబడిపై దీపాలు వెలిగించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిరాటంకంగా కొనసాగాయి.అనంతరం పదునెట్టంబడిపై దీపాలు వెలిగించారు. ఈ పూజ కార్యక్రమంలో సుమారు 1000 కి పైగా మాలధారణ చేసిన అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.వీరితో పాటు సుమారు 2 వేల మంది సాధారణ భక్తులు అయ్యప్ప స్వామి పూజకు తరలివచ్చారు.ఈ సందర్భంగాకార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన తప్పక కలిగి ఉండాలని అన్నారు .అయ్యప్ప స్వామి ఆచరించే నియమాలు భక్తులను నీతినిష్టులకు ప్రేరేపిస్తాయి అన్ని అన్నారు.ప్రతి ఒక్కరూ జీవితంలో ఒకసారి అయ్యప్ప మాల ధరించి స్వామి సేవలో పాల్గొనాలి అని పిలుపునిచ్చారు.స్వామి వారి పడిపూజా మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామి వారి కృప తప్పక ఉంటుందని పేర్కొన్నారు.పూజలో పాల్గొన్న అయ్యప్ప స్వాములతో పాటు పూజకు



హాజరైన వేలాదిమంది భక్తులకు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలోహో అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అయ్యప్ప స్వాములు, మహిళలు, పిల్లలు, గోపనపల్లి గ్రామస్థులు తదితరులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# గ్రామపంచాయతీ పరిధిలో కోతుల బెడద నివారణ

## మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 23. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు గ్రామ పంచాయతీ కేంద్రంలో, కోతులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు. చిన్నపిల్లలు, పెద్దలు కోతుల దాడి లో చాలా మంది గాయపడ్డారు. వాటి భయంతో చిన్నపిల్లలని ఆడుకోవడానికి, ఒంటరిగా పంపాలన్న భయంతో వనికి పోతున్నారు. కోతుల దాడిలో సుమారుగా 300 మంది పైగా, చిన్న పిల్లలు పెద్దవాళ్లు తీవ్రంగా గాయపడ్డారు. గృహంలో వంటసామాన్లు నాశనం చేస్తుండడంతో పాటు, రైతుల పంటలను ధ్వంసం చేస్తున్నాయి. గూడూరు గ్రామ పంచాయతీ ప్రజలు, మహిళలు, రైతులు, పెద్దలు ఈ విషయమై మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ దృష్టికి తీసుకువెళ్లగా, తన మనసు చలించిపోయి ఆ విషయమై, గూడూరు గ్రామ పంచాయతీ పెద్దలతో చర్చించి, కోతులను వెంటనే గూడూరు గ్రామపంచాయతీ నుంచి తరిమికొట్టాలనే సంకల్పంతో, కోతులను పట్టే వాళ్ళని పిలిపించారు. ఈరోజు తన సొంత ఖర్చు సుమారు 4 లక్షల రూపాయలతో, కోతులను పట్టించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, ప్రచార కమిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలమందల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు





రూపురెడ్డి వెంకటరెడ్డి, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు నాగరాజు, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు హెచ్. మనోజ్, నీలం వినయ్, చప్పట్ల రాము, షాజహాన్, కళ్యాణ్ దితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల హక్కుల పోరాట సమితి రిలే నిరాహార దీక్షకు బిజెపి సపోర్ట్

### -ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

### -డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణంగా మద్దతు

### -ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం

### -మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెట్పల్లి పురుషోత్తం రెడ్డి

**వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 23 తెలంగాణ పత్రిక** తెలంగాణ రాష్ట్రంలో గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష కార్యక్ర కార్యక్రమానికి బిజెపి తరఫున మద్దతు తెలపడం జరిగింది. వికలాంగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు మొదలుపెట్టిన రిలే నిరాహార దీక్షలకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి భారతీయ జనతా పార్టీ తరఫున మద్దతుగా నిలిచి గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి దివ్యాంగులకు 4000/- నుండి 6000/-కు, కండరాల క్షీణత కలిగిన దివ్యాంగులకు 4,000 నుండి 15000/- వేలకు పెంచాలని, చేయూత పెన్షన్ 2016 నుండి 4016/- కు పెంచాలని, దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, దివ్యాంగులకు 2016 దివ్యాంగ చట్టం అమలుపరచాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణంగా మద్దతు ఇస్తుందని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచరణ మొదలుపెడతామని బిజెపి రాష్ట్ర నాయకులు సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెట్పల్లి పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న వెంకటేశ్వర్ రెడ్డి వనపర్తి మండల అధ్యక్షులు సంద వెంకటేష్ వనపర్తి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వెంకటస్వామి పట్టణ ప్రధాన కార్యదర్శి మామిళ్ళపల్లి రాయన్న సాగర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

## విధుల పట్ల అంకిత భావంతో పనిచేయాలి

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక నవంబర్ 23 తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ ను శనివారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆకస్మిక తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు.బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటు పై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు,విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ



ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద, డయల్100,షీ టీమ్స్, సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరు కృషి చేయాలని, సిబ్బంది అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ఎస్పీ వెంట సి.ఐ మొగిలి,ఎస్.ఐ రామ్మోహన్,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## నేతకాని మహర్ సంక్షేమ సంఘం

# జిల్లా అధ్యక్షుడిగా సునార్కర్ రాంబాబు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 23 (తెలంగాణ పత్రిక):-** నేతకాని మహర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా సునార్కర్ రాంబాబు నియమితులయ్యారు. శనివారం జిల్లాలోని ఆర్యవైశ్య భవన్ లో నిర్వహించిన నేతకాని ఆత్మగౌరవ సభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా జిల్లా నేతకాని మహర్ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్ లు హాజరై, మందమర్రి పట్టణానికి చెందిన సునార్కర్ రాంబాబును జిల్లా అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతను నేతకాని హక్కుల కోసం, జాతి అభివృద్ధికై కృషి చేస్తానని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా గొల్లపల్లి వెంకటేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా జాడి గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షుడిగా జాడి తిరుపతి, జిల్లా అధికార



ప్రతినిధిగా కొండగుర్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శిగా లక్ష్మీరాజ్యం, కార్యవర్గ సభ్యులుగా కలాలి భీమయ్య, సదువుల రమణ, దుర్గం శ్రీనివాస్ లు నియమించినారు.

# లక్ష్మీనరసింహస్వామి వారికి నిత్య కళ్యాణం

**తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 23**శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రం నందు శనివారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి రామాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజినేయచార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కళ్యాణం లో పాల్గొన్న దంపతులు నరసింహారావు, వంశి సాయి, వెంకటేశ్వరరావు, భాస్కర్ రావు దంపతులు వారలు పాల్గొన్నారు.



# నాణ్యమైన భోజనాన్ని అందించాలి

- విద్యాసంస్థలలో న్యూట్రిషన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలి
- ఏలాంటి ఫిర్యాదు వచ్చిన కఠినమైన చర్యలు తప్పవు
- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి





**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 23 (తెలంగాణ పత్రిక):** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలు, అంగన్వాడీ, గురుకులాలు, మోడల్ స్కూల్, కెజిబివి, ప్రభుత్వ దావాఖనాలలో మంచి నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని మాత్రమే అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని విద్యా, సోషల్, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వెల్ఫేర్, సివిల్ సప్లై, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు జిల్లాలో అహరం అందించే ప్రతి ఒక్క విద్యాసంస్థలలో నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని మాత్రమే అందించేలా జిల్లా యంత్రాంగం అప్రమత్తం కావాలని సూచించారు. జిల్లాలో ఒక్క శాతం కూడా క్వాలిటి తగ్గకూడదని తెలిపారు. దీని కోసం జిల్లా స్థాయిలో ఫూడ్ సేఫ్టి కమిటీ వేస్తున్నట్లు తెలిపారు. ఈ కమిటీ అదనపు కలెక్టర్ ఆదినంలో పని చేస్తుందని తెలిపారు. అన్ని విద్యాసంస్థలలో ముఖ్యంగా సరుకులు, బియ్యం, పప్పులు, నూనెలు మరియు ఇతర వంట సరుకులు అన్ని నాణ్యమైనవి మాత్రమే తీసుకోవాలని.. బియ్యంలో ఎలాంటి పురుగులు వచ్చిన, కాలం చెల్లిన సరుకులను సైతం రిటర్న్ చెసేలాగ ఒక రిజిష్టర్ నిర్వహించాలని చెప్పారు. నాణ్యమైన సరుకుల విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని సూచించారు. పాఠశాలలో వివిధ విద్యాసంస్థలలో వీటిని భద్రపరిచే గదిలలో బియ్యం బస్తాలు మరియు సరుకులలో ఎలుకలు, బొద్దింకలు క్రిమి కీటకాలు చేరకుండా సేఫ్టీ మెదర్స్ అవసరం ఉన్న చోట స్టీల్ బాక్స్ లు మరియు ఇతర వస్తువులు కోసం సంప్రదించాలని తెలిపారు. భోజన సిబ్బంది సైతం రుచికరంగా వండే చర్యలు తీసుకునేలా వారితో సమావేశ పరచాలని ప్రధానోపాధ్యాయులకూ తెలిపారు. ప్రతి విద్యాసంస్థలలో ఆహారం తయారు కాగానే చెక్ చేసి రుచి చూసేందుకు ఒక టెస్టింగ్ అధికారిని నియమించాలని తెలిపారు. కిచెన్ షెడ్ మరియు విద్యాసంస్థల ఆవరణలో ఎలాంటి చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు, మురుగునీరు చేరకుండా పూర్తిగా శుభ్రం చేసుకోవాలని.. దీనికోసం ప్రతివారం పిల్లలతో శ్రమధాన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ప్రతి విద్యాసంస్థలలో భోజనం మెనూ తప్పనిసరిగా పాటించాలని.. ప్రతి విద్యాసంస్థలలో న్యూట్రిషన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని వ్యవసాయ, ఉద్యాన వన మరియు అటవీ శాఖ అధికారులతో (మునగ, కరివేపాకు వివిద ఆకుకూరలు) మొక్కలను అందిస్తామని, లేనియెడల విత్తనాలు అందిస్తానని.. గార్డెన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. విద్యాసంస్థలలో బియ్యంలో పురుగులు వచ్చినట్లు ఫిర్యాదు వస్తే వెంటనే రీప్లేస్ చేయాలని సివిల్ సప్లై అధికారులకు తెలిపారు. అయా శాఖల అధికారులు తప్పనిసరిగా విద్యాసంస్థలకు వెళ్ళినప్పుడు ఫుడ్ క్వాలిటీ తప్పనిసరిగా చేక్ చేయాలని చెప్పారు. జిల్లాలోని అంగన్వాడీలో సైతం నాణ్యమైన భోజనాలు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారులకు తెలిపారు. జిల్లాలోని జిజిహెచ్, ఎంసిఎచ్ ఇతర హాస్పిటల్లో ఆహార అందించడంలో ఎలాంటి రాజీపడవద్దని.. క్వాలిటీతో కూడిన ఆహారం లేకపోతే ఆ ఏజెన్సీ రద్దు చేయాలన్నారు.

అలాగే పాఠశాలలో ఇతర విద్యాసంస్థలలో పిల్లలకు అనిమియా ఇతర వ్యాధుల బారిన పడకుండా తరచు క్యాంప్ లు నిర్వహించి వారి యొక్క ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని మందులు అందించాలని జిల్లా వైద్యశాల ఆరోగ్యశాఖ అధికారులకు తెలిపారు. జిల్లాలో ఎక్కడ కూడా ఆహారంతో బాగాలేదని, పిల్లలు అస్వస్థతకు గురయ్యారని.. ఇలాంటి ఏ చిన్న వార్త వచ్చినా అధికారులందరిపై కఠిన చర్యలు తీసుకుంటనని హెచ్చరించారు. అలాగే విద్యాసంస్థలలో ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని ఒక్కొక్కటిగా ప్రాధాన్యత మేరకు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## మండల స్థాయి చెకుముకి పరీక్ష



**కొండపాక, నవంబర్ 23, (తెలంగాణ పత్రిక):** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి పరీక్షను కొండపాక బాయ్స్ హైస్కూల్లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ విద్యార్థులతో పాటు రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ లో సిరిసినగండ్ల హైస్కూల్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలువగా, రెండవ స్థానంలో కొండపాక బాయ్స్ హైస్కూల్ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. రెసిడెన్షియల్ భాగంలో ఎంజెపిటిబిసి బాలుర పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం కైవసం చేసుకోగా, కేజీబీవీ విద్యార్థినిలు రెండవ స్థానంలో నిలిచారు. విద్యార్థులందరికీ బహుమతి ప్రధాన కార్యక్రమం చేశారు. స్థానిక హెచ్ఎం సముద్రాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముగింపు సమావేశం జరిగింది. జన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు పెరికె బాలకిషన్, దేవయ్య ఉపాధ్యాయుల రామస్వామి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మహేందర్ కుటుంబానికి బియ్యం అందజేత



**పాలకుర్తి,నవంబర్ 23 (తెలంగాణ పత్రిక):** పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామానికి చెందిన సట్ల ఉప్పలయ్య మృతి చెందడంతో మహాత్మా హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్వింటా బియ్యాన్ని హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ , డాక్టర్ చుక్కారామయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాచర్ల పుల్లయ్య 25 కిలోల బియ్యాన్ని మృతుని కుటుంబానికి అందజేశారు. ఈకార్యక్రమంలోవివిద పత్రికల జర్నలిస్టులు పాల్గొన్నారు.

## లైఫ్ కిల్స్ వితౌట్ స్కిల్స్ పుస్తకాల పంపిణీ



**కొండపాక, నవంబర్ 23, (తెలంగాణ పత్రిక):** గ్రామీణ ప్రాంత ప్రభుత్వ విద్యార్థులకు లైఫ్ కిల్స్ విత్ అవుట్ స్కిల్స్ పుస్తకం ఉపయోగకరంగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్ అన్నారు. శనివారం కొండపాక మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు లైఫ్ కిల్స్ విత్ అవుట్ స్కిల్స్ అనే పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. లీడ్ లైఫ్ హ్యాపీలీ సంస్థ నిర్వాహకుడు కోణం శ్రీకాంత్ మిషన్ కమ్యూనికేషన్ అనే కార్యక్రమంలో భాగంగా పుస్తకాలను ముద్రించారు. సుమారు 500 పేజీలు కలిగిన పుస్తకాలను అనంతుల నరేందర్ సౌజన్యంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. పోటీ పరీక్షలకు ఉపయుక్త కరంగా ఉండే ఈ పుస్తకాలను అందించడం ద్వారా కాంపిటేటివ్ పరీక్షలలో విద్యార్థులకు తోడ్పాటు అందిస్తుందని అనంతల నరేందర్ అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం కోణం శ్రీకాంత్ చేస్తున్న కృషిని అభినందించారు. కళాశాల ఉపాధ్యాయ బృందం అనంతుల నరేందర్ ను అభినందించారు. కార్యక్రమంలో మిషన్ కమ్యూనికేషన్ భాగస్వాములు పెద్దంకుల దేవేందర్, పంజ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే పిల్లలకు అందించాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- హాస్టల్స్ టైమింగ్స్ కట్టుదిట్టంగా అనుసరించాలి
- పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్–23 (తెలంగాణ పత్రిక):** జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ హాస్టల్స్ లో చదువుతున్న పిల్లలకు నాణ్యమైన ఆహారం మాత్రమే అందించాలనిహాొజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రెసిడెన్షియల్ హాస్టిల్స్ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రస్తుతంహాొరెసిడెన్షియల్ హాస్టల్స్ పై అందరి దృష్టి ఉందని, అక్కడ చిన్న సమస్య వచ్చినా పెద్దగా చూపించే ప్రయత్నాలు జరుగుతాయి కాబట్టి అధికారులు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ముత్తారం లో జరిగిన ఫుడ్ పాయిజినింగ్ వంటి సంఘటనలు మరో సారి పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు అందించే ఆహారం పట్ల పూర్తి జాగ్రత్తగా ఉండాలని అన్నారు. హాొప్రతి పూట వేడి వేడి ఆహారం మాత్రమే అందించాలని, నిల్వ చేసిన ఆహారం అందించవద్దని అన్నారు. వాతావరణం మారుతున్న నేపథ్యంలో పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. నారాయణపేట జిల్లాలో జరిగినహాొఫుడ్ పాయిజన్ కేసుల వల్ల జిల్లా విద్యాశాఖ అధికారి కూడా సస్పెండ్ అయ్యారని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని పని చేయాలని కలెక్టర్ తెలిపారు. హాొ స్థానికంగా ఉన్న అధికారులతో పిల్లల ఆరోగ్యం ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ ఉండాలని కలెక్టర్ సూచించారు. ముత్తారం లో డంపింగ్ యార్డ్ చెత్త కాల బెట్టడం వల్ల పాఠశాల విద్యార్థులకు అస్వస్థతకు గురయ్యారని, ఇటువంటి పరిస్థితులు వేరే ఏదైనా పాఠశాల దగ్గర ఉన్నాయో గమనించి నివారణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. హాొహాస్టల్స్ టైమింగ్ కట్టుదిట్టంగా అనుసరించాలని కలెక్టర్ తెలిపారు. హాస్టల్స్ లో ఏదైనా మరమ్మత్తులు చేయాల్సి ఉంటే ప్రతిపాదనలు అందించాలని అన్నారు.



హాస్టల్స్ లో పిల్లలకు అందించే ఆహారం నాణ్యతను ఒకటికి రెండుసార్లు పరిశీలించి అందజేయాలని, ఎక్కడ కూడా నాణ్యత అంశంలో రాజీ పడవద్దని కలెక్టర్ తెలిపారు.

నాణ్యమైన ఆహార పదార్థాలు సరఫరా చేయని పక్షంలో వెంటనే వాటిని రిజెక్ట్ చేస్తూ సదరు కాంట్రాక్టర్ కు లేఖ రాయాలని కలెక్టర్ తెలిపారు. హాొ హాస్టల్స్ కు సరఫరా చేసే గుడ్డు యొక్క సైజ్, నాణ్యత పరిశీలించి తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత బీసీ వెల్ఫేర్ అధికారి రంగా రెడ్డి, జిల్లాలోని అందరూ హాస్టల్ వార్డెన్స్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల హక్కుల పోరాట సమితి రిలే నిరాహార దీక్షకు బిజెపి సపోర్ట్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి
డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణంగా మద్దతు
ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం
మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెట్పల్లి పురుషోత్తం రెడ్డి






**వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 23 తెలంగాణ పత్రిక** తెలంగాణ రాష్ట్రంలో గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష కార్యక్ర కార్యక్రమానికి బిజెపి తరఫున మద్దతు తెలపడం జరిగింది. వికలాంగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు మొదలుపెట్టిన రిలే నిరాహార దీక్షలకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి భారతీయ జనతా పార్టీ తరఫున మద్దతుగా నిలిచి గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి దివ్యాంగులకు 4000/- నుండి 6000/-కు, కండరాల క్షీణత కలిగిన దివ్యాంగులకు 4,000 నుండి 15000/- వేలకు పెంచాలని, చేయూత పెన్షన్ 2016 నుండి 4016/- కు పెంచాలని, దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, దివ్యాంగులకు 2016 దివ్యాంగ చట్టం అమలుపరచాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణంగా మద్దతు ఇస్తుందని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచరణ మొదలుపెడతామని బిజెపి రాష్ట్ర నాయకులు సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెట్పల్లి పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న వెంకటేశ్వర్ రెడ్డి వనపర్తి మండల అధ్యక్షులు సంద వెంకటేష్ వనపర్తి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వెంకటస్వామి పట్టణ ప్రధాన కార్యదర్శి మామిళ్ళపల్లి రాయన్న సాగర్ తదితరులు పాల్గొన్నారు

## పాపి రెడ్డి కాలనీ రైల్వే అండర్ బ్రిడ్జ్ లోని నీటిని తొలగించి పుణ ప్రారంభం..

**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 23, (తెలంగాణ పత్రిక)** శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి కాలనీ నుండి చందానగర్ వైపు వెళ్లి చందానగర్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నెలకొన్న సమస్యను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సంబంధిత అధికారులతో చర్చించి స్థానికప్రజలకు ఇబ్బంది కలగకుండా వాహదారులకు ఉపయోగపడేలా అండర్ బ్రిడ్జి ను అందుబాటులో ఉండే విధంగా తీసుకొచ్చారు. అందులో భాగంగా అండర్ బ్రిడ్జి లోకి వర్షపు నీరు చేరడంతోహాొ వచ్చిన నీటిని తొలగించే పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏఈ భాస్కర్ తో పాటు తదితర కాలనీ వాసులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సమస్యను మరల తలేత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఏ చిన్న సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పరిష్కరిస్తానని అన్నారు..



## మాలల సింహగర్జనను విజయవంతం చేయాలి

**కొండపాక, నవంబర్ 23, (తెలంగాణ పత్రిక):** డిసెంబర్ 1న హైదరాబాదులోని పెరేడ్ గ్రౌండ్లో లక్షలాది మందితో నిర్వహించే మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని ఈఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా కన్వీనర్ గుడిమల్ల సత్తయ్య కోరారు. శనివారం కొండపాక మండల కేంద్రంలోని మాల సంక్షేమ సంఘం భవనంలో ఆయన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెరిగిన జనాభా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ పెంచాలన్నారు. వర్గీకరణ ప్రక్రియను నిలిపివేసి సంక్షేమ ఫలాలు, దళిత బంధు లబ్ధిదారులను కులాల వారిగా ఎంపిక చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో పెండింగ్ లో ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు జంజీరపు ఎల్లేష్, మేడిపల్లి



భాగయ్య, ఆరుట్ల నర్సింలు, జంజరపు మల్లేష్, ఆరుట్ల చంద్రయ్య, ముచ్చాల రాజు, మేడిపల్లి ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# చోరీ కేసులో నిందితుల అరెస్ట్

-రిమాండ్ కు తరలింపు
-నిందితుల్లో ముగ్గురు మైనర్లు



**నర్సంపేట నవంబర్ 23(తెలంగాణ పత్రిక ప్రతినిధి)** దుగ్గొండి మండలంలో దొంగతనం కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు దుగ్గొండి సీఐ సాయి రమణ తెలిపారు. ఈ నెల 14 వ తేదీన గిర్నిబావి లో జరిగిన మహిళ ఆభరణాల దొంగతనం కేసులో ఆరుగురిని పట్టుకున్నట్లు తెలిపారు. సీఐ సాయి రమణ తెలిపిన వివరాల ప్రకారం%ొ% వరంగల్ కాశిబుగ్గకు చెందిన కేశబోయిన రంజిత్ అలియాస్ డిబ్బు, తాటికాయల రంజిత్ అలియాస్ బన్నీ, మేకల నిఖిల్ వీరితో పాటుగా ముగ్గురు మైనర్ బాలురు జల్సాలకు అలవాటు పడి చోరీలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. నిందితులను గిర్నిబావి వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న కారును తనిఖీ చేయగా నిందుతులు పారిపోయే ప్రయత్నంలో పట్టుకొని విచారించగా చేసిన నేరాన్ని ఒప్పుకున్నట్లు సీఐ తెలిపారు.

నిందితుల వద్ద నుంచి కారు, దొంగిలించిన బంగారు ఆభరణాలు రికవరీ చేశారు. చోరీ కేసులో ప్రతిభ కనబరచి వారం వ్యవదిలోనే కేసును ఛేదించిన దుగ్గొండి ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ లు రంజిత్, శ్రీనివాస్, శేఖర్ రాకేష్, పూర్ణ చందర్ లను నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్ అభినందించారు.

## బస్టాండ్ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే మంత్రికి వినతి



పాలకుర్తి నవంబర్ 23 (తెలంగాణ పత్రిక): బీసీ సంక్షేమ , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి. పాలకుర్తి నియోజకవర్గం లోని పాలకుర్తి మండలం, తొర్రురు బస్టాండ్ అభివృద్ధికి నిధుల మంజూరు చెయ్యాలని కోరగా సాను కూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్.

# నేడు కౌశిక్ కోటకు ట్రబుల్ షూటర్ హరీష్ రావు

**- ఘన స్వాగతానికి ఏర్పాట్లు**
**- వీణవంక జమ్మికుంట ల మీదుగా**
**హుజురాబాద్ కు.. రాక హరీష్ రావు**

**హుజురాబాద్ నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)**సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీమంత్రి, ట్రబుల్ షూటర్ తన్నీరు హరీష్ రావు ఆదివారం హుజురాబాద్ లో పర్యటించానున్నారు. ఇక్కడికి వస్తున్న హరీష్ రావు కు పెద్ద ఎత్తున స్వాగతం పలికేందుకు స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో గులాబీ దండు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తుంది. హరీష్ రావు ఆదివారం ఉదయం హైదరాబాదు నుండి వీణవంకకు చేరుకుంటారు. అక్కడ అల్పాహారం చేసిన అనంతరం.. సందర్శకులతో మాట్లాడి జమ్మికుంట మీదుగా హుజురాబాద్ కు చేరుకుంటారు. అక్కడ జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. హరీష్ రావు హుజురాబాద్ కు వస్తున్న నేపథ్యంలో.. పెద్ద ఎత్తున ఆయనకు స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాజకీయ శ్రేణుల్లో ఆసక్తిమాజీ మంత్రి హరీష్ రావు హుజురాబాద్ నియోజకవర్గం లో పర్యటించడం పై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. తన దూకుడుతో.. అధికార పార్టీని గడగడలాడిస్తున్న కౌశిక్.. సొంత నియోజకవర్గమైన హుజురాబాద్ లో ఆయన పర్యటిస్తుండడం గమనార్హం. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై.. ప్రజల్లో స్పష్టమైన వ్యతిరేకత కనిపిస్తున్న నేపథ్యంలో.. హరీష్ రావు పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. బి ఆర్ ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, హరీష్ రావు, కౌశిక్ రెడ్డిలతోపాటు.. టిఆర్ఎస్ అధినాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రతినిత్యం విమర్శల వర్షం కురిపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని, అవినీతి జరుగుతోందని, పాలన గాడికి వదిలేసిందని తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శిస్తున్నారు. మహబూబ్నగర్ జిల్లాలో ఫార్మసీకి భూముల కేటాయింపు వ్యవహారం, హైదరాబాదులో హైడ్రా వ్యవహారం తదితర అంశాలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం అయిన విషయం తెలిసిందే. అలాగే హైదరాబాదులోనూ కౌశిక్ రెడ్డి తన గలాన్ని బలంగా వినిపిస్తున్నారు. ఇటీవల కాలంలో తెలంగాణ భవన్లో జరిగిన పలు ప్రెస్మీట్లలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై ప్రశ్నించారు. కోర్టుకు కూడా వెళ్లారు. అలాగే మంత్రుల అవినీతిపై ప్రశ్నిస్తున్నారు. కౌశిక్ కూడా కేటీఆర్ హరీష్ రావుల తర్వాత అదే పద్ధతిలో ప్రభుత్వంపై ముఖ్యమంత్రిపై మాటల, విమర్శల తూటాలు ఎక్కు పెడుతున్నారు.



పార్టీ శ్రేణులను ఆకర్షిస్తున్నారు. అలాగే స్థానిక పార్టీ శ్రేణుల్లోనూ కౌశిక్ ఎప్పటికప్పుడు ఉత్సాహాన్ని నింపుతూ.. ప్రజలతో మమేకం అవుతూ ముందుకు వెళ్తున్నారు. ఇది ఏమైనా ట్రబుల్ షూటర్ హరీష్ రావు హుజూరాబాద్ నియోజకవర్గం లో పర్యటిస్తుండడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం కావడమే కాక.. ఆయన పర్యటన నేపథ్యంలో గులాబీ పార్టీలోనూ ఉత్సాహం జోష్ నెలకొన్నాయి.

## వార్షికోత్సవ సంబరాలు చేయాలని కాంగ్రెస్ పార్టీ పిలుపు



**పెబ్బేరు, నవంబర్ 23 ( తెలంగాణ పత్రిక)**పెబ్బేరు పట్టణ కేంద్రంలో శనివారం రోజు విలేకర్ల సమావేశంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ, 11 నెలలో 12 పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది, ప్రతి మండలం గ్రామాలలో వార్షికోత్సవ సంబరాలు చేయాలని, అదేవిధంగా డిసెంబర్ 7న ర్యాలీలు తదితర కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ,టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు యాదవ్,రాంపురం సహదేవుడు, మాజీ ఎంపిటిసి సభ్యులు మన్యం, తోమాలపల్లి కృపాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుగర్ రాజశేఖర్ గౌడ్, పాతపల్లి చంద్రశేఖర్, పబ్బా విజయవర్ధన్ గౌడ్,రణధీర్ రెడ్డి, పి అనిల్,,గంధం అంజి, టి శివ తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ట జనసమికరణ ప్రచారం

**మంగపేట నవంబర్ 23 (తెలంగాణ పత్రిక )**మనం చరిత్రలో నిలిచిపోయె విధంగా 26/11/2024 నాడు మంగపేట మండల కేంద్రంలో జరగబోయే డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం కావాలంటే అన్ని గ్రామాల అంబేద్కర్ గ్రామ కమిటీలు గ్రామాల ఇంచార్జీలు తొందరగా గ్రామాలలో కరపత్రాలా ఆవిష్కరణ చేసుకొని జన సమీకరన పై దృష్టిపెట్టాలని అంబేద్కర్ సంఘం నుండి కోరడం జరిగింది.అంబేద్కర్ విగ్రహ దాత.చెట్టుపెల్లి వేంకటేశ్వర్లు తిమ్మంపెట గ్రామ ఇంచార్జీ.యెంపేల్లి వీరాస్వామి.అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన ప్రచారం కొరకు జనసమికరణ కరపత్రాలు ప్రచారం ద్వారా గ్రామం లోని ప్రజలందరినీ జనసమికరణ చేసి విగ్రహ ప్రతిష్టాపనకు తిసుకెల్లె విదంగా అంబేద్కర్ గ్రామ కమిటీ కిరణ్ అధ్యక్షతన 26/11/2024 రొజున జరగబోయే విగ్రహ ప్రతిష్టాపను విజయవంతం చేయాలని తింమ్మంపేట గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ సీనియర్ నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు,పుజారి సురెందర్,బసారికాని హరికృష్ణ,రాజమల్ల సుకుమార్,ఏడ్ల నరేష్,మురుకుట్ల నరేందర్, బోడ బొర్రయ్య, మైప లాలయ్య,దంతనపల్లి



నరెందర్,శానం నిర్మల సత్యం,గొనె పద్మ,శానం నిర్మల, సత్యం,చిన్నపేల్లి రాంబాబు,వుల్లూరి తిరుపతి.గొనె కెశవులు,చిలుకమ్రీ భాస్కర్,బసానికాని నాగార్జున,తిమ్మంపెట అంబేద్కర్ వాదులుదుర్గం శివప్రసాద్,బొడ సురేష్,చిటమట రాజాశెకర్,దుర్గం ముని,గొనె అంజయ్య,పూస నంద్,గొనె కృష్ణ,బొడ అచ్చాలు,బొడ భాస్కర్,బిలపాటి లక్ష్మినారాయణ,బొడ లక్ష్మినారాయణ,గొనె కొండల్,బొడ బాబు,బొడ నరసింహారావు,లంజపెల్లి శ్రావణ్,నంది సందిప్,ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చెసారు.

# జడ్.పి.హెచ్.ఎస్ రాజుపేట పాఠశాలకు ఫ్రిజ్ బహుకరణ

**మంగపేట, నవంబర్ 23(తెలంగాణ పత్రిక)** ములుగు జిల్లా మంగపేట మండలం లో శనివారం రోజునా జడ్.పి.హెచ్.ఎస్ రాజుపేట ఉన్నత పాఠశాల లో శ్రీ లక్ష్మీనరసింహ ధత్త సేన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో, పాఠశాలలో విద్యనిభ్యసిస్తున్న విద్యార్థులకు చల్లని మంచినీరు సేవించడానికి ఫ్రిజ్ నీ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మద్దెల నాగమణి సభా అధ్యక్షతన ఈశ్వర్ చంద్ శర్మ ఆధ్వర్యంలో బహుకరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ ఉపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ సమావేశంలో మాట్లాడుతూ.. రాజుపేట పాఠశాల లో నిరు పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థిని, విద్యార్థులు విద్యనభ్యసిస్తూ భవిష్యత్తునందునగతంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా సర్వీసు చేస్తున్న సమయంలో స్టాఫ్ అందరం కలిసి రాజుపేట గ్రామ నివాసి కర్రీ రామ్మోహన్ సోషల్ వర్కర్ కోరగా వారు ట్రస్ట్ వారిని పరిచయం చేయగా వెంటనే ఈశ్వర్ చంద్ శర్మ నేను బహుకరణ చేస్తాను అని వారు ముందుకు రావడం జరిగింది. అందులో భాగంగా శనివారం మా పాఠశాలకు ట్రస్ట్ డైరెక్టర్ శ్రీ ఈశ్వర్ చంద్ శర్మ విచ్చేసి వారి తల్లి గారైన ఏడు నూతుల వసంతకుమారి 80 లీటర్ల ఫ్రిజ్ (24 వేల) ఖరీదైన వస్తువును పాఠశాలకు బహుమానం చేశారు. దీని ఉద్దేశించి ఈశ్వర్ చంధ్ శర్మ మాట్లాడుతూ. విద్యార్థిని విద్యార్థులు



విద్యలో కష్టపడి, ఇష్టపడి బాగా చదువుకోవాలని వారు పిల్లల్ని అభినందించారు.ప్రధానోపాధ్యాయులు నాగమణి మేడం మాట్లాడుతూ మా పాఠశాలకి ఈ బహుకరణ చేయడం మా అదృష్టమని వారు తెలిపారు. కర్రీ రామ్మోహన్ మాట్లాడుతూ మన రాజపేట గ్రామంలో విద్యలో ముందుండి అత్యధిక స్థానానికి ఎదగాలని వారు సభాముఖంగా విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సభ్యులు పాయం వీరనారాయణ, అనుమపావని, వి రాజ్యలక్ష్మి, భూక్యమహాదేవి, దాట్ల పద్మ, వజ్జా సుజాత, కె పోషన్న, సిహెచ్ రామారావు, కారం గణేష్, గుండారపు శ్రీనివాస్, టి. ప్రమీల, రాసమల సురేందర్, సంపూర్ణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ కు షాబుద్దీన్ ఘన సన్మానం

**- కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు..**
**- కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు**
**మహమ్మద్ షాబుద్దీన్..**

**చిగురుమామిడి,నవంబర్23(తెలంగాణ పత్రిక):**హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకమైన చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డిని చిగురుమామిడి మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మొహమ్మద్ షాబుద్దీన్ ఆధ్వర్యంలో శనివారం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా షాబుద్దీన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు,నాయకుడికి తగిన గుర్తింపు ఉంటుందని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని తెలిపారు.దశాబ్దాల కాలంగా పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా పనిచేసిన తిరుపతిరెడ్డిని గుర్తించి పార్టీ అధిష్టానం,మంత్రి పొన్నం ప్రభాకర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.మంత్రి



పొన్నం ప్రభాకర్ సహకారంతో మార్కెట్ కమిటీని మరింత అభివృద్ధి చేయాలని,రైతన్నల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని షాబుద్దీన్ వెల్లడించారు.కంది తిరుపతిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్ కూమర్,సుందరగిరి గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మణ్,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గుళ్ల కనకయ్య,బురికిజాల రాజన్న, విజా జిల్లా కన్వీనర్ కంది నాగరాజు,గందె రాజయ్య, ఆది మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.


# విగ్రహ ప్రతిష్ట జనసమికరణ ప్రచారం

**మంగపేట నవంబర్ 23 (తెలంగాణ పత్రిక )**మనం చరిత్రలో నిలిచిపోయె విధంగా 26/11/2024 నాడు మంగపేట మండల కేంద్రంలో జరగబోయే డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం కావాలంటే అన్ని గ్రామాల అంబేద్కర్ గ్రామ కమిటీలు గ్రామాల ఇంచార్జీలు తొందరగా గ్రామాలలో కరపత్రాలా ఆవిష్కరణ చేసుకొని జన సమీకరన పై దృష్టిపెట్టాలని అంబేద్కర్ సంఘం నుండి కోరడం జరిగింది.అంబేద్కర్ విగ్రహ దాత.చెట్టుపెల్లి వేంకటేశ్వర్లు తిమ్మంపెట గ్రామ ఇంచార్జీ.యెంపేల్లి వీరాస్వామి.అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన ప్రచారం కొరకు జనసమికరణ కరపత్రాలు ప్రచారం ద్వారా గ్రామం లోని ప్రజలందరినీ జనసమికరణ చేసి విగ్రహ ప్రతిష్టాపనకు తిసుకెల్లె విదంగా అంబేద్కర్ గ్రామ కమిటీ కిరణ్ అధ్యక్షతన 26/11/2024 రొజున జరగబోయే విగ్రహ ప్రతిష్టాపను విజయవంతం చేయాలని తింమ్మంపేట గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ సీనియర్ నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు,పుజారి సురెందర్,బసారికాని హరికృష్ణ,రాజమల్ల సుకుమార్,ఏడ్ల నరేష్,మురుకుట్ల నరేందర్, బోడ బొర్రయ్య, మైప లాలయ్య,దంతనపల్లి నరెందర్,శానం నిర్మల సత్యం,గొనె పద్మ,శానం నిర్మల, సత్యం,చిన్నపేల్లి రాంబాబు,వుల్లూరి తిరుపతి.గొనె కెశవులు,చిలుకమ్రీ భాస్కర్,బసానికాని నాగార్జున,తిమ్మంపెట అంబేద్కర్ వాదులుదుర్గం శివప్రసాద్,బొడ సురేష్,చిటమట రాజాశెకర్,దుర్గం ముని,గొనె అంజయ్య,పూస నంద్,గొనె కృష్ణ,బొడ అచ్చాలు,బొడ భాస్కర్,బిలపాటి లక్ష్మినారాయణ,బొడ లక్ష్మినారాయణ,గొనె కొండల్,బొడ బాబు,బొడ నరసింహారావు,లంజపెల్లి శ్రావణ్,నంది సందిప్,ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చెసారు.


# సత్యసాయి జీవన విధానం అందరికి ఆదర్శం

**డా. రవీందర్ యాదవ్.**
**పేదల కోసం అహర్నిషలు పరితపించారు.**
**అభాగ్యులను అక్కున చేర్చుకొని మనోధైర్యం నింపారు.సేవా కార్యక్రమాలనుొనసాగించడం గొప్ప పరిణామం.సత్యసాయి బాబా జన్మదిన మహోత్సవం వేడుకలకు హాజరుకావడంపై రవీందర్ యాదవ్ హర్షం.**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 23. (తెలంగాణ పత్రిక) సత్యసాయి బాబా జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. పేద ప్రజలను అక్కున చేర్చుకొని అండగా నిలిచారని గుర్తు చేశారు. భక్తులకు బాబా మనోధైర్యాన్ని నింపి సుఖ సంతోషాలతో జీవించేలా ప్రోత్సహించారన్నారు. శనివారం మియాపూర్ ప్రశాంత్ నగర్ లోని సత్యసాయి నిలయంలోని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 99వ జన్మదిన మహోత్సవం సందర్భంగా వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆహ్వానం మేరకు జన్మదిన మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నట్లు రవీందర్ యాదవ్ వెల్లడించారు. జన్మదిన వేడుకల్లో పాల్గొనడంపై హర్షం వ్యక్తం చేశారు. పేద ప్రజలను అక్కున చేర్చుకొని అండగా నిలబడ్డారన్నారు. కేవలం



భక్తికే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ సత్యసాయి బాబా ముందున్నారని రవీందర్ యాదవ్ అన్నారు. సత్యసాయి బాబా ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలతో ప్రజల్లో నిత్యం జీవించే ఉన్నారన్నారు. సత్యసాయి భక్తుల హృదయాల్లో అనునిత్యం పూజించబడుతుంటారని రవీందర్ యాదవ్ అన్నారు..

# 13 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**13 క్వింటాళ్ల పిడిఎస్**
**రైస్ పట్టుకున్న బోయినిపల్లి పోలీస్లు.**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్,23)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మల్కాపూర్ గ్రామం లో ఈ రోజు అనగా తేదీ 22/11/ 2024/రోజున పెట్రోలింగ్ డ్యూటీ పై మల్కాపూర్ గ్రామానికి వెళ్లగా ఏపీ 15 ఏ 2276 గల గ్లామర్ బైక్ పై ఒక బియ్యం సంచి వేసుకొని వస్తున్న వ్యక్తి ని ఆపి చెక్ చేయగా ఆ సంచిలో పిడిఎస్ రైస్ ఉన్నవి అతని విచారణ చేయగా పేరు గంట అనిల్, తండ్రి పేరు అంజయ్య, కులం గంగిరెద్దుల వయసు 20 సంవత్సరాలు అని తెలిసింది ప్రస్తుత నివాసం మల్కాపూర్ చుట్టుపక్కల గ్రామాలు తిరుగుతూ పిడిఎస్ బియ్యం తక్కువ ధరకు కొని డిల్లీ కృష్ణ, గ్రామం పూడూర్ చిట్టి రెడ్డి ప్రభాకర్ రెడ్డి, గ్రామం తిప్పాయపల్లి పూడూరి ప్రభాకర్, అనే వ్యక్తులకు అమ్ముతున్నానని చెప్పాడు అతని విచారించి అతను చెప్పిన ప్రకారం చెక్ చేయగా 13 క్వింటాళ్ల పిడిఎస్



బియ్యం నలుగురి వద్ద దొరికినవి వెంటనే అట్టి వ్యక్తులను మరియు బైకును 13 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ ను పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి నలుగురిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ పృథ్వీదర్ గౌడ్ తెలిపారు.

# తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో





పాలకుర్తి,నవంబర్ 23(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలను ఎంపీడీవో రాములు ఆకస్మిక తనిఖీ చేశారు. పరిసరాల పరిశుభ్రత, విద్యార్థినిల ఆరోగ్యం, వంటగది సిబ్బంది పనితీరు , స్టోర్ రూమ్ ను పరిశీలించారు.అనంతరం ప్రిన్సిపాల్ రేణుక, ఎంపీడీవో విద్యార్థినిలతో కలిసి సహపంక్తి భోజనం చేసారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారికి భవిష్యత్తు మార్గ నిర్దేశం చేశారు

# వినూత్న ఆగ్రోటెక్ కంపెనీ ఆధ్వర్యంలో వరి, మొక్కజొన్న రైతులకు అవగాహన సదస్సు

**జగిత్యాల మండల్ నవంబర్ 23(తెలంగాణ దినపత్రిక)**జగిత్యాల జిల్లా లక్ష్మీపూర్ గ్రామంలో లో వినూత్న ఆగ్రోటెక్ కంపెనీ ఆధ్వర్యంలో వరి, మొక్కజొన్న రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి అనూక్ మాట్లాడుతూ రైతులు పొలాల్లోని కొయ్యకాలు కాల్చకూడదని తద్వారా పోషకలోపాలు, నేల ఆరోగ్యం దెబ్బతింటుందని, నేలలో పంటకు మేలు చేసే సూక్ష్మ జీవులు నశిస్తాయని తెలిపారు.వరి లో నారుమడి యాజమాన్యం లో సరైన సస్యరక్షణ చర్యలు తీసుకుంటే అధిక దిగుబడులు సాధించవచ్చని అదేవిధంగా మొక్క జొన్నలో కత్తెర పురుగు నియంత్రణకు తీసుకోవాల్సిన సూచనలు, వాడవలసిన క్రిమిసంహారక మందుల గూర్చి తెలియచేశారు.ఈ సందర్భంగాకంపెనీ ప్రతినిధులు అనూక్, పర్శరామ్, మణికంఠ పెస్టిసైడ్ షాప్ గంగారెడ్డి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టబద్రుల జాబితా విడుదల

**నవంబర్ 23 తెలంగాణ పత్రిక: చిన్నశంకరంపేట:** ఎమ్మెల్సీ ఎన్నికల గాను పట్టబద్రులు ఓటు హక్కు కోసం దరఖాస్తులు చేసుకున్నారు. మండలంలోని డిగ్రీ చదివిన, డిప్లమా చదివిన విద్యార్థిని విద్యార్థులు ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఓటర్ నమోదు ముగిసిన తరువాత చిన్న శంకరంపేట తహసిల్దార్ అబ్దుల్ మన్నన్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజు సిబ్బంది శనివారం మండల కార్యాలయంలో నోటీసు బోర్డుపై ఓటర్ జాబితా ఉంచారు.



# అధికారులు సమిష్టి సహకారంతో పనిచేయాలి

## -ఎంపీ సురేష్ షెట్కార్




**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 23:**అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు సమిష్టి సహకారంతో పనిచేయాలని జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ షెట్కర్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.పి. మాట్లాడుతూ, 18వ లోకసభ ఏర్పడిన తర్వాత మొట్ట మొదటి సారీగా దిశ సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. అన్ని శాఖల అధికారుల సహకారంతో ప్రతిపాదించిన లక్ష్యాలను సాధించాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసే దిశగా పనిచేయాలని అన్నారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. దిశ సమావేశంలో వ్యవసాయం, విద్య, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమం, పౌరసరఫరాలు, ఉద్యాన పట్టు పరిశ్రమ, గనులు భూగర్భ శాఖ, సిఎస్సి, పురపాలక, నీటి పారుదల,మార్కెటింగ్, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, ప్రణాళిక, పంచాయతీ, రోడ్లు భవనాలు, జాతీయ రహదారులు, గృహ నిర్మాణం, ప్రజారోగ్యం, మేప్మ, రెవిన్యూ, వైద్య ఆరోగ్యం శాఖలపై ఆయా శాఖాధికారులు వివరించారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిది క్రింద 147670 మంది రైతులకు రూ. 531.6 కోట్లు జామచేయడం జరిగిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం క్రింద ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 9.68 కోట్ల రూపాయలు ఖర్చుచేసి జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద ఈ ఆర్థిక సంవత్సరం ఇప్పటివరకు 2535 పనులను 37.65 లక్షల పనిదినాలు గుర్తించి 73 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందని తెలిపారు. స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లాలో 1,64,397 మంది లబ్ధి దారులకు వివిధ రకాల పింఛన్ల రూపేణా 36 కోట్ల 75 లక్షల రూపాయలు పంపిణీ చేయడం జరుగుతున్నదని తెలిపారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన క్రింద నైపున్యాభివృద్ధి ద్వారా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుచున్నది తెలిపారు.ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన క్రింద జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా 15 పనులను 61.25 కోట్ల అంచనాలతో చేపట్టడం జరుగుచున్నదని తెలిపారు. జిల్లాలోని 1193 అంగన్వాడీ కేంద్రాల ద్వారా 50957 మంది పిల్లలకు, 6689 మంది గర్భిణీలకు, 5645 మంది బాలింతలకు అనుబంధ పోషకాహారం అందించబడుతున్నాదని తెలిపారు. జిల్లాలో పోషణ్ అభియాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ప్రధానమంత్రి ఖనిజ క్షేత్ర కళ్యాణ్ యోజన కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. పురపాలక సంఘాల ద్వారా సచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ఆర్. ఆర్. ఆర్. క్రింద జిల్లాలో 65 పనులను 27.38 కోట్లతో పనులు చేపట్టి, ఇప్పటి వరకు 55 పనులు పూర్తిచేసి 16.63 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతి యోజన పథకం క్రింద పనులు చేపట్టడం జరుగుచున్నదని తెలిపారు. ఎంపి ల్యాడ్స్ గ్రాంట్ క్రింద ఇప్పటి వరకు 43 పనులు పూర్తిచేసి 59.37 లక్షలు ఖర్చుచేయడం జరిగిందని తెలిపారు. ప్రథమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన పథకం క్రింద 11 పనులకు 49.50 లక్షలతో పనులు చేపట్టబడుచున్నవని తెలిపారు. రోడ్లు భవనాలు శాఖ ద్వారా పలు రోడ్ల పనులు చేపట్టడం జరుగుచున్నాయి. జిల్లాలో గల జాతీయ రహదారులపై రోడ్డు సేఫ్టీ క్రింద అండర్ బ్రిడ్జి , ఇంప్రూవ్మెంట్ పనులు చేపట్టబడుతున్నాయని తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన క్రింద 1168 ఇళ్ల నిర్మాణాలకు గాను 1167 పూర్తయినవని తెలిపారు. పి. ఎం. స్వానిది క్రింద వీధి వ్యాపారులకు బ్యాంకుల నుండి ఋరీణాలు అందించడం జరుగుచున్నది తెలిపారు. జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్, జననీ శిశు సురక్ష కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నాయని తెలిపారు. దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న గర్భిణీలకు ఉచిత రోగ నిర్ధారణ పరీక్షలు, మందుల సరఫరా, ఉచిత కాన్పు, ఉచిత భోజనం, ఉచిత రవాణా కల్పించడం జరుగుతున్నదని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, 23 శాఖలు చేపడుతున్న కార్యక్రమాలను సమీక్షించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి శాసన సభ్యులు కే. వెంకట రమణా రెడ్డి, అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, మున్సిపల్ చైర్పర్సన్లు ఇందుప్రియ, గంగాధర్, శ్రీకాంత్, దిశ కమిటీ సభ్యులు నర్షియ నాయక్ జాదవ్, దేశ్ముఖ్ రాజు, నరేష్, పి.కవిత, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కుల గణను అడ్డుకుంటే దేశ రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకున్నట్టే...

**- కుల గణన అడ్డుకునే వారి పై క్రిమినల్ కేసులను చేయాలి.**

**- కామారెడ్డి బిసి కుల సంఘాలు**



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 23:**కులగణను అడ్డుకుంటే దేశ, రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకున్నట్లేనని, కుల గణనను అడ్డుకునే వారిపై క్రిమినల్ కేసులు చేయాలని కామారెడ్డి బీసీ కుల సంఘాల నాయకులు అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం లో బీసీ సంఘాల కుల నాయకులు విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో 1931 సంవత్సరంలో బ్రిటిష్ యహంలో కుల గణన నిర్వహించడం జరిగిందన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వలు కుల గణన నిర్వహించకుండా పెరిగిన జనాభా దామాషా ప్రకారంగా బీసీల లెక్కపెట్టడం జరుగుతుందనీ, జనాభా లో 50 శాతం పైగా ఉన్న బిసిల సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు తెలుసుకుంటేనే దేశ, రాష్ట్ర అభివృద్ధి లో పాలుపంచుకుంటేనే మెజార్టీ ప్రజలతో దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సామాజిక, విద్య, రాజకీయ,ఆర్థిక, కుల ఆధారిత జనాభా గణనను బిసి సంఘాలుగా స్వాగతిస్తున్నము అన్నారు.ఇప్పటికైనా జనాభా లెక్కలు తీయడం వలన ప్రస్తుత బిసిల పరిస్థితి తెలిసే అవకాశం ఉందన్నారు.ఈ రోజు వరకు కుల గణనలో పాల్గొన్న బీసీ లకు ధన్యవాదాలు తెలిపారు. మిగితా కుల గణన నమోదు చేసుకోలేని వారు వెంటనే నమోదు చేసుకోవాలని, మన స్థితి గతులు తెలుసుకొని 56 కాలం కులంను కచ్చితంగా నమోదు చేసుకొనివాలని తెలియజేసారు.రాష్ట్రంలో కొన్ని రాజకీయ పార్టీలు కుల గణనుపై దుష్ప్రచారం చేస్తూ అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. వారు కులగనను అడ్డుకుంటే దేశ అభివృద్ధిని అడ్డుకున్నట్టే అని హెచ్చరించారు.కుల గణన ను అడ్డుకునే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివ రాములు నేత, బహుజన ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ ఖ్యాతం సిద్ధ రాములు,కుర్మా సంఘం జిల్లా ప్రతినిధి వియం విఠల్, స్వర్ణకార సంఘం రాష్ట్ర కార్యదర్శి చేపూరి వెంకటస్వామి. ఎంబీసీ మొండి వారి సంఘం జిల్లా అధ్యక్షులు ఒంటెద్దు శ్రీనివాస్,మైనార్టీ అభివృద్ధి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు అంగునూరి శీను, బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడిపెద్ది వెంకట్, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు శివరాత్రి రాజు, బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు జరిగల్లా నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుఅందజేత



నర్సాపూర్ ప్రతినిధి నవంబర్:23( తెలంగాణ దినపత్రిక )సీఎం సహాయ నిధి పథకం ద్వారా పేదలకు ఎంతో లబ్ధి చేగూరుతుందని ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునితారెడ్డి సూచించారు నర్సాపూర్ బ్యాగరివాడకి కి చెందిన నజీమాబేగం గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా వారికి మంజూరైన ?60,000/బి అరవై వేల రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యం గౌడ్, గూడూరు యాధా గౌడ్ , మర్రి మహేందర్ రెడ్డి ,షేక్ హుస్సేన్,ప్రసాద్ ,షేక్ లాయక్,రాజేష్ జగుపతి,ఆనంద్ కుమార్, సామ్యా నాయక్ , బెస్త లక్ష్మణ్, అందూరి గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ లో ఎస్సీ వర్గీకరణ అమలు ఆలస్యానికి రేవంత్ రెడ్డే కారణం

**- మరో యుద్ధానికి మాదిగ జాతిని సిద్ధం చేస్తాం**

**- కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యేల్ మాదిగ**



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 23:**ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసే హక్కు అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని గత ఆగష్టు 1 న భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఇప్పటి వరకు తెలంగాణ లో అమలు కాక పోవడానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డే కారణం అని గుర్తు చేస్తున్నాం అని కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యేల్ మాదిగ అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయడంలో తెలంగాణను దేశంలో మొట్టమొదటి స్థానం లో నిలబెడితానని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే నిండు శాసనసభలో ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు అమలు చేయకుండా కమిటీ లు, కమీషన్ ల పేరుతో కాలయాపన చేస్తున్నాడని తెలియజేస్తున్నాం అన్నారు.మరోవైపు మాదిగలు ముప్పై ఏండ్లుగా ఎన్నో ఉద్యమాలు, త్యాగాలు చేసి వర్గీకరణ సాధించుకున్న తర్వాత కూడా రాష్ట్రంలో అమలు చేయకుండా 1,162 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి మాదిగ జాతికి తీరని ద్రోహం చేసిన మొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎలాంటి మాటలు చెప్పకుండా ఆచరణలో చిత్తశుద్ధి ప్రదర్శించి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు లోకి తీసుకు వచ్చిన మొదటి రాష్ట్రం గా హర్యానా ను నిలబెట్టిన ముఖ్య మంత్రి నయాబ్ సింగ్ సైనీ నిబద్ధత కలిగిన నాయకుడు అని ఆయన కు మాదిగ జాతి పక్షాన కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలుపుతున్నాం అన్నారు. ఇకనైనా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని, వర్గీకరణ అమలు అయ్యేంతవరకు ఉద్యోగ నియామకాలు నిలిపి వేయాలని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం అన్నారు. ఇంకా కాలయాపన చేస్తూ రేవంత్ రెడ్డి మోసాల చరిత్ర తిరగరాయాలనుకుంటే మాదిగల ది త్యాగాల చరిత్ర అనే విషయం మర్చిపోవద్దని గుర్తు చేశారు. కామారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పీ ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈసమావేశానికి సీనియర్ నాయకులు బట్ట వెంకటరాములు మాదిగ,కత్తి పద్మారావు మాదిగ, సతిగారి లక్ష్మి మాదిగ, బాలరాజు మాదిగ, లావణ్య మాదిగ తదితరులు హాజరయ్యారు.

# గీత కార్మికుడి కుటుంబానికి గోపా డివిజన్ అధ్యక్షుడు సమ్మి గౌడ్ పరామర్శ

**కల్లుగీత కార్మిక కుటుంబాలకు సమ్మి గౌడ్ సేవలు అభినందనీయం**

**కేజీ కేఎస్ రాష్ట్ర సభ్యులు కేసముద్రం మండల అధ్యక్షులు ఉప్పలయ్య**

**అనంతరం ఉపేంద్ర కుటుంబానికి 75 కేజీల బియ్యం నెలసరి నిత్యావసర వస్తువులు అందజేత**



**కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 23( తెలంగాణ పత్రిక)**కేసముద్రం మండలం అప్పణ పల్లి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు కందాల వెంకటయ్య భార్య కందాల ఉపేంద్ర ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఉపేంద్ర భర్త వెంకటయ్యను కుమారులు రమేష్ శ్రీకాంత్ కుమార్తెలు సుభద్ర సుగుణ రజితలను పరామర్శించి ఉపేంద్ర పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం వారి కుటుంబానికి 75 కేజీల బియ్యం నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేసి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు.ఈ సందర్భంగా కేజీ కేఎస్ రాష్ట్ర సభ్యులు కేసముద్రం మండల కేజీ కేఎస్ అధ్యక్షులు డబ్బులు ఉప్పలయ్య మాట్లాడుతూ ఏ గ్రామం లోనైనా సరే గౌడ కుటుంబాలు ఆపదలో ఉంటే విషయం తెలిసిన వెంటనే సమ్మయ్య గౌడ్ సహాయం అందించడం, ప్రతి కుటుంబం లో ఒక సభ్యుడిగా ఉంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్న సమ్మయ్య గౌడ్ మంచితనాన్ని, ఔన్నత్యాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.. ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంటఎర్రం శెట్టి అశోక్,కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్, మోడం రాజు,గంధసిరి బుచ్చి రాములు,మాజీ సర్పంచ్ గంధసిరి వెంకన్న,సారయ్య వెంకటమల్లు వెంకన్న సాంబయ్య శ్రీను వెంకటాద్రి యాదగిరి వెంకన్న ప్రభాకర్ సుధాకర్ విజేందర్ అశోక్ హరీష్ ఎస్కే జానీ ఎస్ కే సైదులు తదితరులు పాల్గొన్నారు..

# కోరుట్ల లో భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 99వ జయంతి వేడుకలు





**కోరుట్ల తెలంగాణ పత్రిక నవంబర్ 23.**కోరుట్ల పట్టణంలోని శ్రీ భగవాన్ సత్యసాయి సేవా ట్రస్ట్ కల్లూరు రోడ్డు లోని కోరుట్ల శ్రీ భగవాన్ సత్యసాయి సేవా ట్రస్ట్ సమితి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి 99వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నర్సింగారావు, పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని హారతి ఇచ్చారు. సత్య సాయి మందిర భూదాత శ్రీ వేముల మాణిక్యం శ్రీమతి లక్ష్మీబాయి ఘనంగా సత్కరించారు. పూజా మందిర హాల్ దాత: చింత రూపాలత – అశోక్, అభినందించారు ఈ మందిర హాల్ ను ముఖ్యఅతిథి జువ్వాడి నర్సింగరావు, ప్రారంభించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఇట్టి మహా అన్నదానంలో సుమారు 3000 మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ భగవాన్ సత్య సాయి సేవా ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ వేముల మాణిక్యం, మరియు జీవిత శ్రీ గుండేటి ఆనంద్, ఉప్పులకు సత్యనారాయణ, గోనే సదానందం నేత అడ్వకేట్, కడకుంట్ల సదాశివరాజ్ అడ్వకేట్, చింతా రూపలతో, చింత అశోక్, పాల్గొన్నారు. శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ చిద్రాల అశోక్, సత్యసాయి సమితి సభ్యులు మరియు భక్త బృందం పాల్గొన్నారు.

# నేతకాని మహార్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా సునార్కర్ రాంబాబు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 23 (తెలంగాణ పత్రిక):–** నేతకాని మహర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా సునార్కర్ రాంబాబు నియమితులయ్యారు. శనివారం జిల్లాలోని ఆర్యవైశ్య భవన్ లో నేతకాని ఆత్మగౌరవ సభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా జిల్లా నేతకాని మహర్ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్ లు హాజరై, మందమర్రి పట్టణానికి చెందిన సునార్కర్ రాంబాబును జిల్లా అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతను నేతకాని హక్కుల కోసం, జాతి అభివృద్ధికై కృషి చేస్తానని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా గొల్లపల్లి వెంకటేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా జాడి గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షుడిగా జాడి తిరుపతి, జిల్లా అధికార ప్రతినిధిగా కొండగుర్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శిగా లక్ష్మీరాజ్యం, కార్యవర్గ సభ్యులుగా కలాలి భీమయ్య, సదువుల రమణ, దుర్గం శ్రీనివాస్ లు నియమించినారు.

# కారు అదుపుతప్పి ఇరువురు మృతి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 23 (తెలంగాణ పత్రిక):–**జిల్లాలోని బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్ హెచ్ 363 దగ్గర గల విద్యుత్ సబ్ స్టేషన్ ముందు కారు అదుపుతప్పి, పల్టీలు కొట్టగా, కారులో ప్రయాణిస్తున్న ఇరువురు మృతి చెందారు. బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జలూద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో భూపాల్ పల్లిలో శుభకార్యానికి వెళ్లి, తిరిగి వస్తున్న షిఫ్ట్ డిజైర్ (టిఎస్ 02 2385) కారును నడుపుతున్న డ్రైవర్ కిరణ్ కుమార్ కారును అతివేగంగా, అజాగ్రత్తగా నడపడంతో కారు అదుపుతప్పి, పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ప్రియమేఘన (9) అక్కడే మృతిచెందగా, కారులో ప్రయాణిస్తున్న ప్రియమేఘన తల్లిదండ్రులు, అమ్మమ్మలకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం మంచిర్యాల ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పాప అమ్మమ్మ కళ్యాణి మృతి చెందింది. ఈ మేరకు పాప తల్లి అలేఖ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## నవంబర్ 30 నాటికి

# సమగ్ర కుటుంబ సర్వే పూర్తి చేయాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 23:గ్రామీణ ప్రాంతాల సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఈ నెల 30 లోగా డాటా నమోదు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు .నల్గొండ జిల్లాలో సామాజిక ,ఆర్థిక ,విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే దాదాపు పూర్తయిందని, డేటా ఎంట్రీ వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.శనివారం ఆమె వివిధ అంశాల పై జిల్లా అధికారులు, మండలాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి 1000 గృహాలకు నలుగురు డాటా ఎంట్రీ ఆపరేటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, గుర్తించిన కంప్యూటర్ కేంద్రాలలో తక్షణమే ఎన్యుమరేటర్ల సహకారంతో డేటా ఎంట్రీని పూర్తి చేయాల్సిందిగా ఆమె ఆదేశించారు.ముఖ్యంగా ఎంపీడీవోలు డేటా ఎంట్రీ బాధ్యతలను తీసుకోవాలని,ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ డేటా ఎంట్రీ ఆలస్యం కాకుండా నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాల్సిన బాధ్యత వారిపై ఉందని అన్నారు. నల్గొండ పట్టణంలో,అలాగే మిర్యాలగూడ తదితరచోట్ల ప్రత్యేకించి డేటా ఎంట్రీ కోసం కంప్యూటర్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,ఆయా కేంద్రాలకు మండలాలను కేటాయించి త్వరితగతిన డేటా నమోదు పూర్తి చేసే బాధ్యతను ఎంపీడీవోలు పర్యవేక్షించాలన్నారు. ఏ డేటా ఎంట్రీ ఆపరేటర్ కు ఎన్ని ఫారంలు ఇస్తున్నది, తిరిగి వాటిని వెనక్కి తీసుకోవడం వంటివి క్రమ పద్ధతిలో నిర్వహించాలని అన్నారు. ఎక్కడైనా పంచాయతీ కార్యదర్శులు సహకరించనట్లయితే వారి పై చర్య తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు.ఎంపీడీవోలు, మండలాల ప్రత్యేక అధికారులు, ఆర్డీవోలు డేటా ఎంట్రీ వేగవంతం అయ్యేలా పర్యవేక్షించాలన్నారు. పట్టణాలు,గ్రామాలలో ఇంకా ఎవరైనా కుటుంబ సర్వే చేయించుకోనట్లయితే తక్షణమే సంబంధిత మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోల ద్వారా సర్వే చేయించుకోవాలని ఆమె కోరారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్ తదితరులు మాట్లాడారు.

## విద్యార్థులకు వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే

# కఠిన చర్యలుంటాయి-కలెక్టర్ అభిలాష అభినవ్

### విద్యార్థులు మన పిల్లలుగా భావించండి
### సుచి-శుభ్రత
### విషయంలో ఎందుకింత నిర్లక్ష్యం

నిర్మల్ జిల్లా ప్రతినిధి–నవంబర్23–తెలంగాణ పత్రిక:– మామడ మండల కేజీబీవి పాఠశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి ఆమె సందర్శించారు. ముందుగా తరగతి గదులు, వంట గది, మరుగుదొడ్లు, స్నానపు గదులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని ఆదేశించారు. విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న కేజీబీవి ప్రత్యేక అధికారి, మండల ఎంపిడిఓ లకు కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన వసతులు కల్పించాలని అన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలన్నారు. వంటకు నాణ్యమైన సరుకులను, కూరగాయలను మాత్రమే వాడాలన్నారు. విద్యార్థులందరికీ స్వచ్ఛమైన త్రాగునీరు మాత్రమే అందించాలని తెలిపారు. వసతి గృహాలలో త్రాగునీరు, వంటగది, స్నానపు గదులు, మరుగుదొడ్లు నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పాఠశాల ప్రాంగణంలో పిచ్చి మొక్కలను తొలగించాలని, నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



ఈ పరిశీలనలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు, ఎంపీడీవో సుశీల్ రెడ్డి, కేజీబీవి కోఆర్డినేటర్ సలోని, ప్రత్యేకాధికారి జ్యోతి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో ఉజ్వల భవిష్యత్: కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 23:విద్యార్థులు చదువు పైనే దృష్టి సారించి మంచి లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.శనివారం ఆమె నల్గొండ జిల్లా దేవరకొండ పట్టణం లోని పలు రెసిడెన్షియల్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వంటగదిని, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. స్టోర్ రూమ్ లోకి ఎలుకలు, బల్లుల వంటివి రాకుండా శుభ్రంగా ఉంచాలని, స్టాకు ఎప్పటి స్టాక్ అప్పుడే వినియోగించాలని,నిలువ ఉంచవద్దని, ఎట్టి పరిస్థితుల్లో విద్యార్థులు ఆహారం నాణ్యత లోపం వలన ఇబ్బంది పడకూడదని, నాణ్యమైన భోజనాన్ని అందించాలని పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతు అశోక్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాల కార్యక్రమాలను,సమయాన్ని అడిగి తెలుసుకున్నారు.వంటగది శుభ్రంగా ఉండాలని చెప్పారు.డైనింగ్ ను తనిఖీ చేసి డైనింగ్ సైతం ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు.అనంతరం దగ్గర్లో ఉన్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. వంటగదిలో పరిశుభ్రతను పరిశీలించి ఎప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థినిలతో కలిసి సాయంకాల అల్పాహారాన్ని తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ విద్యార్థినిలు తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, ముఖ్యంగా భోజనానికి ముందు తర్వాత శుభ్రంగా చేతులను కడుక్కోవడం వంటివి పాటించాలన్నారు.పాఠశాలలో భోజనం, ఇతర సౌకర్యాలు బాగా కల్పిస్తుండటం పట్ల ఆమె పాఠశాల ప్రిన్సిపల్ కళ్యాణిని అభినందించారు.విద్యార్థినులు ర్యాంకులపై కాకుండా చదువుపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు బోధించారు. ఫిజిక్స్ తదితరులు సబ్జెక్టులపై ఆమె విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు .బాగా కష్టపడి చదివితే మంచిర్యాంకులు వాతనంతట అవే వస్తాయని ఆమె తెలిపారు.అనంతరం పక్కనే ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం పెడుతున్నది లేనిది విద్యార్థినులతో అడిగి తెలుసుకున్నారు.అంతేగాక అల్పాహారం కింద ప్రతి రోజు ఇస్తున్న వివరాలు,మద్యాహ్నం భోజనం,రాత్రి భోజనం గురించి అడిగారు.పాఠశాల పరిసరాలు,వంట గది,డైనింగ్ శుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా, ఎలాంటి చిన్న లోపం రాకుండా చూసుకోవాలని, భోజనం నాణ్యత విషయంలో రాజీ పడవద్దని చెప్పారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో అలాగే శేరిపల్లి వద్ద స్థానిక శాసనసభ్యులు బాలునాయక్ తో కలిసి నూతన ఆసుపత్రి భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు.ఆ తర్వాత ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీని పరిశీలించారు.దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, తహసిల్దార్ సంతోష్ కిరణ్, తదితరులు ఉన్నారు.

## అంగన్వాడి చిన్నారులందరికీ

# నాణ్యమైన పౌష్టికాహారం అందివ్వాలి

### -కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి–నవంబర్23–తెలంగాణ పత్రిక:– శనివారం పట్టణంలోని నాయుడివాడలో గల అంగన్వాడీ కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంగన్వాడీలలో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందించాలని తెలిపారు. అంగన్వాడీల్లో తరగతి గదులు చిన్నారులను ఆకర్షించే విధంగా ఉండాలన్నారు. చిన్నారులకు అధిక సంఖ్యలో ఆటవస్తువులు, బొమ్మలు అందుబాటులో ఉంచాలన్నారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. వంటకు నాణ్యమైన సరుకులను కూరగాయలను మాత్రమే వినియోగించాలన్నారు. చిన్నారులకు అంగన్వాడి కేంద్రంలో స్వచ్ఛమైన త్రాగునీరు అందివ్వాలన్నారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని తెలిపారు. అంగన్వాడి పరిసరాలలో దోమలు వ్యాపించకుండా ఎప్పటికప్పుడు చెత్తను శుభ్రపరచాలన్నారు. చిన్నారులకు ఆటపాటలతో కూడిన చదువును నేర్పించాలని తెలిపారు. అన్ని రకాల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. గర్భిణీ స్త్రీల యొక్క ఆరోగ్య స్థితి లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. చిన్నారుల తల్లిదండ్రులతో నెలవారీగా సమావేశాలు ఏర్పాటు చేసి పిల్లల ఆరోగ్య స్థితిని తెలుసుకోవాలని సూచించారు. చిన్నారుల ఎత్తు, బరువు ఇతర వివరాలకు సంబంధించిన రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అనంతరం సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు



తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన, నాణ్యవంతమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. తరగతి గదుల్లో సున్నాలు వేయించి అన్ని వివరాలు తెలిపే సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ పరిశీలనలో సిడిపిఓ నాగమణి, తాహసిల్దార్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల తనిఖీకి జాగిలాల

# వినియోగం-ఎస్పీ డా.జానకి షర్మిల

### గంజాయి మరియు డ్రగ్స్ కోసం వైఎస్ఆర్ కాలనీలో శునకాలతో తనిఖీలు చేపట్టిన నిర్మల్ పోలీసులు నిర్మల్ పోలీస్.. మీ పోలీస్..

నిర్మల్ జిల్లా ప్రతినిధి–నవంబర్23–తెలంగాణ పత్రిక:– శనివారం సాయత్రం నిర్మల్ పట్టణంలో గల వైఎస్ఆర్ కాలనీలో పోలీస్ జగిలాలతో జిల్లా ఎస్పీ ఆదేశాలతో డిఎస్పీ గంగారెడ్డి నేతృత్వంలోని నిర్మల్ రూరల్ ఇన్స్పెక్టర్ మరియు టీం విస్తృత తనిఖీలు చేపట్టింది. మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా మార్చాలన్న సంకల్పంతో జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని, జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ లు, నార్కోటిక్ జాగిలాలతో తనిఖీలు చేపడుతూ, మాదక ద్రవ్యాల రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందన్నారు. గంజాయి మరియు డ్రగ్స్ సేవించే మరియు రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. గతంలో ఈ కేసులలో నిందితులుగా ఉన్న వారికి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ తో పాటు, అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు విక్రయించిన, సాగు చేసిన, సేవించిన, రవాణా చేసినటువంటి వారి వివరాలు తెలపాలని సూచించారు. సమాచారం తెలపాలని ఈ తనిఖీల్లో ఇస్పెక్టర్లు ప్రేమ్ కుమార్, ప్రవీణ్ కుమార్, రామ కృష్ణ, ఎస్ఐ లు లింబాద్రి, రవి కుమార్ మరియు జిల్లా డాగ్ స్క్వాడ్ టీం తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయంలో జాబ్ మేళ

మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 23( తెలంగాణ పత్రిక) మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో కిమ్స్ ఫౌండేషన్ రీసర్చ్ సెంటర్, హైదరాబాద్ ద్వారా అర్హత కల్గిన అభ్యర్థులకు ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశాలను అందించుటకు గాను తేది: 13.11.2024 న జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

కోర్సుల వివరాలు :

జనరల్ డ్యూటీ అసిస్టెంట్: మెడికల్ టర్మినాలజి, హ్యూమన్ అనాటమీ, & ఫిజియాలజీ, పేషంట్ కేర్ సర్వీసెస్, ల్యాబ్ డెమాన్స్ట్రేషన్, ప్రథమ చికిత్స, బేసిక్ కంప్యూటర్ నాలెడ్జ్,, యం.యస్, ఆఫీస్, ఇంగ్లీష్ టైపింగ్ స్కిల్స్, ఇంటర్నెట్ కాన్సెప్ట్, సాఫ్ట్ స్కిల్స్ & ఇంటర్వ్యూ స్కిల్స్ మొదలగునవి నేర్పించబడతాయన్నారు.

అర్హత : యస్.యస్.సి పాస్ లేదా ఇంటర్ పాస్/ఫెయిల్,

వయసు : 18–29–శిక్షణ కాలం: 3 నెలలు

హాస్పిటల్ బిల్డింగ్ ఎగ్జిక్యూటివ్: మెడికల్ టర్మినాలజి&అబ్రివేషన్స్, ఔట్ పేషంట్ బిల్లింగ్ ప్రాసెస్, ఇన్‌పేషంట్ బిల్లింగ్ ప్రాసెస్, క్యాష్ & ఇన్సూరెన్స్ బిల్లింగ్ ప్రాసెస్, సాఫ్ట్ వేర్ ఆక్సెస్, బేసిక్ కంప్యుటర్ నాలెడ్జ్, యం.యస్. ఆఫీస్, ఇంగ్లిష్ టైపింగ్ స్కిల్స్, ఇంటర్నెట్ కాన్సెప్ట్, వర్క్ ప్లేస్ రెడినెస్, సాఫ్ట్ స్కిల్స్ & ఇంటర్వ్యూ స్కిల్స్ మొదలగునవి నేర్పించబడున న్నారు.

అర్హత : ఏదైనా డిగ్రీ.

వయసు : 18–29

శిక్షణ కాలం: 3 నెలలు



పైన తెలిపిన రెండు కోర్సులకు స్త్రీలకు ఉచిత శిక్షణ తో పాటు ఉచిత భోజన వసతి సదుపాయం కల్పించబడును, పురుషులకు ఉచిత శిక్షణ మాత్రమె ఇవ్వబడునన్నారు. కోర్సు పూర్తైన అనంతరం సర్టిఫికేట్ తో పాటు హాస్పిటల్స్ లో ఉద్యోగం కల్పించబడునని తరువాత అదే హాస్పిటల్ లో ప్లేస్ మెంట్ ఇవ్వబడునని లేదా అభ్యర్థి తన ఇష్టం వచ్చిన హాస్పిటల్ లో ప్లేస్ మెంట్ పొందవచ్చునని అన్నారు. అర్హత, ఆసక్తి కల్గిన అభ్యర్థులు తేది: 13.11.2024నఉదయం 10.30 గం.ల నుండి మధ్యాన్నం 2.00 గం.ల వరకు జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం రూమ్ నెంబర్ 25, రెండవ అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (నూతన కలెక్టరేట్), కురవి రోడ్, మహబూబాబాద్ లో జరుగు జాబ్ మేళాకు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు,ఆధార్‌కార్డ్ 2 కలర్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని జిల్లా ఉపాధి అధికారి పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 8019816641, 8247255859, 6300061059 సంప్రదించి వివరాలు పొందవచ్చు.

## సిపిఎం బూర్గంపహాడ్ మండల కార్యదర్శిగా బత్తుల వెంకటేశ్వర్లు

### 9వ మహాసభలో రెండోసారి ఏకగ్రీవం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 23 (తెలంగాణ పత్రిక ) సారపాక కార్యాలయం పైనల్లో బర్ల తిరపతియ్య నగర్ గుండం గట్టు అప్పారావు ప్రాంగణంలో నిర్వహించిన సిపిఎం బూర్గంపాడు 9వ మహాసభలో 11 మందితో నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక మండల కమిటీ మహాసభలో ప్రతినిధులు సమక్షంలో బత్తుల వెంకటేశ్వర్లు తిరిగి రెండోసారి మండల కార్యదర్శిగా ఏకగ్రీవ ఎన్నికయ్యారు మహాసభ మండల కమిటీ ప్రక్రియలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి సమీక్షంలో సిపిఎం బూర్గంపాడు మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది మండల కార్యదర్శి తో పాటు పదిమంది ఎన్నిక అయ్యారు తీర్మానాలకు ఆమోదం తెలిపిన 9వ మహాసభ మూడు సంవత్సరాల కాలంలో విజయాలతో పాటు ఎదుర్కొన్న సమస్యలు తోపాటు సుదీర్ఘంగా చర్చించిన మహాసభ భవిష్యత్తు బూర్గంపాడు మండల అభివృద్ధి కోసం పలో తీర్మానాలను ఆమోదించింది జాతీయ గ్రామీణ ఉపాధి హామీ రోజు కూలి 600 ఇవ్వాలని అడిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు నాలుగు కోడ్ల చట్టాలని రద్దు చేయాలని గోదావరి వరద ముంపు గ్రామా లను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఇరవైండి నుండి బూర్గంపాడు వరకి కరకట్ట నిర్మించాలని సాగు పోడు భూములకు రైతులకు పట్టాలు ఇవ్వాలని




ఐటీసీ డిఎస్పీ డీలో స్థానికులకు ఉద్యోగం ఇవ్వాలని స్థానిక సమస్యల్ని వెంటనే పరిష్కారం దిశగా ప్రభుత్వం చేపట్టాలని ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని రైతులకు మండలంలో ఉన్న విద్య వైద్యం ప్రజా పాలన సమస్యలు పైన పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేయడానికి ప్రతినిధులు అందరూ ఆమోదించటం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాండవుల రామనాథం, రాయల వెంకటేశ్వర్లు, పాపినేని సరోజన, ఎస్.కె అబీదా, భయ్యా రాము, కనకం వెంకటేష్ , గుంటుక కృష్ణ, దామోదర్ రెడ్డి, కందుకూరి నాగేశ్వరావు ,బండారు రాకేష్, తదితరులు పాల్గొన్నారు

## బిజెపి జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ



హుజురాబాద్ నవంబర్ 23 (తెలంగాణ పత్రిక) మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో బీజేపీ/ఎన్డీఏ ఘన విజయం సాధించిన సందర్భంగా బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్ మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయాన్ని ఇచ్చిన మహారాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మన తెలంగాణా ముఖ్యమంత్రి సిఎం రేవంత్ రెడ్డి తిరిగి ప్రచారం చేసిన అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలవడం జరిగింది కాంగ్రెస్ 420 హామీలు ఎవరు నమ్మలేదు కాంగ్రెస్ కు బుద్ధి చెప్పి బీజేపీ /ఎన్డీఏ కి పట్టం కట్టారు రానున్న రోజుల్లో తెలంగాణలో బారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఇప్పటికే కాంగ్రెస్ పార్టీనీ నమ్మే స్థితిలో తెలంగాణ ప్రజలు లేరని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్ ,కోరే రవీందర్ ,పల్లపు రవి ,కైలాష్ కోటి గణేష్, కొలకాని రాజు, మోతే స్వామి, ఇటికాల స్వరూప ,తూడి రవిచంద్ర రెడ్డి, మోడెం రాజు, రావుల శ్రీనివాస్ ,గిరవేణి విజేందర్, బూరుగుపల్లి రామ్, రాచపల్లి ప్రశాంత్ ,గర్రెపల్లి నిరుపా రాణి, శివర్తి అఖిల్ ,పొన్నగంటి రవికుమార్ ,పుల్లూరి ప్రశాంత్, ఉడుగుల మహేందర్, అప్పల రవీందర్ ,వేముల జగన్, శ్రీవర్తి ప్రవీణ్ ,కేశ స్వరూప ,ముకుంద సుధాకర్ ,విజిగిరి రవీందర్, కొండపర్తి ప్రవీణ్ ,కన్నెబోయిన బద్రి, మంతిని అశోక్ ,మాదాడి సమిరెడ్డి, ఆవంచ వెంకటేష్ , యాంసాని సమ్మయ్య, వీణవంక శివ, బొజ్జ శరత్ ,రాంపల్లి రజిత, పుట్ట తిరుమల, చింతల శోభ, పుట్ట రాణి, నేదురి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు....

# మోడల్ స్కూల్ ని తనిఖీ చేసిన కలెక్టర్



ఇబ్రహీంపట్నం నవంబర్ 23 (తెలంగాణ పత్రిక):-రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని బొంగులూరు మోడల్ స్కూల్ లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు.తనిఖీల్లో తాగునీటి సమస్య ఉందని విద్యార్థులు కలెక్టర్ కి ఫిర్యాదు చేసారు.ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యతోనే బంగారు భవిష్యత్తు ఉందని,అందుచేత ప్రతి ఒక్క విద్యార్థి విద్యను సమృద్ధిగా చదువుకుని బంగారు భవిష్యత్తు సంపాదించుకోవాలని తెలిపారు.హాస్టల్ వసతులు ఎలాంటి సమస్యలు ఉన్న,విద్యపరంగా ఎలాంటి సమస్యలు ఉన్న తక్షణమే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ విద్యార్థుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఇబ్రహీంపట్నం ఆర్ డి ఓ అనంత రెడ్డి తదితర అధికారులు ఉన్నారు.

## మేట్ పల్లి :తెలంగాణ పత్రికను ఆవిష్కరించిన డిఎస్ పి అడ్లూరి రాములు



. కోరుట్ల తెలంగాణ పత్రిక నవంబరు 23. మేట్ పల్లి పట్టణంలోని స్థానిక డిఎస్ పి ఆఫీసు లో డిఎస్ పి , అడ్లూరి రాములు ఆధ్వర్యంలో తెలంగాణ పత్రికను ఆవిష్కరించారు.డిఎస్ పి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా, వార్తాపత్రికలు పనిచేయాలని అన్నారు. నిజాన్ని నిర్భయంగా రాయాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల తెలంగాణ పత్రిక ఆర్ సి రిపోర్టర్ గుండేటి లక్ష్మీరాజం, మరియు ఐ, జె యూ( అనుబంధం) పాత్రికేయులు, అల్లే రాము, బట్టు హరికృష్ణ, వన తడుపుల నాగరాజు, మెట్రో నరేష్,బాలే అజయ్, ప్రేమ్ కుమార్, నవీన్, రమేష్, రాజ్ పాల్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగచైతన్య పుట్టినరోజు వేడుకలు



తెలంగాణ పత్రిక సూర్యాపేట నవంబర్ 23: జిల్లా కేంద్రంలో నవ్య థియేటర్లో అక్కినేని వంశ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జలగం కరుణాకర్ ఆధ్వర్యంలో అక్కినేని వారసుడు నాగచైతన్య 39వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జలగం కరుణాకర్ మాట్లాడుతూ అక్కినేని కుటుంబం సమాజంలో పలు సామాజిక కార్యక్రమాలు చేస్తూ, ప్రజలకు సేవ చేయడమే కాకుండా, సినీ పరిశ్రమలో అగ్ర హీరోలుగా వెలుగుతున్నారని అన్నారు. అక్కినేని వంశానికి వారసుడైన నాగచైతన్య వచ్చే సంవత్సరం ఫిబ్రవరిలో విడుదల య్యే బ్లాక్ బస్టర్ మూవీ అందరిని నచ్చేలా మెచ్చెల చేస్తూ టాలీవుడ్ లో చరిత్రను తిరగరాస్తుందని అభిమానులు వ్యక్తం చేస్తున్నారు. అనంతరం కేక్ కట్ చేసి నవ్య థియేటర్లో ప్రేక్షకులకు స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో అక్కినేని నాగార్జున ఫ్యాన్స్ సీనియర్ అభిమాని పప్పుల శ్రీనివాస్, టౌన్ ప్రెసిడెంట్ బాలేంల క్రాంతి,వైస్ ప్రెసిడెంట్ జంజిరాల గోపి,నాగచైతన్య సూర్యాపేట టౌన్ అధ్యక్షులు శివమణి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మహారాష్ట్ర లో గెలిచిన సందర్బంగా బోయినిపల్లిలో ఘనంగా సంబరాలు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 23)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మొన్న జరిగిన మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలలో ఈరోజు విజయం సాధించిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో టాపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఆశయం సబ్ క సాత్, సబ్ క వికాస్, సబ్ క విశ్వాస్ అనే నానుడి నిజం చేస్తూ మహారాష్ట్ర ప్రజలు బిజెపిని భారీ మెజారిటీ తో గెలిపించిన సందర్భంగా మహారాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గ కో కన్వీనర్ ఉదారి నరసింహ చారి, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ఎడపల్లి పరశురాం, బూత్ అధ్యక్షుడు బోగోజి గంగాధర్ చారి, గంగి పెల్లి స్వామి కుమార్ ,కళ్యాణం అనిల్ ,రాజూరి కిరణ్ ,బూరుగుపల్లి శ్రీనివాసచారి ,బోగోజి బ్రహ్మ ప్రసాద్ ,తుమ్మనపల్లి కిరణ్, సావనపెల్లి అనిల్ ,ఓటరికారి లక్ష్మీరాజం ,పెగ్గర్ల లచ్చయ్య నాయకులు పాల్గొన్నారు



# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

### పిపిసి సెంటర్ లోనే ధాన్యం విక్రయించాలి జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్



భీమారం నవంబర్ 23 (తెలంగాణ పత్రిక ): రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వమే కొను గోలు చేస్తుందని, పిసిసి సెంటర్ లో మాత్రమే రైతులు ధాన్యం విక్ర యించాలని జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ అన్నారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలో పలు గ్రామాలలోని పిసిసి సెంటర్ లను సందర్శించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కోత చేసే సమయంలో సన్నవడ్లకు వరి కోత యంత్రం ఆర్పిఎం 18 మిం చకుండా, అలాగే దోడ్డువడ్లకు ఆర్పి యం 18 కన్న ఎక్కువ ఉండే విధంగా చూసి వరి కోతలు కోయాలని, కోసిన వరి ధాన్యం రైతులు తమ పొలాలలో ఆరబెట్టుకుని తేమశాతం 17 శాతం కన్నా తక్కువ లేకుం డా చూసుకొని తాలు, రాళ్లు మట్టి, పొట్టు, దుమ్ము ధూళిని శుద్ధి చేసుకుని కొనుగోలు కేంద్రానికి తీసు కురావాలి. సన్నారకం వడ్లకు 2300, 500 బోనస్ తో కలిపి 2820/-ధర చెల్లిస్తాం తక్కువ ధరకు రైతులు ధాన్యాన్ని అమ్ముకోవద్దని దళారు లను నమ్మి మోసపోవద్దని రైతులకు ఆయన సూచించారు. రైతులు ధాన్యం అమ్ముకునే సమయంలో ఇబ్బందులు తలెత్తితే కంట్రోల్ రూమ్ నెంబర్ 6303928682 సంప్రదించాలని వారు కోరారు.

## మహిళలకు బాలింతలకు గర్భిణీలకు అవగాహన



హుజురాబాద్ నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)వీణవంక మండలం అంకుష్పల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్లో మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళ సాధికారిక కేంద్రం వారు మహిళలకు బాలింతలకు గర్భిణీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్ర మంలో భాగంగా సూపర్వైజర్ శ్యామలాదేవి మాట్లాడుతూ బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరం, బాల్యవివాహాలు ప్రోత్సహించిన వారికి చట్ట చట్టపరమైన శిక్షలు ఉంటాయి అని తెలియజేశారు. అలాగే గర్భిణీలకు బాలింతలకు పోషకాహారం ప్రాముఖ్యత గురించి వివరించారు. తెలియజే శారు. మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ శైలజ, కవిత మాట్లాడుతూ బాలికల పట్ల వివక్షత చూపరాదని, లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని, అబార్షన్ చేయించుకోవాలని ఒత్తిడి తీస్తే 1098 నెంబర్ కి కాల్ చేయాలని తెలియజేశారు. డి.హెచ్.ఈ.డబ్ల్యు సేవలు, బాల్య వివాహ నిషేధ చట్టం, గృహహింస చట్టం, వరకట్న నిషేధ చట్టం, సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలని, మహిళలు ఆపద సమయంలో ఉమెన్ హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్లైన్ 1098, వృద్ధుల హెల్ప్ లైన్ 14567, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930, ఉపయోగించుకోవాలని తెలిపారు అదే విధంగా మహిళలు ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని ముందుకు వెళ్లాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

# టియుఎఫ్ పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

### ుజిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ అద్వకేట్



నర్సంపేట నవంబర్ 23( తెలంగాణ పత్రిక ప్రతినిధి) తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు 27-28 తేదీలలో కరీంనగర్ నుండి వేములవాడ పాదయాత్ర పోస్టర్ ను నెక్కొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్, ఆధ్వర్యంలో విడుదల చేశారు. అనంతరం అం బేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రజనీకాంత్ మాట్లాడుతూ 27,28 వ తేదీల్లో జరిగే పాదయాత్రకు తెలంగాణ మలిదశ ఉద్యమకా రులందరూ తప్పక హాజరు కావాలని కోరారు. మండల అధ్యక్షుడు కొత్త సంపత్ రెడ్డి మాట్లాడుతూ .. జార్కండ్ తరహాలో ఉద్యమకా రులకు 25 వేల రూపాయల పెన్షన్ 250 గజాల ఇంటి స్థలాన్ని ఎలక్షన్ల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రతి ఒక్క ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండదం డగా ఉండా లని కోరారు. అనంతరం నెక్కొండకు చెందిన ఉద్యమకారురాలు మహ్మద్ అమీనాభి,పక్షవాతం తో బాధపడుతున్న విషయం స్థానిక ఉద్యమకారుల ద్వారా తెలుసుకొని పరమర్శించడం జరిగింది. ఈకార్యక్ర మంలో ఉద్యమకారు లు కవులు కళాకారుల రాష్ట్ర కొకన్వీనర్ శ్రీనివాస్, జిల్లా మీడియా అధికార ప్రతినిధి నర్మెట యాదగిరి, జిల్లా కార్యదర్శి అల్లి యాదగిరి,జిల్లా కార్యదర్శి కత్తుల సదానందం, జిల్లా కార్యదర్శి భాగ్యలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు శాడా సరితా రెడ్డి , నర్సంపేట డివిజన్ అధికార ప్రతినిధి బొడ్డుపల్లి అజయ్ కుమార్ ,నెక్కొండ మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి , మండల అధ్యక్షురాలు శాడా అనిత రెడ్డి , ఉపాధ్య క్షురాలు అల్లి ఉమాదేవి, రమ్యసుధ, శోభ,విజయ, ఉపాధ్యక్షులు యకయ్య , మెం డ నర్సయ్య, కోరుకొండ యకయ్య , మంచాల సురేష్ కోమల్ రెడ్డి, నర్సింహ,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నికైన బరిగెల భూపేష్ నుఅభినందించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 23 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శిగా మరియు పిఆర్ఓ (పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్) గా ఇండియన్ స్టైల్ రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బరిగెల భూపేష్ కుమార్ ఎన్నికైన సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి, కొత్తగూడెం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్.కె సాబీర్ పాషా అభినందించారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ భూపేష్ సిపిఐ యువజన సంఘం లో చురుకైన పాత్ర పోషిస్తూ, పార్టీ అభివృద్ధి తో పాటు క్రీడాకారుడిగా క్రీడాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని అదేవిధంగా జర్నలిస్టుగా ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారిది గా సామాజిక కార్యకర్తగా జిల్లాలో చురుకైన పాత్ర పోషిస్తున్నారని భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు వంగ వెంకట్, ఎస్వీ. రమణమూర్తి, జి. వీరస్వామి, వి మల్లికార్జున రావు, ఎస్.కె హుమాయున్, మధు కృష్ణ, సిపిఐ జిల్లా నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు,బరిగెల సంపూర్ణ, కరిష రత్నకుమారి,ఎస్.కె ఫయుం దాదా, ఖయ్యూం, గుత్తుల శ్రీనివాస్, బి హరీష్ కుమార్,జలీల్, జహీర్, పద్మలత, జునీద్ తదితరులు భూపేష్ కు అభినందనలు తెలిపారు.

## బెల్లంపల్లి హెడ్ క్వార్టర్ లో 'మాబ్ ఆపరేషన్' మాక్ డ్రిల్ ప్రాక్టిస్ శాంతిభద్రతలను పరిరక్షించటమే మాబ్ ఆపరేషన్ డ్రిల్ ముఖ్య లక్ష్యం.




బెల్లంపల్లి, నవంబర్ 23 (తెలంగాణ పత్రిక):అక్రమంగా గుమ్మిగుడిన జన సమూహాలను కంట్రోల్ చేయుటకు, అవాంఛనీయ సంఘటనలు పోలీసుల దృష్టికి వచ్చినప్పుడు, (144) 163 బి ఎన్ ఎస్ ఎస్. సెక్షన్ అమల్లో ఉన్న సందర్భంలో ప్రజల శాంతి భద్రతల నేపథ్యంలో పోలీసులు ఏ విధంగా స్పందించాలి, అక్రమ జన సమూహాలను ఏ విధంగా చెదరగొట్టాలి అనే వ్యూహంలో భాగంగా రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్. ఐజి ఆదేశాల మేరకు రామగుండము పోలీస్ కమీషనరేట్ పరేడ్ గ్రౌండ్ లో బెల్లంపల్లి ఆర్ఐ అడ్మిన్ వామన మూర్తి ఆధ్వర్యంలో బెల్లంపల్లి, మంచిర్యాల, జైపూర్ సబ్ డివిజన్ సివిల్, ఎఆర్ పోలీసులకు మాబ్ ఆపరేషన్-మాక్ డ్రిల్ ప్రాక్టీస్ నిర్వహించారు. ప్రజల, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తూ విధ్వంసానికి పాల్పడుతున్న సందర్భాల్లో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ, జన సమూహాలను నియంత్రించి శాంతిభద్రతలను ఎలా నియంత్రించాలన్న వాటిపై మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ప్రాక్టీస్ ముఖ్య ఉద్దేశాన్ని సిబ్బందికి సీఐ లు, ఆర్ఐ వివరించారు. మాబ్ ఆపరేషన్ డ్రిల్ లో ఓ వైపు ప్లకార్డులు చేతపట్టిన ఆందోళనకారులు, అల్లరి మూకలు మరోవైపు వారిని ఎదుర్కొనేందుకు సిద్ధమైన పోలీసులు జన సమూహాలను కంట్రోల్ చేసేందుకు మొదటగా హెచ్చరికలు వినకపోతే మెజిస్ట్రేట్ అనుమతి, ఉన్నతాధికారుల అనుమతితో భాష్పవాయువు ప్రయోగించడం, ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్ వారిపై ప్రయోగించడం, ఉద్రిక్త పరిస్థితుల్లో తనను తాను రక్షించుకుంటూ లాఠీ ఛార్జీ చేపట్టడం, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్ చేయడం అప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోతే ఫైరింగ్ చేయడం వంటివి ఆర్ఐ, సీఐలు అర్మడ్ సిబ్బంది డెమో ప్రదర్శన చేపించి తరువాత బెల్లంపల్లి , మంచిర్యాల, జైపూర్ సబ్ డివిజన్ సివిల్ సిబ్బందితో ప్రాక్టిస్ చేపించడం జరిగింది. మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతలకు విఘాతం కలిగినప్పుడు, ఘర్షణలు తలెత్తినప్పుడు శాంతిభద్రతలను పరిరక్షించడానికి పోలీస్ శాఖ ఎలా వ్యవహరిస్తుంది? ఘర్షణలకు పాల్పడిన వారిపై ఏవిధంగా చర్యలు తీసుకుంటారు? అనే దాని గురించి అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల టౌన్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, చెన్నూర్ టౌన్ ఇన్స్పెక్టర్ రవీందర్,ఆర్ఐ లు వామన మూర్తి మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్ సబ్ డివిజన్ ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు ప్రవీణ్, సరిత, ఏ ఆర్, సివిల్ సిబ్బంది 200 మంది తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ అమలు జరిగే వరకు పోరాడుతాం...

### వల్లంపట్ల ప్రవీణ్ మాదిగ



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ నవంబర్ 23:నల్గొండ జిల్లా కేంద్రంలో జరగబోయే మాదిగల ఆత్మీయ సమ్మేళనంకు మాదిగలంత రాజకీయాలకు అతీతంగా ఆత్మీయ సమ్మేళనకు బయలుదేరిన ఆమనగల్లు దళిత శ్రేణులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎస్సీ వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ వెంటనే అమలు చేయాలని వర్గీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న కుట్రలను తిప్పుకొట్టటానికి మాదిగలంతా ఐక్యంగా పార్టీలకతీతంగా రిజర్వేషన్ అమలు అయ్యేవరకు వరకు పోరాడుతాం అన్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న మాదిగల ఆత్మీయ సమ్మేళనం ద్వారా జాతి ఐక్యతను చాటేందుకు వేములపల్లి మండలంలోని అన్ని గ్రామాల నుండి ప్రజా ప్రతినిధులు, మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు, జాతి బిడ్డలందరు భారీగా బయలుదేరారు.ఈ కార్యక్రమంలో మేరుగు యాపేత్ ఎర్కచర్ల ప్రేమ్ సాగర్ మెరుగు అనిల్ ఆవిరేండ్ల సతీష్ ఎర్కచర్ల కరుణాకర్ తిరుమలేశ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల27నసాయంత్రం నారాయణఖేడ్ నుండి అరుణాచలం కు సూపర్ లగ్జరీ బస్సులు. నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేష్



రేగోడు (తెలంగాణ పత్రిక) నవంబర్ 23. ఈనెల 27న బుధవారం సా యంత్రం నారాయణఖేడ్ డిపో నుండి అరుణాచలం గిరి ప్రదక్ష నకు స్పెషల్ సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరుతుందని నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేశం అన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ బస్సు వేలూరు గోల్డెన్ టెంపుల్ కాణిపాకం సిద్ధి వినాయక గణపతి అలంపురం జోగులాంబ తల్లి శక్తిపీఠం దర్శనం చేసుకోవచ్చున్నారు, సూపర్ స్పెషల్ లగ్జరీ బస్సు బుకింగ్ కోసం పిఆర్ఓ పాండు 9441071134, డిపో మేనేజర్ మల్లేశం 9959223170, బుకింగ్ ఇన్చార్జి 96766677 03, నెంబర్ కు సాంప్రదించాలన్నారు, రాను పోను ?4, 500 చార్జి ఉంటుందన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పుట్టల ఆశీర్వాదం మృతి

### కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ళ వెంకటేశ్వర్లు



తెలంగాణ పత్రిక,వేములపల్లి నవంబర్ 23:వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ ఎంపీపీ సలహాదారుడు పుట్టల కృపయ్య తండ్రి పుట్టల ఆశీర్వాదం శుక్రవారం రాత్రి 10 గంటలకు మృతి చెందాడు.అమనగల్లు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ తాళ్ళ వెంకటేశ్వర్లు మృతునికి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆయన తెలిపారు.ఆమనగల్లు మాజీ సర్పంచ్ వల్లంపట్ల ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్కచర్ల ప్రేమ్ సాగర్ మెరుగు అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

# శ్రీ సత్యసాయి బాబా జయంతి వేడుకలు..

హుజురాబాద్ నవంబర్ 23 (తెలంగాణ పత్రిక) భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో జమ్మికుంట లోని సాయి మందిరంలో సత్యసాయిబాబా 99వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఓంకారం సుప్రభాతం,నగర సంకీర్తన,అభిషేకం,నారాయణ సేవ , భజన ,పతాకావిష్కరణ పలు కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.తదనంతరం 150 మంది మున్సిపల్ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు.సాయంకాలం సంగీత విభావరి,భజన,కూచిపూడి నృత్యాలు,హారతి ప్రసాద వితరణ చేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట సత్య సాయి సేవ సమితి కన్వీనర్ గన్ను సతీష్, స్వామి దూతగా డాక్టర్ ముక్క మౌనిక, పారిజాతం, డాక్టర్ సావిత్రి, గన్ను శోభారాణి, గన్ను విశాలక్ష్మి,ఉపేందర్, విశ్వనాధం,సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## చౌరస్తాలో బిజెపి శ్రేణుల సంబరాలు



పాలకుర్తి,నవంబర్ 23 (తెలంగాణ పత్రిక):మహారాష్ట్రలో బీజేపీ గెలుపొందిన సందర్భంగా పాలకుర్తి మండలంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబురాలు చేసుకున్న బీజేపీ శ్రేణులు.. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చౌడ రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్,అధికార ప్రతినిధి ప్రజల నిరంజన్ మండల అధ్యక్షులు దుంపల సంపత్. జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రామారావు,జిల్లా సీనియర్ నాయకులు,భాగాల నవీన్ రెడ్డి. మండల ప్రధాన కార్యదర్శిలు మారం రవి పెనుగొండ సోమేశ్వర్,గోనే అమరేందర్. పబ్బ సంతోష్ ఎఫ్ ఎస్ సి ఏ డైరెక్టర్ ఈర్ల రాజు,లకావత్ రవి,పిట్టల సైదులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గంప రాజేశ్వర్ గౌడ్ ను పరమర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట నవంబర్ 23( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు %డ% జిల్లా గ్రంథాలయ మాజీ డైరెక్టర్ గంప రాజేశ్వర్ గౌడ్ కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా ఈరోజు వారి స్వగృహానికి వెళ్లి పరమర్శించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి . వారి వెంట పట్టణ అధ్యక్షులు నాగేలి వెంకటనారాయణ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి వేణుముద్దుల శ్రీధర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,దేవోజు సదానందం,శివరాత్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్లలో దళారుల అక్రమ దోపిడీని అరికట్టాలి

- రైతు పండించిన పంట కు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలి
- రైతును మోసం చేస్తున్న దాలారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి
- అకాలవర్షాలకు తడిసిన పత్తి, వరి, మొక్కజొన్నలు,

ఇతరపంటలన్నిటిని ప్రభుత్వమే యం అర్ పి ధరకే కొనుగోలు చెయ్యాలి లేనియెడల రైతులను ఐక్యం చెసి వారి సమస్యల పరిస్కారం కై ఉద్యమిస్తాం. పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, కల్పనల డిమాండ్,




చర్ల తెలంగాణ పత్రిక నవంబర్ 23,(భద్రాచలం నియోజక వర్గం ప్రతినిధి) కేంద్రంలోని కామ్రేడ్ డీవీకే భవన్లో శనివారం సి పి ఐ యం ఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ చర్ల మండల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి ముద్ద బిక్షం మరో జిల్లా నాయకురాలు కల్పన లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు పండించిన పంటలన్నిటికీ న్యాయమైన కనీస మద్దతు ధరలు నిర్ణయించాలని ప్రభుత్వమే విస్తృతంగా కొనుగోలు చేయాలని రైతుల ఇతర సమస్యలను కూడా పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం ఖరీఫ్ పంటలన్నిటికీ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం సమగ్ర ఖర్చుల ప్రతిపాదికన కనీస మద్దతు ధరలు నిర్ణయించి ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు విస్తృతంగా ఏర్పాటు చేసి అన్ని జిల్లాలలో వేగవంతం చేయాలని వారు అన్నారు.వ్యవసాయ మార్కెట్లలో దళారుల అక్రమ దోపిడీని అరికట్టాలని వారు కోరారు. తేమ పేరుతో పంట ధరలు తగ్గించరాదని అకాల వర్షాలకు తడిసిన పత్తి వరి మిర్చి మొక్కజొన్నలు ప్రభుత్వం ఎంఎస్పి ధరలకే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. పంట ఉత్పత్తులు అకాల వర్షాలకు తడవకుండా తార్పాలెన్ లను ప్రభుత్వమే సరఫరా చేయాలని అన్నారు.ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీని చేయాలని రైతు భరోసా ఖరీఫ్ రబీ కలిపి 15 వేల



రూపాయలు రైతు ఖాతాలో వెయ్యాలని దొడ్డు సన్న ధాన్యాలతో పాటు అన్ని పంటలకు 500 బోనస్ చెల్లించాలని పసుపు, మిర్చి, చెరుకుకు, ఎంఎస్పీ ధరలు ప్రకటించాలని అన్నారు. 58 సంవత్సరాలు నిండిన రైతుకు నెలకు పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు బీమా పంటల బీమాకు ప్రీమియం ప్రభుత్వమే చెల్లించి అమలు చేయాలని ధరణి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. లేని ఎడల ఉద్యమం తప్పదని హెచ్చరించారు.ఈ సమస్యలన్నీటి పరిష్కారం కై రైతు సంగం ఆధ్వర్యంలో మండలాల్లో, డివిజన్లో, జిల్లా కేంద్రాలలో, కార్యక్రమాలు కొనసాగడం జరుగుతుందని వారు తెలిపారు.అందులో భాగంగానే అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం చర్ల మండల నాయకులు కొండా కౌశిక్ ఆధ్వర్యంలో రైతుల సమస్యలను పరిష్కరించాలని శనివారం చర్ల స్థానిక ఎమ్మార్వో గారికి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు సిమిడి సుజాత, సాయన్న, చుక్కన్నా, మండల నాయకులు పూజారి సామ్రాజ్యం, మెహముద, నరసింహ, చెన్నం మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్ష పార్టీలు - గజ్వేల్ ప్రజలను మోసం చేసిన కేసీఆర్

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 23, (తెలంగాణ పత్రిక):ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకోవడం కోసం సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజాపాలన కొనసాగిస్తూ ప్రజల ఆదరణ పొందుతుంటే, ప్రతిపక్షాలు చూసి ఓరువలేక రోజుకో డ్రామా అవతారాలను లేవనెత్తుతూ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని ప్రయత్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగం రమేష్ గౌడ్, ఊడెం శ్రీనివాస్ రెడ్డి, జాకీర్ లు అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో శనివారం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజా సంక్షేమ కోసం పాటుపడుతున్న ప్రజా పార్టీ అని, గత ప్రభుత్వం కేవలం కమిషన్ల పనులు మాత్రమే చేసి ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోలేదని, గజ్వేల్ పట్టణంలో గత పదేండుద్లుగా బస్టాండ్ లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని కోట్ల రూపాయలతో పట్టణ శివారులో బస్టాండ్ నిర్మాణం వల్ల నిరూపయోగంగా మారిందని, సమీకృత మార్కెట్ చుట్టూ చిరు వ్యాపారాలు చేస్తూ జీవనం పొందుతుంటే దుకాణాలను ఎత్తేసి వారి పొట్టగొట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి గీతారెడ్డి నిరుపేద పట్టణ ప్రజలకు 1200 మందికి ఇండ్ల పట్టాలు మంజూరు చేస్తే కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక పట్టాలు లాక్కున్నారని అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ గజ్వేల్ పట్టణానికి మొదటిసారి




వచ్చినప్పుడు ఐదువేల ఇండ్లు కట్టిస్తామని చెప్పి మాట తప్పారన్నారు. గజ్వేల్– ప్రజ్ఞాపూర్, ఇందిరాపార్క్, కోట మైసమ్మ రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇవ్వకుండా మోసం చేయలేదా.!? అని వారు ప్రశ్నించారు. కేసీఆర్ మాయ మాటలు నమ్మి ఓట్లేసి మరోసారి అవకాశం ఇస్తే ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గానికి ఒకసారి కూడా రాకుండా కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమిత అయ్యారని, ఇప్పటికైనా నియోజకవర్గ ప్రజల సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించి సమస్యలు తీర్చాలని వారు డిమాండ్ చేశారు.

# రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా రివార్డులను అందుకున్న జిల్లా అధికారులు

### గంజాయి అక్రమ రవాణా కేసుల్లో నేరస్తులకు శిక్ష పడేవిధంగా కృషి చేసిన అధికారులను ప్రశంసించిన రాష్ట్ర డీజిపి డా. జితేందర్ ఐపిఎస్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 23 (తెలంగాణ పత్రిక) భద్రాచలం పోలీస్ స్టేషన్లో గంజాయి అక్రమ రవాణా కేసుల్లోని నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన సీఐ నాగరాజు రెడ్డి,ఎస్సై శ్రీకాంత్ మరియు కోర్టు డ్యూటీ ఆఫీసర్ సుధీర్ లకు రాష్ట్ర డీజిపి డా.జితేందర్ ఐపిఎస్ తమ కార్యాలయంలో రివార్డులను అందజేశారు. ఈ సందర్భంగా డిజిపి చేతుల మీదుగా అరువార్డులను అందుకున్న అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించారు.2023 సంవత్సరంలో ప్రభుత్వం నిషేధిత గంజాయిని అక్ర మంగా రవాణా చేస్తూ పట్టుబడిన నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేవిధంగా కృషి చేసిన అప్పటి ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి,ఎస్సై శ్రీకాంత్ మరియు కోర్టు డ్యూటీ ఆఫీసర్ సుదీర్ లు డీజీపీ కార్యాలయంలో రివార్డులను అందుకున్నారు. సి ఆర్ నెం.169/2023, భద్రాచలం పి ఎస్ లో 480 కిలోల నిషేధిత గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు ముద్దాయిలకు పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు ఒక్కొక్కరికి లక్ష రూపాయల జరిమానా మరియు సి ఆర్ నెం.198/2023, భద్రాచలం పి ఎస్ లో 484 కిలోల నిషేధిత గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు ముద్దాయిలకు 12 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు జరిమానా పడేవిధంగా కోర్టు వారికి సాక్షాధారాలను సమర్పించి సమర్థవంతంగా పనిచేసినందుకు గాను వీరి ప్రతిభను గుర్తించిరివార్డులను అందజేయడం జరిగింది. వీరి ముగ్గురితో పాటు నేరస్తులకు శిక్ష పడేవిధంగా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ గారిని కూడా జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు

# సెక్రటరీ సార్ మా ఇంగ్లీష్ సతీష్ సార్‌ను మళ్లీ నియమించాలి

తుంగతుర్తి : నవంబర్ 23. ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి: తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి షేక్ జానీ. తుంగతుర్తి మండల కేంద్రంలోని మేము, టీజీఆర్జేసీ తుంగతుర్తి కాలేజీ విద్యార్థులం, మీ దృష్టికి మా ఇంగ్లీష్ సబ్జెక్టు విషయం తీసుకురావాలనుకుంటున్నాం. సతీష్ సార్ మా పీజీటీ ఇంగ్లీష్ ఫ్యాకల్టీగా లేకపోవడంతో, మేము చాలా కష్టాలు పడుతున్నాం. సార్ పని చేసిన టైంలో, ఆయన అంకితభావంతో మాకు పాఠాలు చెప్పారు. మాకు ఎక్కడ అర్థం కాలేదో, అక్కడ ఓపికతో అర్థం చేసుకునేలా మమ్మల్ని గైడ్ చేశారు. ఆయన టీచింగ్ వల్లనే మా బ్యాచ్‌తో పాటు అంతకుముందు బ్యాచ్‌లూ ఇంగ్లీష్‌లో 100% రిజల్ట్స్ సాధించగలిగాయి. ఆయన బోధన పద్ధతులు బాగా ఈజీగా, సబ్జెక్టు అర్థం చేసుకునేలాగా ఉన్నాయి. ఇంగ్లీష్ లాంగ్వేజ్ అండ్ గ్రామర్‌లో కూడా చాలా క్లియర్‌గా చెప్పారు. తుంగతుర్తి లాంటి రిమోట్ ఏరియా లో ఎవ్వరు అంతగా సబ్జెక్ట్ అర్థం అయ్యేలాగా బోధించరు. సతీష్ సార్ మళ్లీ మా ఫ్యాకల్టీగా లేకపోతే, మా ఇంగ్లీష్ సబ్జెక్ట్ పర్ఫార్మెన్స్ పడిపోతుందని మా టెన్షన్. మార్కులు తక్కువ రావడం లేదా ఫెయిలవ్వడం వరకూ దారితీస్తుందని భయపడుతున్నాం. సార్ మాకు ఎప్పుడూ అండగా ఉండేవారు. ఇబ్బందులొస్తే మాతో మాట్లాడేవారు. ఆయన మా పర్సనల్ ఎదుగుదలకు కూడా ఎంతో సహాయపడ్డారు. మా సార్ మీద నెగటివ్ ఫీడ్‌బ్యాక్ లేదా పుకార్లు వచ్చాయనే విషయం మాకు చాలా బాధేసింది. కానీ, మా దృష్టిలో, ఆయన ఎప్పుడూ మంచి వారు. ఆయన పైన విద్యార్థుల ఫిర్యాదులు లేవు. కొందరు సిబ్బంది, కొంతమంది విద్యార్థులను ప్రభావితం చేసి ఆయన పేరు చెడగొట్టే ప్రయత్నం చేశారు. కాబట్టి, సార్, దయచేసి



మా మనవిని వినండి. సతీష్ సార్ మళ్లీ మా పీజీటీ ఇంగ్లీష్ ఫ్యాకల్టీగా ఉంటే, మాకు మళ్లీ అదే స్ట్రాంగ్ సపోర్ట్ దొరుకుతుంది. ఆయన బోధన మాకు ఎంతగానో ఉపయోగపడుతుంది. మా సబ్జెక్టు మీద నమ్మకం పెంచుకుంటాం. మీ సమయానికి, మీ మెరసీకి కృతజ్ఞతలు.

**తమ విధేయులు, విద్యార్థులు**
**టీజీఆర్జెసి తుంగతుర్తి**

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 23..రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ఎస్సై ఎల్ శ్రీకాంత్ పత్రిక పట్టణం ద్వారా తెలియజేస్తూ గంభీరావుపేట మండలంలోని రాజరాజేశ్వరరావు కాలనీకి చెందిన చల్ల రమేష్ తండ్రి రాజయ్య వయసు 33 సంవత్సరాలు శుక్రవారం రోజున రాత్రి 10 గంటల సమయంలో పొలం దగ్గరికి వెళ్లి వస్తానని చెప్పి చెప్పి ఇంటి నుండి తన బైక్ పై వెళ్లినాడు పొలం నుండి రాత్రి దాదాపు 11 గంటల సమయంలో ఇంటికి వస్తుండగా అదే గ్రామంలోని దుర్గమ్మ గుడి వద్దకు రాగానే ఎదురుగా సిరిసిల్ల వైపు నుండి బిక్కునూరు గ్రామానికి చెందిన సందీప్ అతడు తన బైకును %దీచీశీ ం15జుజు%2807 దానిని అతివేగంగా అజాగ్రత్తగా నడిపి జిల్లా రమేష్ కు టక్కరి ఇవ్వగా చల్ల రమేష్ కు తనకు గాయమై అక్కడికక్కడే చనిపోయినాడు అని మృతుని భార్య చెల్ల రజిత దరఖాస్తుపై కేసు నమోదు



చేసి విచారణ చేపట్టడం జరిగింది అని ఎస్సై పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు

# కేటీర్ యొక్క స్వాగత కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



తుంగతుర్తి : నవంబర్ 23. ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి: తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి షేక్ జానీ. తాటికొండ సీతయ్య ఎక్స్ ఎంపీపీ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు 25.11.24 తేదీ సోమవారం అర్వపల్లి మండల కేంద్రం లో.గౌ.శ్రీ. గాదరి కిశోర్ అన్న ఎక్స్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జరిగే కేటీర్ కీ స్వాగత కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. శనివారం తుంగతుర్తి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్వంత నియోజకవర్గం లోని లగుచర్ల తండాలో గిరిజనులపై జరిగిన దాడులు. అక్రమ అరెస్ట్ లకు ని రసనగా సంఘీభావాన్ని తెలియ చేస్తూ మహబూబాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాధర్నా. కార్యక్రమానికి మన నియోజకవర్గం మీదుగా కేటీర్ వెళ్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన స్వాగ త కార్యక్రమం లో పాల్గొనాలని వారితో పాటు మన ప్రియతమ నేత మాజీ మంత్రి వర్యులు సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ అన్న. మాజీ జెడ్పి చైర్మన్ శ్రీమతి గుజ్జ దీపిక, యుగంధర్ రావు. జిల్లా పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ పాల్గొంటారు. తప్పక గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు. మండల పార్టీ ముఖ్య నాయకులు సమయానికి హాజరు కాగలరు.ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్.. తునికి సాయిలు గౌడ్.. ఉప్పుల నాగమల్లు.గోపగాని శ్రీను.గోపగానివెంకన్న. పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం..



మెదక్ జిల్లా వెల్దుర్తి నవంబర్ 23 తెలంగాణ పత్రిక:యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పెంపొందుతుందని, ప్రతి ఒక్కరూ తన జీవన శైలిలో యోగాను భాగస్వామ్యం చేసుకోవాలని శ్రీకృష్ణ అష్టంగ యోగ గురూజీ జగిత్యాలకు చెందిన శ్రీకోటి కలింగరాజు అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గత ఆరు రోజుల నుండి సుమారు 40 మందికి ప్రతిరోజు ఉదయం 5 గంటల నుండి యోగాసనాల కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గురూజీ శ్రీకోటి కలింగరాజు మాట్లాడుతూ.. శారీరక వ్యాయమం చేయాలని ప్రస్తుత తరుణంలో మానసిక ఒత్తిడిని యువత ఎదుర్కో లేకపోవడంతో ధ్యానం యోగాతో మనసును కట్టడి చేసినట్లయితే మంచి మార్గం వైపు పయనించవచ్చన్నారు. నిత్యజీవితంలో యోగ అవసరమని దీంతో ఒత్తిడి లేని శరీరక మానసిక ఆరోగ్యంతో జీవించవచ్చు అన్నారు. సనాతన ధర్మంలో ఋషుల నుంచి మొదలుకొని యోగ సాధన చేసి సంపూర్ణ జీవితాన్ని కొనసాగించారన్నారు ప్రపంచానికి భరతఖండం ఒక దైవ భూమి లాంటిదని ఆయన అన్నారు ప్రతి ఒక్కరు యోగ సాధన చేసి సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు.

# మండలం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్వో-డిఎంహెచ్వో బి, కళావతి భాయ్

తెలంగాణ పత్రిక ఖమ్మం: తల్లాడ (నవంబర్ 23) మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.కళావతి భాయ్ ఆకస్మికంగా తనిఖీ చేసినారు ఈ సందర్భంగా వైద్యాధికారిణి డాక్టర్ రత్న మనోహర్ ను ల్యాబ్ స్టోర్ మరియు ఇంజక్షన్ గది ని తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్ లను అదేవిధంగా క్లినికల్ రిజిస్టర్ లను పరిశీలించారు సిబ్బంది అందరూ సకాలంలో విధులకు హాజరై ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ఎప్పటికప్పుడు తమ యొక్క రిజిస్టర్లను నమోదు చేసి రికార్డులను జిల్లా అధికారులకు పంపాలని డాక్టర్ రత్న మనోహర్ తెలియజేసినారు జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సీతారాం జిల్లా వ్యాధి నిరోధక టీకాధికారి డాక్టర్ బి చంద్ర నాయక్ పాల్గొన్నారు.



# బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ

## నిర్వహణ పట్ల నిర్లక్ష్యం ఇన్చార్జి ప్రిన్సిపల్, కేర్ టేకర్ పై ఆగ్రహం వ్యక్తం

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 23:దేవరకొండ డివిజన్ కొండమల్లేపల్లి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్ పాఠశాల/ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.కిచెన్, స్టోర్ట్ తనిఖీ రిజిస్టర్ల నిర్వహణపై అసంతృప్తి వంటగదితో పాటు,పాఠశాల పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఇయర్ మొదటి ,రెండవ సంవత్సరం తరగతులకు వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన జిల్లా కలెక్టర్ రెసిడెన్షియల్ పాఠశాలలు,కళాశాలలు, హాస్టళ్లలో చదివే విద్యార్థులకు పూర్తి పరిశుభ్రంగా, నాణ్యమైన భోజనాన్ని అందించాల్సిన బాధ్యత సంబంధిత ప్రిన్సిపల్స్ పై ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. భోజనం,పాఠశాలల నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.శనివారం ఆమె నల్గొండ జిల్లా, దేవరకొండ డివిజన్ ,కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల /కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.వంటగదిని, స్టోర్ రూమ్ తరగతి గదులను తనిఖీ చేశారు. వంటగదిలో వంట వారితో మాట్లాడుతూ ఎంత మంది వంట వాళ్ళు ఉన్నారని? కొత్త, పాత బియ్యం కలిపి పెడుతున్నారా? విడివిడిగా పెడుతున్నారా అని ప్రశ్నించారు. అక్కడే కట్ చేసిన కూరగాయల చెత్త ఉండగా గమనించి దూరంగా ఎందుకు ఉంచలేదని ప్రశ్నించారు .అలాగే వంట గదిలో పొగ చూరడంపై శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. అంతేకాక చేతులు శుభ్రంగా కడుక్కున్న తర్వాతే వంట వండాలని ,కూరగాయలు కడిగిన తర్వాతే వండాలని ,అలాగే బియ్యం సైతం బాగా శుభ్రం చేసి కడగాలని ఆదేశించారు.వంటవారు, టీచర్ల నిర్లక్ష్యం కారణంగా ఏ ఒక్క విద్యార్థి అనారోగ్యానికి గురికావడానికి వీలులేదని ,ఒకవేళ అలాంటిది జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ప్రిన్సిపల్ గదిలో పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయుల రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్ ,ఇండెంట్ రిజిస్టర్లను తనిఖీ చేశారు .రిజిస్టర్ల నిర్వహణ సరిగా లేకవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.మరోసారి



ఇలాం టి తప్పులు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.హెల్త్ సూపర్వైజర్ వస్తున్నారా? విధులకు సరిగా వస్తున్నారా అని ఆడిగారు. స్టాక్ రిజిస్టర్ పరిశీలిస్తూ స్టాక్ ఎంత వస్తుంది అని అడిగారు. గుడ్లు ,చికెన్ పరిశీలిస్తూ , గత 15 రోజులుగా పాఠశాలకు గుడ్లు సరఫరా లేకపోవడంపై ఇండెంట్ ఎందుకు పెట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అక్కడినుండి గుడ్ల సరఫరా కాంట్రాక్టర్ తో ఫోన్ లో మాట్లాడి గుడ్లు ఎందుకు తీసుకు రాలేదని ప్రశ్నించారు.ఈ సందర్భంగా ఆమె ఇన్చార్జి ప్రిన్సిపల్ సరిత కేర్ టేకర్ కవితలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం బియ్యం నిలువ ఉంచిన గదిని తనిఖీ చేసి బియ్యాన్ని వెరిఫై చేశారు ఎంత బియ్యం వచ్చింది రిసీవ్ చేసుకున్నప్పుడు ఉన్న వివరాలన్నిటిని అడిగి తెలుసుకు న్నారు.అనంతరం ఇంటర్ సెకండియర్ ఎంపీసీ విద్యార్థులతో ఆర్గానిక్ ఇన్ ఆర్గానిక్ కెమిస్ట్రీ గురించి అడిగారు.వాటికి సంబంధించి బ్లాక్ బోర్డ్ పై వివరించారు.పీరియాడిక్ టేబుల్ చదివారా, కెమిస్ట్రీలో ఉన్న స్కోప్ భవిష్యత్తులో బాగా ఉంటుందని, కెమిస్ట్రీకి రకరకాల ఉపకార వేతనాలు లభిస్తాయని,కెమిస్ట్రీ చాలా ముఖ్యమని అన్నారు.అనంతరం ఇంటర్ ఫస్ట్ ఇయర్ బైపిసి తరగతి గదికి వెళ్లి కలెక్టర్, టీచర్, మంచి ఇంజనీర్, డాక్టర్ కావాలంటే ఏం చేయాలి? ఎలా చదవాలి? అని అడిగారు.చిత్తశుద్ధి, ఆశావాద దృక్పథం ఉంటే దేన్నైనా సాధించవచ్చని ఈ సందర్భంగా ఆమె చెప్పారు తహసీల్దార్ మహ్మద్ అన్వర్ తదితరులు ఉన్నారు.



# క్రీడలు విద్యార్థుల ఎదుగుదలకు సోపానాలు...

### ఎస్ జి ఎఫ్ ఐ చైర్మన్ డీఈవో ఏ రవీందర్ రెడ్డి




కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 23( తెలంగాణ పత్రిక) శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వల యందు 68వ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ అండర్ 17 బాల బాలికల పోటీల ప్రారంభ సమావేశం పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాచకొండ ఏకాంబరం అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేసముద్రం అగ్రికల్చరల్ మార్కెటింగ్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, విశిష్ట అతిథులుగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మహబూబాద్ జిల్లా చైర్మన్, జిల్లా విద్యాధికారి ఏ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి, మాట్లాడుతూ తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల నుంచి వ్యయప్రయాసలకు ఓర్చుకొని విచ్చేసిన క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని కలిగి ఆడాలన్నారు. జిల్లా విద్యాధికారి రవీందర్ రెడ్డి, మాట్లాడుతూ క్రీడలు మానవ జీవితంలో అంతర్భాగమని, క్రీడలు విద్యార్థుల మానసిక ఎదుగుదలకు సోపానాలని, ఆరోగ్యవంతమైన శరీరంలోనే ఆరోగ్యవంతమైన మనసు ఉంటుందని, ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థినిలు పాఠశాలలో క్రీడలలో పాల్గొనాలని విద్యార్థులకు హితవు పలికారు. ముఖ్యంగా బాలికలను క్రీడలలో పాల్గొనేలా చూడాలని ఫిజికల్ డైరెక్టర్లకు సూచించారు. క్రీడలకు సహకరించిన మార్కెటింగ్ కమిటీ చైర్మన్



సంజీవ రెడ్డి ని, ఆర్థిక దాతలైన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి ని, మాజీ విద్యా కమిటీ చైర్మన్ లింగాల పిచ్చయ్య, పూర్వ విద్యార్థి భూక్య రామచంద్రనాయక్, పోడిటి దినేష్ ను ఘనంగా సన్మానించారు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ చైర్మన్ రవీందర్ రెడ్డి అధికారికంగా క్రీడలు ప్రారంభమైనట్లు ప్రకటించగా మొదటగా నిజామాబాద్ వర్సెస్ వరంగల్ జట్లు ఆడాయి. ఇంకా ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారిని జె. క్రాంతి, కేసముద్రం ఎస్సై మురళి, అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ మందుల శ్రీరాములు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర పరిశీలకులు పివి రమణ, కృష్ణమూర్తి, రమేష్, ఎస్ జి ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి జి .సత్యనారాయణ, ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ గంట పుష్పలత, ప్రాథమిక పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మార్గం మౌనిక, వివో మాందాటి కళావతి,టోర్నమెంట్ కన్వీనర్ పిడి కొప్పుల శంకర్, సిహెచ్ ఐలయ్య, కొమ్ము రాజేందర్, విజయ్ చందర్, పాఠశాల ఉపాధ్యాయులు బి సత్యనారాయణ, తండా సదానందం, వి నాగేందర్, ఆర్ బిక్షపతి, ఎం ఏకాంబరం, వి రాజేంద్ర చారి, బి.బాలసారెడ్డి, కే రాములు, కె. పార్వతి, ఎండి జుబేర్ అలీ, వి. రాము, జి నాగరాజు, ఏ.లింగయ్య, సిఆర్పి ఉదయ్, ఆఫీస్ సబార్డినేట్ యు .నవీన్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన కోచ్ కం మేనేజర్లు, అఫీషియల్స్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర డీజీపీ చేతులమీదిగా రివార్డ్స్ అందుకున్న మహబూబాబాద్ జిల్లా పోలీస్ అధికారులు

### అత్యధిక కన్విక్షన్ రేట్ గా మన మహబూబాబాద్ జిల్లా - గంజాయి కేసు లో 11 కన్విక్షన్స్, 39 మందికి జైలు శిక్ష.





మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 23( తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో నిర్వహించిన రివార్డ్ మేళా లో రాష్ట్రవ్యాప్తంగా గంజాయి కేసులలో ఎక్కువ కన్విక్షన్స్ మహబూబాబాద్ జిల్లా కు వచ్చినందుకు గాను తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ ఐపీఎస్ చేతులమీదిగా రివార్డ్స్ అందుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ మాట్లాడుతూ. మహబూబాబాద్ జిల్లా లో గంజాయి కేసులకు సంబంధించి ఎక్కువ కన్విక్షన్స్ రావడం అభినందనీయం అని అన్నారు. ఒక కేసులో దొషికి శిక్ష పడాలి అంటే కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ నుండి స్టేషన్ అధికారుల వరకు సాక్షులను ప్రవేశపెట్టడంలో, దర్యాప్తు చేయడంలో ఎంతో శ్రమపడాల్సి ఉంటుంది అన్నారు.

గంజాయి కేసులలో కన్విక్షన్స్ రావడంలో ప్రతిభ కనపరిచిన సిబ్బంది అధికారులకు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ రూరల్ సీఐ సరవయ్య, మరిపెడ ఎస్.ఐ సతీష్, బయ్యారం ఎస్.ఐ తిరుపతి తెలంగాణ రాష్ట్ర డీజీపీ చేతులమీదిగా రివార్డ్స్ అందుకున్నారు.

# మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆదివాసుల ధర్నా

ఏటూరునాగారం,మంగపేట నవంబర్, 23 (తెలంగాణ పత్రిక) ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో మావోయిస్టుల దుశ్చర్య ను నిరసిస్తూ శనివారం ఉదయం ఆదివాసీలు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. ఇన్ ఫార్మర్ల నెపంతో గురువారం రాత్రి ఇద్దరిని మావోయిస్టులు దారుణంగా నరికి చంపిన విషయం పాఠకులకు తెలిసిందే ఈ దుశ్చర్యను నిరసిస్తూ శనివారం ఉదయం ఆదివాసీలు, ఆదివాసీ సంఘాల నాయకులు ఏటూరు నాగారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం ధర్నా చేపట్టారు శుక్రవారం వాజేడు మండల పరిధిలోని పెనుగోలు గ్రామానికి చెందిన ఇద్దరు ఆదివాసీలు ఉయిక రమేష్ అర్జున్ అన్నదమ్ములను మావోయిస్టులు ఇన్‌ఫార్మర్ నెపంతో హతమార్చిన ఈ దుశ్చర్యను వ్యతిరేకిస్తూ ఏటూరు నాగారం వై జంక్షన్ నుంచి బస్టాండ్ వరకు మావోయిస్టులు



డౌన్ డౌన్ అంటూ మావోయిస్టు పోరాటం అంటే ఆదివాసీలను చంపటమేనా అని నినాదాలు చేశారు.

# కేతేపల్లి రోడ్డు విస్తరణ పనులకు భూమి పూజ చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు

తెలంగాణ పత్రిక: పానుగల్ మండలం ప్రతినిధి: రాష్ట్ర ఎక్సేంజ్, పర్యటక శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ జూపల్లి కృష్ణారావు పాన్ గల్ మండలం కేతేపల్లి గ్రామంలోని 2 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న (ఆర్ అండ్ బి) రోడ్డు విస్తరణ పనులకు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు గారు హాజరయ్యారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని 50 ఫీట్ల రోడ్డు వెడల్పు నిర్మించనున్నట్లు తెలిపారు. రోడ్డు నిర్మాణంలో ఇల్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. అనంతరం యూత్ బిల్డింగ్ దగ్గర ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేసి నేడు భూమి పూజ చేశారు. పనులను నాణ్యతతో నిర్మించి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారుఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ఏఐసీసీ ఓబిసి జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ కేతురి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి మాజీ జడ్పటిసి కేతేపల్లి రవి మాజీ ప్రజా ప్రతినిధులు సిపిఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు విష్ణు హనుమంతు, బీరయ్య, శ్రీకాంత్, వెంకటస్వామి, మల్లేష్, డబ్బా వెంకటయ్య, ఎల్లయ్య, గోపాల్, రవి సుల్తాన్, రాజు పాల్గొన్నారు



# మెడిసిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 23, (తెలంగాణ పత్రిక): మెడిసిటీ ఆసుపత్రి, లైన్స్ క్లబ్ స్నేహ గజ్వేల్ వారి సౌజన్యంతో శనివారం రాయపోల్ మండల కేంద్రంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బిపి, షుగర్ పరీక్షలతో పాటు కంటి పరీక్షలు, గొంతు, వరిబీజం, గుడ్డలు, కణతలు, థైరాయిడ్, గర్భసంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు తదితర సంబంధించిన వ్యాధులకు మెడిసిటీ డాక్టర్లు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఆపరేషన్లు అవసరం ఉన్నవారికి మెడిసిటీ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ వైద్య శిబిరంలో 120 మందికి బీపీ షుగర్ టెస్టులు చేశారు. 42 మందిని మెడిసిటీ ఆసుపత్రికి రెఫర్ చేశారు. వైద్య శిబిరంలో డాక్టర్లు చంద్రారెడ్డి, ప్రణవి, ప్రీతిశ్రీ, అక్షయ, మార్కెటింగ్ ఇంచార్జ్ కుమారస్వామి,




సంజయ్, శేఖర్, బాబు, రాకేష్ సాయి లైన్స్ క్లబ్ స్నేహ గజ్వేల్ లైన్స్ అధ్యక్షులు మల్లేశం గౌడ్, సెక్రెటరీ అజయ్ కుమార్ రెడ్డి, కోశాధికారి సత్యనారాయణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి శివకుమార్ నాయకులు కిష్టారెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డయాబెటిస్ వ్యాధి గ్రస్తులను స్క్రీనింగ్ వేగంగా పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్

వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 23 తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా మిషన్ మధుమేహ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఎంపిక చేసిన 5 పీహెచ్సిల పరిధిలో 30 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరికీ డయాబెటిస్ స్క్రీనింగ్ వేగంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్ తో కలిసి మెడికల్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ మధుమేహ లో భాగంగా ఎంపిక చేసిన 5 పీహెచ్సిల పరిధిలో 30 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరికీ డయాబెటిస్ స్క్రీనింగ్ చేపట్టాలన్నారు. స్క్రీనింగ్ చేసేటప్పుడే వివరాలను ఆన్లైన్లో అప్డేట్ చేసి అభా ( ఆయుష్మాన్ భారత్) ఐడి జనరేట్ చేయాలన్నారు. ఆశాలు, సూపర్వైజర్లు, హెల్త్



అసిస్టెంట్లు, మెడికల్ ఆఫీసర్లు అందరూ సమన్వయం చేసుకుంటూ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. ఇప్పటివరకు ఎంతమందికి స్క్రీనింగ్ పూర్తి చేశారు అని అదనపు కలెక్టర్ ప్రశ్నించగా, 29 వేల మందికి పూర్తయిందని అధికారులు సమాధానం ఇచ్చారు.డిసెంబర్ 31 లోపు అందరికీ పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ ప్రక్రియను పూర్తి చేసే విషయంలో నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. సమావేశంలో వైద్యాధికారులు, హెల్త్ అసిస్టెంట్లు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడ మండలంలో బిజెపి విజయోత్సవ సంబురాలు



ఎద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబరు 23. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం సాధించిన భారతీయ జనతాపార్టీ కూటమి. ఈ సందర్భంగా కొత్తగూడ భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో, విజయోత్సవ సంబురాలు కొత్తగూడ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ రోజు జరిగిన మహారాష్ట్ర ఎన్నికల లెక్కింపు, అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ ఎన్ డి ఏ. కూటమి విజయ దుందిభి మోగించి, 227 స్థానాల్లో చారిత్రాత్మక విజయం సాధించిన బిజేపి. ఈ సందర్భంగా కొత్తగూడ మండల కేంద్రం లో విజయోత్సవాల లో బాగంగా బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు యాదగిరి, మురళి మాట్లాడుతూ.. భారతదేశం లో ఎన్నిక ఎక్కడైనా బిజేపి గెలుపే లక్ష్యంగా, నరేంద్రమోడీ పరిపాలనను ఆకాంక్షిస్తూ విజయాలను అందిస్తున్నందున, రాబోయే రోజుల్లో తెలంగాణ లో కూడా, బిజేపి అధికారం దిశ గా ముందుకు పోతుందారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కూడా గెలిపించాలని ప్రజలను కోరుచూ, బిజేపి తెలంగాణ లో అధికారం చేపడితే డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల అనేక ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి, విద్య, ఉపాధి మౌలిక సదుపాయాల కల్పన నేరుగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకుడు పొడిశెట్టి రవీందర్, బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు తోటకూరి మధు, బోనాల ప్రవీణ్ చారి, సీనియర్ నాయకులు గుగులోత్ స్వామి నాయక్, మండల ఉపాధ్యక్షుడు సేవ్య, రాంచందర్, మండల ఉపాధ్యక్షుడు వజ్జ, రవి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గంగాపురం బిక్షపతి, సీనియర్ నాయకులు కుండే శ్రీనివాస్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు మామిడి యాకయ్య, మేరుగు నాగరాజు, బూత్ అధ్యక్షుడు కుమార్, నరేష్, బోడ సుమన్ నాయక్, పాల్గొన్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## జిల్లా స్థాయిహాకీక్రీడాకారిణి ని అభినందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్–23 (తెలంగాణ పత్రిక):** జిల్లా స్థాయి క్రీడాకారిణి తుమ్మల మనోజ్ఞ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల 9వ తరగతి చదువుతున్న తుమ్మల మనోజ్ఞ అనే విద్యార్థి ఎస్.జి.ఎఫ్‌హాంఅండర్ 17 జాతీయస్థాయి పుట్ బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని, జాతీయ స్థాయి పోటీలు డిసెంబర్ 6 నుంచి 10వ తేదీ వరకు జమ్మూ కాశ్మీర్ లోని జమ్మూలో తెలంగాణ రాష్ట్ర తరఫున మనోజ్ఞ పాల్గొంటుంది. ఈ సందర్భంగా శనివారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష విద్యార్థిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష విద్యార్థికిహాంఅవసరమైన స్పోర్ట్స్ కిట్ అందిస్తామని తెలిపారు. హా విద్యార్థిని అభినందిస్తూ జాతీయస్థాయిలో తెలంగాణ రాష్ట్రానికి పథకం



తీసుకురావాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఈరవేని రాజ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు కొమురయ్య, మేకల సంజీవరావు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూలు బ్యాగుల పంపిణీ

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 23:** ఇండియన్ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఎన్జీవోసంస్థ ఆధ్వర్యంలో స్కూలు విద్యార్థులకు శనివారం బ్యాగులను పంపిణీ చేశారు. రాజంపేట మండలంలోని తలమడ్ల ప్రాథమిక పాఠశాల ఏం పి పి ఎస్ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్లతో పాటు 8నోట్ బుక్స్, డ్రాయింగ్ బుక్ ,జామెటరీ బాక్స్ ,కలర్ పెన్సిల్స్ ,స్లేట్ 6 పెన్నులు మొదలగునవి ఒక సంవత్సరమునకు సరిపడ మెటీరియల్ పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ను అందించిన ఇండియన్ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఎన్జీవోసంస్థ ప్రతినిధులకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐడిఎఫ్ ప్రతినిధులు సంజయ్, రమ , రాజేష్, ,నాగరాజు, మండల విద్యాశాఖ అధికారి పూర్ణచంధర్ , కాంప్లెక్స్




ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్, పాఠశాల సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ కుమార్ , ఉపాధ్యాయులు కవిత , గంగమోహన్, దుర్గాప్రసాద్, రజిత తదితరులు పాల్గొన్నారు

## ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ కేంద్రాలను పరిశీలించిన

### బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి.

**తెలంగాణ పత్రిక కోటగిరి నవంబర్ 22 నిజామాబాద్ జిల్లా** బాన్సువాడనియోజకవర్గంలోని కోటగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలోని ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ (క్యాంపియింగ్) 37, 39, 40 ,41 నంబర్లు గల కేంద్రాలను బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు. ఓటర్ జాబితాలోని పేర్లను నమోదు చేసుకొని, జాబితా లిస్టులో ఏమైనా తప్పులు ఉన్నచో సవరణలు చేసుకోవాలని బూత్ లెవెల్ అధికారులకు సూచించారు. ఆమె వెంట కోటగిరి తహసిల్దార్ గంగాధర్ పోతంగల్ కోటగిరి ఎంఈవోలు ఎల్. శంకర్ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



## శేరిలింగంపల్లి డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా తీర్చుదిద్దుతా..

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్.

**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 22 (తెలంగాణ పత్రిక)** శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్పలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ ఏఈ భాస్కర్ తో కలిసి పరిశీలించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. పనులలో నాణ్యత లోపం లేకుండా చూడాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డు పనులను పూర్తి చేయాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, బస్వరాజ్, కుమారి, సుధారాణి, లక్ష్మి మరియు స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు..



## పెద్దమ్మ తల్లి జాతర కమిటీ చైర్మన్ గా పిట్టల శ్రీనివాస్ ఎన్నిక

- కార్యదర్శిగా పిట్టల అంబదాస్
- వైస్ చైర్మన్ గా కోలిపాక కుమార్ స్వామి
- ప్రధాన కార్యదర్శి తీగల చంద్రమౌళి ఎన్నిక

**చిగురుమామిడి,నవంబర్ 23(తెలంగాణ పత్రిక):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామ పెద్దమ్మతల్లి జాతర కమిటీ చైర్మన్ గా పిట్టల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. శనివారం రేకొండ గ్రామంలో జరిగిన ముదిరాజ్ సంఘం సమావేశంలో పెద్దమ్మతల్లి జాతర నిర్వహణ కమిటీని ఎన్నుకున్నట్లు చైర్మన్ శ్రీనివాస్ తెలిపారు. కార్యదర్శిగా పిట్టల అంబదాస్, వైస్ చైర్మన్ గా కోలిపాక కుమార్ స్వామి, ప్రధాన కార్యదర్శి తీగల చంద్రమౌళిలను ఎన్నుకున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. వచ్చేనెల డిసెంబర్ 17న పోచమ్మ బోనాలు, 18న పెద్దమ్మతల్లి బోనాలు, 19న పెద్దమ్మ తల్లి జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని శ్రీనివాస్ పేర్కొన్నారు. తమపై నమ్మకంతో తమను ఎన్నుకున్న కుల బంధువులకు, కుల పెద్దలకు జాతర కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.



## కౌడిపల్లిలో సర్వే డేటా ఎంట్రీ పరిశీలించిన సీఈఓ

**నర్సాపూర్ ప్రతినిధి నవంబర్:23( తెలంగాణ దినపత్రిక )** కౌడిపల్లి మండలంలో డేటా ఎంట్రీ విషయంలో తప్పులు లేకుండా చూడాలని జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య అన్నారు. శనివారం మండల కేంద్రమైన కౌడిపల్లి లోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ కులగణన సర్వే డేటా ఎంట్రీని ఆయన పరిశీలించారు. ఎన్యుమరేటర్లు సేకరించిన సర్వే రిపోర్టును,డేటా ఎంట్రీలో ఏ విధంగా పొందుపరుస్తున్నారో ఆయన సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. డేటా ఎంట్రీని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఆన్లైన్ నమోదులో ఎటువంటి తప్పులు లేకుండా చూడాలని ఆపరేటర్లకు సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో శ్రీనివాస్ తదితర అధికారులు ఉన్నారు.



## సమగ్ర సర్వేను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య

**తెలంగాణ పత్రిక నవంబర్ 23: కొల్చారం:** మండలం రంగంపేట గ్రామంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య పర్యటించారు. గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే ను ఆయన పరిశీలించారు. గ్రామంలోని వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం, డంపు యార్డ్, అంగన్వాడి కేంద్రం, గ్రామపంచాయతీ భవన నిర్మాణాలను పరిశీలించారు. పంచాయతీ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉండి సరైన సేవలు అందించాలని గ్రామంలో పరిశుభ్రత పాటించడంలో ముందుండాలని కార్యదర్శి కి సూచించారు.




## గంజాయి కేసులో వక్తికి 5 సంవత్సరాల జైలు

### 25,వేల రూపాయిల జరిమాన్నాఐదేళ్ల జైలు శిక్ష

**ఆందోల్ నియోజకవర్గం,తెలంగాణ, పత్రిక, నవంబర్ 23.** మునిపల్లి మండలం లోని పెద్దలోని గ్రామానికి వ్యక్తికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష పడింది పంటలు సాగు చేస్తే లాభాలు ఉండవని బదులు గంజాయి పండించి ఎక్కువ లాభాలు సంపాదించాలని ఆశపడి బంగారు జీవితలను నాశనం చేసుకుంటున్నా పంటతోపాటు పంట చేనులో గంజాయి మొక్కలు సాగుచేస్తే లక్షల లాభం గడించవచ్చునని భావించిన వ్యక్తికి సంగారెడ్డి జిల్లా కోర్టు ఐదేళ్ల జైలు శిక్షతో పాటు, రూ. 25000 జరిమానా విధిస్తూ జిల్లా న్యాయమూర్తి తీర్పునిచ్చారు.



## హర్షిణి విద్యాలయం ప్రవేట్ పాఠశాలలో కనీస వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

### జిల్లా కమిటీ సభ్యులు సోడి అశోక్

**వాజేడు తెలంగాణ పత్రిక నవంబర్ 23 ములుగు:–** ములుగు జిల్లా వాజేడు మండలం చెరుకూర్ హర్శిని విద్యాలయం లో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సోడి అశోక్ డిమాండ్ చేశారు ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా వాజేడు మండలలో చేరుకూర్ హార్షిణి విద్యాలయం ..కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు అనేకమైన ఇబ్బందులు పడుతున్నారు కాంపౌండ్ వాల్,ప్యానులు,బాతురూములు,మినరల్ వాటర్ లేక లేక పేద మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర మైన ఇబ్బందులు పడుతున్నారు రేకుల షెడ్డు ఉండటం వలన గాలికి,వర్షానికి గాని ఏ సమయం లో కూలుతుందో చెప్ప లేని పరిస్థితిలో హర్షిని ప్రవేట్ పాఠశాల భవనం వుంది అన్నారు అదే విధంగా కాంపౌండ్ వాల్ లేక పాఠ శాల లోకి విశ పురుగులు వచ్చే అవకాశం ఉంది అన్నారు వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి వారు డిమాండ్ చేశారు లేనియెడల ఎడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు

## మహా రాష్ట్ర ఫలితాలపై బిజెపి హర్షం..

**( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 23:** మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల ఫలితాలలో బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీఏ ఘన విజయం సాధించడంతో పార్టీ మండల అధ్యక్షులు వద్ది భవాని ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఉచిత పథకాలపై సీఎం తో సహా పలువురు నాయకులు రాష్ట్రం నుంచి అక్కడికి వెళ్లి ప్రచారం చేసినప్పటికీ మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదన్నారు. దేశం కోసం ప్రధాని మోడీ బిజెపి చేస్తున్న కృషికి కమలానికి ఓటేసి విజయం చేకూర్చి ప్రపంచానికి తెలిపారని సంతోషం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో తెలంగాణలో సైతం బిజెపి దే హవా అన్నారు.



## ఇవి తాగితే అనారోగ్యం'పాలు'

రఘునాథపాలెం:ఉదయం నిద్ర లేవగానే టీ తాగకపోతే కొంతమందికి పొద్దు గడవదు.. పిల్లలకు పాలు, అన్నంలోకి పెరుగు, మజ్జిగ తయారీకి పాలు నిత్యావసరంగా మారాయి. ఇటువంటి క్షీరాన్ని కొంతమంది ప్రబుద్ధులు కల్తీ చేస్తున్నారు. గతంలో చిక్కని పాలల్లో కాసిన్ని నీళ్లు కలిపేవారు. ఇప్పుడు ఏకంగా నకిలీ పాలను తయారు చేస్తున్నారు. కొంతమంది విషపూరిత డిటర్జెంట్, యూరియా వంటివి కలుపుతున్నారు. పాల కల్తీపై జిల్లాలో కేసులు నమోదవుతున్నాయి. నమ్మకమైన వ్యక్తుల/సంస్థల నుంచి కొనుగోలు చేయాలని, అనుమానం వస్తే పరీక్షించి చూసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో పాల ఉత్పత్తి తగ్గుతోంది. డిమాండ్ పెరుగుతోంది. దీంతో కొంతమంది కల్తీకి పాల్పడుతున్నారు. అపరిశుభ్రమైన నీరు కలపడంతోపాటు విష రసాయనాలు మిళితం చేస్తున్నారు. కొన్ని రకాల పొడులు, నురగ వచ్చేలా సబ్బు పొడి, తెల్లదనం కోసం యూరియా కలుపుతున్నట్లు గతంలో పోలీసులు గుర్తించారు. కల్తీ పాలను వినియోగిస్తే అనారోగ్యం, దీర్ఘకాలిక సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. నీళ్లు కలిపిన పాలు: ఓ చుక్క పాలను నున్నని, ఏటవాలు ప్రదేశంలో ఉంచినప్పుడు స్వచ్ఛమైనవి నెమ్మదిగా కదులుతూ అవి జారిన తలంపై తెల్లని మచ్చ ఏర్పడుతుంది. నీళ్లు



కలిసినవి త్వరగా ప్రవహించి, ఎటువంటి మచ్చ జాడ కనిపించదు. పిండి పదార్థాల కల్తీ: పాలలో కొన్ని చుక్కల అయోడిన్ ద్రావణాన్ని కలిపి నప్పుడు నీలి రంగుకు మారితే పిండి పదార్థాల కల్తీ జరిగినట్లు. యూరియా కలిపితే..: టీస్పూను పాలకు అర చెంచా సోయాబీన్ పిండిని కలిపి మిశ్రమాన్ని బాగా కలియదిప్పి 5 నిమిషాల తరువాత ఆ పాలలో ఎర్ర లిట్మస్ కాగితాన్ని ముంచితే నీలి రంగుకు మారుతుంది.

## తెల్లగా మారిన నల్లబెల్లం..

## ఏడు నెలల్లో 3 టన్నుల పట్టివేత



ఖమ్మం :రంగు మార్చిన బెల్లం ముద్దలు గుడుంబా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం రవాణాపై నిషేధం ఉంది. ఎక్కడ కనిపించినా కఠిన చర్యలు తీసుకుంటున్నా.. ఆబ్కారీ పోలీసులు. దీంతో తయారీదారులు 'రంగు' మార్చారు. కొత్త ఎత్తులతో అధికారులను ఏమార్చుతున్నారు. అదెలాగంటే.. ఖమ్మం జిల్లా సరిహద్దులోని మహబూబాబాద్, భద్రాచలం ఏజెన్సీలో కొన్నాళ్లుగా గుడుంబా తయారవుతోంది. అక్కడకు పలు మార్గాల్లో నల్లబెల్లం అక్రమంగా తరలుతోంది. మరోవైపు ఆబ్కారీ బృందాలు గాలింపులు కొనసాగుతున్నాయి. బెల్లం ఊటను పెద్ద ఎత్తున ధ్వంసం చేస్తున్నారు. అయినా తమ కళ్లుగప్పి నల్ల బెల్లాన్ని ఎలా తరలిస్తున్నారని పోలీసులు అవా క్కవుతున్నారు. లోతుగా పరిశీలిస్తే అసలు రంగు బయటపడింది. అదేమంటే.. ఇల్లెందు సమీపంలో ఇటీవల ఓ వాహనంలో తరలుతున్న 9 టన్నుల బెల్లం కొత్తగూడెం జిల్లా ఆబ్కారీ పోలీసులకు పట్టుబడింది. చూస్తే పైపైన మొత్తం తాజా తెల్ల బెల్లంలా కనిపించింది. కానీ పగలగొట్టి చూస్తే అంతా నల్లబెల్లమే! దాన్నంతా రసాయనాలు చల్లి రంగు మార్చినట్లు అధికారులు గుర్తించారు. సరకంతా నాలుగు రోజుల తర్వాత మళ్లీ నలుపు రంగులోకి యథాతథ స్థితికి వస్తుందట. ఇదిలా ఉంటే.. రంగు మార్చిన బెల్లాన్ని ఈఏడాది వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో 3,018 కిలోలు పట్టుకున్నారు. గుట్టుగా తరలించిన సరకు ఇంతకు ఐదు రెట్లు ఉంటుందని అంచనా. బెల్లం తయారీ కేంద్రాల్లో మిగిలిన వ్యర్థాలు, మగ్గిన పదార్థాలను కిలో రూ.20కి కొనుగోలు చేస్తునారు. దానిపై తెల్లటి రసాయనాలు చల్లి రంగు మార్చుతున్నారు. గుడుంబా తయారీదారులకు కిలో రూ.50 చొప్పున విక్రయిస్తున్నట్లు తనిఖీల్లో తేలింది. నిల్వలను సైతం కాలం చెల్లిన వా హనాల్లోనే తరలిస్తున్నారు.

## 92 నియోజకవర్గాల్లో

## రోడ్లకు మహర్దశ...



హైదరాబాద్, : తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని గ్రామీణ రోడ్ల అభివృద్ధికి ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 92 నియోజకవర్గాల్లో 641 పనులకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. గ్రామీణ ప్రాంతాల్లో 1323.86 కిలోమీటర్ల మేర నూతన రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. మొత్తంరూ.1377.66 కోట్ల నిధులనువిడుదల చేసింది. ఆర్దిక ఇబ్బందు లు ఎదురవుతున్నా గ్రామీణ రోడ్ల అభివృద్ధికోసం పట్టుబట్టి నిధులు సాధించారుపంచాయ తీరాజ్ గ్రామీణ అభివృద్ధి,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క. దివ్యాం గులు ఇకపై అధికారుల చుట్టూ తిరగనక్కర్లే దని సీతక్క అన్నారు. సచివాలయంలో తెలంగాణ దివ్యాంగుల జాబ్ పోర్టల్‌ను ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ, ఉపాధిరంగాల్లో దివ్యాంగుల కు అవకాశాలు తక్కువగా ఉన్నాయని, ఇతర వర్గాల వారిలా ఫైట్ చేయాలంటే ఎన్నో అవరోధాలు ఎదురవు తున్నా యని, శారీరకంగా వచ్చే లోపం మన చేతిలో లేదని అన్నారు. పోషకా హార లోపం,ప్రమాదం వల్ల వికలాంగులుగా మారే ప్రమాదం వుందన్నారు. అందుకే వాళ్లకు ఉపాది అవకాశాలు కల్పించేందుకు ఆన్‌లైన్ జాబ్‌పోర్టల్‌ను ప్రారంభిం చామని తెలిపారు.

# విద్యార్థి దశను సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తు బంగారం అవుతుంది

**- తాత్కాలిక ఆనందం కోసం నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దు - పిల్లల్ని చదివించేందుకు తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తించాలి - త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 23, (తెలంగాణ పత్రిక): విద్యార్థి దశను సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, విద్యార్థులు తాత్కాలిక ఆనందం కోసం బంగారు భవిష్యత్తును, నిండు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ పేర్కొన్నారు. దుద్దెడ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఇంటర్మీడియట్ విద్యార్థులకు శనివారం యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమాన్ని త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమని, సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్ బంగారం అవుతుందని తెలిపారు. యువతమత్తు పదార్థాలకు బానిస కావద్దని, బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు. తాత్కాలిక ఆనందం కొరకు నిండు జీవితాన్ని కోల్పోవద్దని చెప్పారు. పిల్లల్ని చదివించడానికి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దన సూచించారు. మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో వుందని ఈ ప్రమాదం భారిన పడకుండా యువత అప్రమత్తంగా వుండాలని కేవలం క్షణికానందం కోసం మత్తు పదార్థాల సేవించడం ద్వారా మీరు అనుకున్న లక్ష్యాలను సాధించడం ఓ కలగానే మిగిలి పోతుందని, కొంత మంది వ్యక్తులు తమ డబ్బు సంపాదన కోసం గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు విక్రయాలకు పాల్పడి యువతకు అందించడం జరుగుతోందని, ఇలాంటి స్వార్థపరుల చేతుల్లో యువత బలికావద్దని, ఎన్నో ఆశలతో మిమ్మల్ని ఉన్నత చదువులు చదివించి మీ బంగారు భవిష్యత్తుకై ఎదురుచూసే తల్లిదండ్రులకు తమ పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలుగా మారడంతో తల్లిదండ్రులు ఎంతో మానసిక వేదనకు గురవుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు మీ తల్లిదండ్రుల గురించి ఒక్కసారి ఆలోచించాలని, మత్తు పదార్థాల వినియోగం ద్వారా




ఆర్థికంగా నష్టపోవడంతో పాటు, ఎన్నో ఆరోగ్య సమస్యలు చుట్టుముడు తాయని యువత గ్రహించాలని, అలాగే మీ తోటి మిత్రులు గంజాయిని సేవిస్తున్నట్లయితే మత్తు పదార్థాల వినియోగం ద్వారా నష్టాలపై వారి అవగాహనకల్పించాలని, ప్రధానంగా గంజాయి లాంటి మత్తు పదార్థాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తోందని, ఇందులో భాగంగా సిద్దిపేట పోలీస్ కమీషనరేట్ పరిధిలో గంజాయి నియంత్రణకై డ్రగ్స్ కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఎక్కడ్కెనా మత్తు పదార్థాలు సేవిస్తున్నా, రవాణా, విక్రయాలు పాల్పడుతున్నా వారిని పట్టుకోవడం ఈ విభాగం ప్రత్యేకతని, ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మినా, సేవించినా డయల్ 100, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100కు సమాచారం అందించాలని సూచిం చారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుం దన్నారు. పెద్దఎత్తున గంజాయి సమాచారం అందించిన వారికి నగదు పురస్కారం కూడా అందజేయబడుతుందని, గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సతీష్ కుమార్, అధ్యాపకులు, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష

# పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

**– పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 23 (తెలంగాణ పత్రిక): ఈనెల 24న ఆదివారం జరిగే మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష సందర్భంగా సిద్దిపేట జిల్లాలోని (09) పరీక్ష కేంద్రాల వద్ద 163 (బిఎన్ఎస్ఎస్-2023) 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ అన్నారు. సిద్దిపేట జిల్లాలో ఉన్న (09) జరుగు పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 6:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు 144సెక్షన్ అమల్లో ఉంటుందని చెప్పారు. పరీక్షలు జరుగు సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, పరీక్షలకు భద్రత చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటారని.. పోలీస్ అధికారులు పరీక్ష సమయంలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో 8వ తరగతి చదివే విద్యార్థులకు మాత్రమే ఈ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షల్లో పాల్గొంటారని తెలిపారు.

ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలు ఇవే..

1. గవర్నమెంట్ హై స్కూల్ బాయ్స్ ఎడ్యుకేషన్ హబ్ (సంగాపూర్ రోడ్డు, గజ్వేల్ పట్టణం).




2. జిల్లా పరిషత్ హై స్కూల్ గర్ల్స్ (గజ్వేల్).
3. తెలంగాణ మోడల్ స్కూల్ (హుస్నాబాద్ పట్టణం).
4. జిల్లా పరిషత్ హై స్కూల్ (హుస్నాబాద్ పట్టణం).
5. గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ ( మెదక్ రోడ్, సిద్దిపేట పట్టణం).
6. గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్, (సిద్దిపేట).
7. గవర్నమెంట్ న్యూ హై స్కూల్ (సిద్దిపేట).
8. జిల్లా పరిషత్ హై స్కూల్ ఇంద్రానగర్-(సిద్దిపేట పట్టణం).
9. జిల్లా పరిషత్ హై స్కూల్ ఇంద్రానగర్-(సిద్దిపేట పట్టణం). ప్రతి ఒక్క విద్యార్థి సకాలంలో పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోవాలని తెలిపారు

## మహారాష్ట్ర"ఎన్డీఏ"కు పట్టం హర్షనీయం.. బిజెపి-దేవరాజు



( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 23:మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల ఫలితాలలో బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీఏకు మరోసారి పట్టం కట్టడంతో ఆ పార్టీ మండల అధ్యక్షులు పంజాల దేవరాజు గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఉచిత పథకాలపై సీఎం తో సహా పలువురు నాయకులు రాష్ట్రం నుంచి అక్కడికి వెళ్లి ప్రచారం చేసినప్పటికీ మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదన్నారు. దేశం కోసం ప్రధాని మోడీ బిజెపి చేస్తున్న కృషికి కమలానికి ఓటేసి ఘనవిజయం చేకూర్చి ప్రపంచానికి తెలిపారని సంతోషం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో తెలంగాణలో సైతం బిజెపి దే హవా అన్నారు.

## ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు అందేలా కృషి చేస్తాం

**– టీయూడబ్ల్యూజే ( ఐజేయు ) ఎలక్ట్రానిక్ మీడియా కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 23:టీయూడబ్ల్యూజే ( ఐజేయు ) ఎలక్ట్రానిక్ మీడియా కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం జిల్లా కార్యాలయంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు, ఈ సమావేశానికి జాతీయ కార్యవర్గ సభ్యుడు వేణు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్ ఏ లతీఫ్, జిల్లా అధ్యక్షుడు రజినికాంత్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా జిల్లాలోని ,హెల్త్ కార్డులు,జర్నలిస్టుల సమస్యలపై చర్చించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు, ఇళ్ళ స్థలల అందేలా చూస్తామన్నారు,ఎలారెడ్డిలో వచ్చే సంవత్సరం జనవరి నెలలో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడానికి తీర్మానం చేశారు, అలాగే అక్రిడేషన్ కమిటీ మెంబర్ గా ఎలక్ట్రానిక్ మీడియా నుండి అవకాశం ఇవ్వాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చందు, ఉపాధ్యక్షులు అబిద్, సాయిరాం గౌడ్, రామేశ్వరరావు, రంజిత్, సంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం సదస్సుకు భారీ ర్యాలీతో బయలుదేరిన మిర్యాలగూడ

# నియోజకవర్గ నాయకులు



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ నవంబర్ 23: నల్లగొండ జిల్లాలో కేంద్రంలో జరిగే మాదిగ మరియు మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళన సదస్సుకు నియోజకవర్గ నుండి సుమారు 120 వెహికల్స్ లో భారీ ర్యాలీతో నల్లగొండకు బయలుదేరడం జరిగింది. నియోజకవర్గ వ్యాప్తంగా మాడులపల్లి మండలం వేములపల్లి మిర్యాలగూడ మండలం, పట్టణం, దామరచర్ల , అడవిదేవులపల్లి, మండలాల నుండి సుమారు 135 వెహికల్స్ లో సదస్సుకు బయలుదేరడం జరిగింది.

పార్టీలకతీతంగా జరిగేటటువంటి ఈ యొక్క ఆత్మీయ సమ్మేళన సదస్సుకు ప్రియతమ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో నియోజకవర్గంలో భారీ సంఖ్యలో బయలుదేరారు.ఏ బి సి డి వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని మాదిగ మరియు యువకుల అందరికీ జనవరి సమాన ఫలాలు రిజర్వేషన్ ఫలాలు దక్కాలని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పోలీట్ బ్యూరో సభ్యులు దైద సత్యం మాదిగ,మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు ,కొత్తగూడెం మాజీ ఎంపీటీసీ ఇజ్రాయిల్ ,ఉట్లపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గూడూరు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ,అవంతిపురం ఎంపీటీసీ సురేష్,దైదా సోము సుందరం, మచ్చ ఏడుకొండలు,వల్లంపట్ల ప్రవీణ్, మెరుగు అనిల్,ఉబ్బపల్లి కాశయ్య, మాజీ ఎంపిటిసి వెంకటేశ్వర్లు మాజీ ఎంపిటిసి వెంకటేశ్వర్లు, ఉబ్బపల్లి రాజశేఖర్ ,ఊర రామకృష్ణ, ఆకారపు గోపాల్, వింజమూరు లలిత, సద్దాల సదానందం ,నాగరత్నం, దైద శ్రీనివాస్, రవి ,సురేష్ , ఉంగరాల కిరణ్ ,నాగరాజు మాదిగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇటు ఇసుక అటు మట్టి నివారణ శూన్యం..?

## ప్రభుత్వ భూములనే టార్గెట్ చేస్తున్న అక్రమార్కులు

**- రేత్రి పగళ్ళు అని తేడా లేకుండా రవాణా జరిపిస్తున్న వైనం- జిల్లాలోని జాడలేని రెవెన్యూ మైనింగ్ శాఖలు- గుట్టలు గుట్టలుగా తరిగిపోతున్న ప్రభుత్వ ఆస్తులను కాపాడేది ఎవరు ?- కళ్ళు ఉండి చూడలేని పలు శాఖ అధికారులు- కబ్జారాయులకే అధికారుల సహకారం అంటూ విమర్శలు- పర్మిషన్ లేకపోయినా అక్రమంగా తరలింపులు- జిల్లాలో పేట్రేగిపోతున్న ఇసుక మట్టి మాఫియా లీడర్లు**





అశ్వారావుపేట ఆర్సి నవంబర్ 23 (తెలంగాణ పత్రిక ) గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అక్రమాలే మరల కాంగ్రెస్ ప్రభుత్వంలో కొనసాగు తున్నాయని ఇటు ఇసుక అటు మట్టి నివారించే అధికారులు సైతం జిల్లాలో లేరని కేవలం ప్రభుత్వ భూములను టార్గెట్ చేస్తూ దర్జాగా గుట్టలను సైతం అక్రమార్కులు మింగేస్తున్నారని కళ్ళు ఉండి చూడలేని పరిస్థితిలో మండలాలలో పలు శాఖ అధికారులు ఉంటున్నారని పర్మిషన్ లేకపోయినా అక్రమంగా తరలింపు పై పేట్రేగిపోతున్న మాఫియా లీడర్లకు చెక్ పెట్టే జిల్లా అధికారులు సైతం లేరని నియోజకవర్గం లోని పలు మండలాల్లో ప్రజలు అధికారులు తీరును తప్పుపడుతున్నారు నియోజకవర్గమైన అశ్వరావుపేట మండల పరిధిలోని అనంతారం నారాయణపురం ఖమ్మం పాడు ఆసుపాక గుమ్మడపల్లి వంటి గ్రామాలలో ఇసుక అత్యంతంగా లభించే వనరుగా మారింది అలాగే పేరాయి గూడెం నారావారి గూడెం వినాయకపురం ముద్దులు గూడెం అచ్యుతాపురం భీముడు గూడెం వంటి గ్రామాలలో మట్టి యదేచిగా లభించడం జరుగుతుంది. ఇటువంటి వనరులు కేవలం ప్రభుత్వ ఆస్తుల కలిగి ఉండటం వీటిని ఆయా మండలంలోని కొందరు అక్రమార్కులు యదేచ్ఛగా రాత్రి పగళ్ళ తేడా లేకుండా రవాణాలు జరిపిస్తున్న అధికారులకు మాత్రం తెలిసిన పట్టించుకునే పరిస్థితి లేదు దీనికి ప్రధాన కారణం ఆయా శాఖలకు అక్ర మార్కులు వివిధ రకాల వస్తువులను ఆహార పదార్థాలను బహుమతులుగా ఇవ్వటమే ప్రధాన కారణం ముఖ్యంగా రెవెన్యూ శాఖ గాని పోలీస్ శాఖ గాని ఇటువంటి వాటికి సమాచారం ఇచ్చిన



GOVERNMENT OF TELANGANA
ROADS & BUILDINGS DEPARTMENT

AGREEMENT

L.S.A.B. No. /S.E./R&B/BKGM/2023-24 Date:- .12.2023

MADE BETWEEN

SUPERINTENDING ENGINEER(R&B)
KHAMMAM CIRCLE

ACTING ON BEHALF OF BY THE ORDER & DIRECTION OF
His Excellency the Governor of Telangana.

M/s KRK Infra Projects(India) Pvt Ltd.,
Wyra Road, Khanapuram Haveli,
Khammam.

To execute the work of

Name of the work: "Providing BT road connectivity to unconnected ST habitations from 1) Maddikonda to Naram varigudem road From km 0/0-2/0 in Aswaraopeta Mandal 2) Nagulapalli-Mukundapuram - Moddulagudem Road from km0/0 - 9/0 in Dammapeta Mandal of Bhadradri Kothagudem District"".

మా పరిధి కాదు మాది కాదంటూ తోసుకొచ్చేసిన సంఘటనలు మండలంలోని అనేకంగా ఉన్నాయి సాక్షాత్తు ప్రభుత్వ చరవాణి నెంబరు 100 కి డయల్ చేసినప్పటికీ అధికారులు స్పందన కరువైందని మండలంలో భారీ స్థాయిలో ప్రచారం కొనసాగుతుంది అలాగే ఇసుక రవాణా రాత్రులు సమయంలో రవాణాల జరిపే సందర్భంలో కొందరు అక్రమార్కులు వివిధ రకాల ప్రదేశాలలో రిక్కు చేయటం సర్వసాధారణమైంది

అక్రమాలు జరిగే సమయాలలో పలు ప్రభుత్వ అధికారులకు సమాచారం ఇవ్వడంతో అట్టి సమాచారం మరల అక్రమా లకు చేరుకోవటం సమాచారం ఇచ్చిన వ్యక్తికి మరలా తెలియటం ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన అధికారులు మౌనాలు వహించడం వెనక రాజకీయ నాయకులు ఉండటంతో అధికారులకు సమాచారం ఇచ్చిన ఫలితం మాత్రం శూన్యం ఇటువంటి అక్రమా లకు చెక్కు పెట్టవలసిన అధికారులే సమాచారం ఇచ్చిన వ్యక్తులను ప్రశ్నించడం మీరు అక్కడికి ఎందుకు వెళుతున్నారు మీకు వేరే పని లేదా అటువైపుకు వెళ్లొద్దు అంటూ సూచనలు సలహాలు సైతం ఇవ్వడం ఆశ్చర్యాన్ని చేస్తుందని మండల ప్రజలు అధికారులపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అశ్వరావుపేట దమ్మపేట ములకలపల్లి చంద్రుగొండ అన్నపరెడ్డిపల్లి వంటి గ్రామాలలో ఇసుక మట్టి అక్రమ రవాణాలపై ఉక్కు పాదం మోపాలని రాజకీయ నాయకుల కు భజన చేయకుండా ఉండాలని యంత్రాంగం ప్రజాస్వామ్యం నీ కాపాడాలని ఆయా మండల ప్రజలు కోరుకుంటున్నారు

## కూరగాయల మార్కెట్ హై లెవెల్ బ్రిడ్జి పనుల కోసం వినతి పత్రం.. గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారధి శర్మ (రాజు పంతులు)

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 23రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి వచ్చిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను గంభీరావుపేట పట్టణ పురోహితులు రాచర్ల పార్థసారధి శర్మ (రాజు పంతులు) కలసి వినతి పత్రం అందించారు అనంతరం రాజు పంతులు మాట్లాడుతూ గంభీరావుపేట లింగన్నపేట ప్రధాన రహదారిపై మానేరు హై లెవెల్ బ్రిడ్జి పనులను సత్వరమే పూర్తిగా అయ్యేలా కృషి చేయాలని ఈ రహదారిపై ప్రక్కన ఉన్న జిల్లాలు సిద్దిపేట కామారెడ్డికి నిత్యం రవాణా పెద్ద ఎత్తున కొనసాగుతుంది గడిచిన వర్షాకాలం లో కురిసిన వర్షాలకు రవాణా పూర్తిగా స్తంభించి ఇక్కడి ప్రజలు చాలా ఇబ్బందులకు గురయ్యారు వచ్చే వర్షాకాలం లోపు ఈ బ్రిడ్జి పనులు పూర్తి అయ్యేలా కృషి చేయాలని బండి సంజయ్ ని కోరారు బ్రిడ్జి తో పాటు గంభీరావుపేట కు ఒక ప్రత్యేక స్థానం గా ఉన్న ఉమ్మడి జిల్లాలోని ఎక్కడ లేని విధంగా ప్రక్కన ఉన్న జిల్లాల నుండి కూడా కూరగాయలు పండించి గంభీరావుపేటకు కూరగాయల ను



తీసుకొస్తారు కానీ కూరగాయలు అమ్ముకునేవారు మాత్రం రోడ్డు పైనే అమ్ముకునే దుస్థితి గతంలో కూరగాయల మార్కెట్ కు రేకుల షెడ్డు ఉండగా దానిని తొలగించి మార్కెట్ సముదాయ భవనం కట్టడానికి భూమి పూజ చేశారు కానీ ఇంతవరకు పనులు ప్రారంభం కాకపోవడం తో కూరగాయలను అమ్మే వారికి ఇబ్బందులు కలుగుతున్నాయి కావున మా ఈ సమస్యలను పరిష్కరించేలా చూడాలని గ్రామ పురోహితునిగా ఈ గ్రామ బిడ్డగా కోరుచున్నాను అన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన తాసిల్దార్ కృష్ణ




వెల్దుర్తి నవంబర్ 23 తెలంగాణ పత్రిక: మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని పలు రైస్ మిల్లులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ కృష్ణ తనిఖీ చేశారు. రైస్ మిల్లు వద్ద నిల్వ ఉన్న దాన్యం లారీలను వెనువెంటనే ఖాళీ చేసి కొనుగోలు కేంద్రాలకు తరలించాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా వెనువెంటనే ధాన్యం కొనుగోలు చేపట్టి రైస్ మిల్లులకు ధాన్యం తరలించాలని ఆయన సూచించారు. రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జయ భరత్ రెడ్డి రాఘవేంద్ర రైస్మిల్ యజమాని శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి



సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 23:రాజన్న సిరిసిల్ల జిల్లా లోని 38వ వార్డు లో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఈ రోజు కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. నరబోయిన నవీన్ కుమార్, కు 60,000/- రూపాయల చెక్కు అందజేయడం జరిగింది. వారి కుటుంబ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కి నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,కి మంత్రి పొన్నం ప్రభాకర్,కు ఆది శ్రీనివాస్, కు కృతజ్ఞతలు తెలిపారు. సిరిసిల్ల పట్టణ 38 వ వార్డ్ ఇంచార్జి పిట్టల శ్రీకాంత్ , ఈగ రాజు, మెర్గు సుధాకర్, కొండి శంకర్, బైరి బాను, నూనె తులసి దాస్, కుమ్మర వేణి శ్రీకాంత్ పాల్గొన్నారు...

# ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల,నవంబర్ 23(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి జగిత్యాల కి ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు పట్ల ధన్యవాదాలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని గతంలో కలిసి జగిత్యాలకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజురుచేయాలని కోరగా,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయగా ధన్యవాదాలు తెలిపారు ఎమ్మెల్యే.అదేవిధంగా కోరగానే జిల్లా కలెక్టర్,జిల్లా అధికారులు,రెవెన్యూ అధికారులు జగిత్యాల రూరల్ మండలం గుట్రాజ్ పల్లి మెయిన్ రోడ్డు పైన ఉన్న 25 ఎకరాల భూమి సర్వే చేసి కాంటూరు మ్యాప్ తో సహా మరియు చల్ గల్ వాలంతరి స్థలాన్ని సైతం విద్యాశాఖ కార్యదర్శి కి పంపించడం జరిగిందనీ రెండింటి లో ఒకచోట నిర్మించడానికి దాదాపు 100 కోట్ల పైన ఖర్చుపెట్టి నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేసిన రేవంత్ రెడ్డి కి జగిత్యాల నియోజకవర్గ,జిల్లా ప్రజల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.అనంతరం జగిత్యాల నియోజకవర్గ పలు అభివృద్ధి పనుల పై ముఖ్యమంత్రి తో చర్చించారు.

# మాలల సింహగర్జన కరపత్రాలు ఆవిష్కరణ...



**-హలో మాల, చలో హైదరాబాద్ కు పిలుపు.**
**-మండల అధ్యక్షుడు రాహుల్.**

తెలంగాణ పత్రిక పోతంగల్ నవంబర్23.పోతంగల్ మండల కేంద్రంలో డిసెంబర్ 1న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ మైదానంలో నిర్వహించే మాలల సింహగర్జన కరపత్రాలను పోతంగల్ మండలమాలమహానాడుఅధ్యక్షుడుసొన్కాంబ్లేరాహుల్ఆధ్వర్యంలోఆవి ష్కరించారు.ఈ కార్యమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... డిసెంబర్ 1న హైదరాబాద్ లో జరిగే మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి మాలలు పెద్ద యెత్తున సభకు తరలిరావాలన్నారు. పోతంగల్ మండలంలోని విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు,యువకులు, పెద్ద ఏత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు బోధన్ డివిజన్ నాయకులు దాసరి శ్యామ్,మండల కార్యదర్శి వీరేశం,మండల ఉపాధ్యక్షులు దేవునలే విద్యాసాగర్, యాదవ్ రావ్,మండల సహాయాక కార్యదర్శి మస్కలే నాగనాథ్, కొడిచర్ల భీమ్ రావ్,సుధాకర్,విలష్,సుభాష్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# 75 ఏళ్ల భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పండుగల నిర్వహించాలి



**-డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**

దుబ్బాక ప్రతినిధి,నవంబర్23(తెలంగాణ పత్రిక):75 ఏళ్ల భారత రాజ్యాంగ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన పండుగల నిర్వహించుకుందామని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పిలుపునిచ్చారు.దుబ్బాక నియోజకవర్గం కేంద్రంలో శనివారం భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారొద్యమ కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తరతరాలుగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలకు చదువు సంపద, ఉద్యోగము ,సామాజిక ఆర్థిక రాజకీయ సమస్త రంగాలలో భాగస్వామ్యం లేకుండా చేసిన మనుధర్మ శాస్త్రాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దగ్ధం చేసి భారత రాజ్యాంగాన్ని అందించాడని తెలిపారు.భారత రాజ్యాంగంతో ఈ దేశ ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావం వచ్చిందని అన్నారు. సమాన హక్కులను కల్పించిన భారత రాజ్యాంగానికి 75 ఏళ్ల సందర్భంగా రాజ్యాంగాన్ని మననం చేసుకుంటూ పొందిన హక్కులను సమీక్షించుకుంటూ అణగారిన వర్గాల ప్రజలలో వెలుగులు నింపిన రాజ్యాంగాన్నిఉత్సవముగానిర్వహించుకోవాలని కోరారు.75 ఏళ్ల రాజ్యాంగ ఉత్సవాలను పురస్కరించుకొని డిబిఎఫ్ నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవం నుండి జనవరి 26 గణతంత్ర వేడుకల వరకు భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారొద్యమాన్ని చేపట్టామని తెలిపారు.ఈ రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారోద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది అమ్మన రామచంద్ర రెడ్డి,పల్లె రామస్వామి గౌడ్,డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్,జిల్లా నాయకులు దత్తం స్వామి,రాజు,కనుకరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



**-క్రీడా పోటీలు కార్యక్రమం**

సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 23:రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని శనివారం రోజున అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలోని దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉదయం 11 గంటలకి జిల్లా సంక్షేమ అధికారిపి.లక్ష్మీరాజం,జ్యోతి ప్రజ్వలన చేసి ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారి పి లక్ష్మీరాజం మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఆనందాన్ని ఇస్తాయని తెలిపారు. అలాగే భవిష్యత్తులో మరింత శక్తితో ముందుకు వెళ్లడానికి ఈ తోడ్పడతాయని తెలియజేయడం జరిగింది. అలాగే గ్రామీణ స్థాయి నుంచి మండల స్థాయి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి వెళ్ళవచ్చు అని సూచించారు. జాతీయ స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రస్థాయిలో ఎంపిక అవడం వలన విద్య ఉద్యోగ ఉపాధి లో మరింత మెరుగైన అవకాశాలు లభిస్తాయని వివరించారు. అలాగే అత్యంత ప్రతిభ చూపిన క్రీడాకారులకు ఉద్యోగాలు స్పోర్ట్స్ మెరిటోరియస్ స్పెషల్ ప్రకటనలు కూడా ఉంటాయని వివరించారు. ఈ సందర్భంగా బధిర, మానసిక, శారీరక, అంధ దివ్యాంగులకు వివిధ రకాలైన క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యారం, షాట్ పుట్, రన్నింగ్, వీల్ చైర్ రన్నింగ్ లాంటి ఆటలను ఆడించడం జరిగింది... ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సమితి నాయకులు మామిడాల నరేష్ మాదాసు రాజేష్ బాబు, వినయ్, రాము, శ్రీనివాస్ పరశు రాములు, సిడిపిఓ లు ఉమారాణి, సుచరిత డిహబ్ కోఆర్డినేటర్ రోజా, సఖి అడ్మిన్ పద్మ, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ పరమేశ్వర్, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ సంతోష్, డిస్టిక్ కోఆర్డినేటర్ పోషణ అభియాన్ బాలకృష్ణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు..

# విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు పెంపుకు కృషి చేయాలి

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**-విధ్యా బోధనలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి**
**-విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి**
**-విద్యాలయాల ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



గంభీరావుపేట, తెలంగాణ పత్రిక నవంబర్ -23ప్రభుత్వ పాఠశాలలో, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు పెంపుకు కృషిచేయాలనీఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గంభీరావుపేట మండల కేంద్రం లోని కే.జీ. టు పీ.జీ మరియు దమ్మన్నపేట లోని తెలంగాణ మోడల్ స్కూల్ %డ% జూనియర్ కళాశాలలను జిల్లా కలెక్టర్ శనీవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను పలు అంశాల పై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. వారి సందేహాలు నివృత్తి చేశారు. పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. విద్యార్థుల హాజరు పై ఆరా తీశారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ అంశాల్లో నిష్ణాతులను చేయాలని సూచించారు. అనంతరం విద్యాలయం ఆవరణలో పరిశుభ్రత పనులు పరిశీలించారు. అనంతరం కిచెన్ లోకి వెళ్లి, కూరగాయలు, పండ్లు ఇతర పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. పలు కూరగాయలు, పండ్ల నాణ్యత లను పరిశిలించారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లోకి వెళ్ళారు. పాఠాలు బోధిస్తుండగా పరిశీలించారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలి

**-సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రామ్**



తెలంగాణ పత్రిక: పానుగల్ మండలం ప్రతినిధితెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ %ద% వర్కర్స్ యూనియన్ పాన్గల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రాన్ని సూపరింటెంట్ గారికి అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము మాట్లాడుతూ. గ్రామపంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలని, ప్రభుత్వం ఈ మధ్య ప్రకటించిన పంచాయతీరాజ్ శాఖ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ఉద్యోగులకు నేరుగా వేతనాలు ఇచ్చే విధంగా గ్రామపంచాయతీ సిబ్బందికి కూడా వేతనాలు చెల్లించాలని. గ్రామపంచాయతీ సిబ్బంది లందరినీ పర్మినెంట్ చేయాలని. వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, రెండవ పిఆర్సి పరిధిలోకి గ్రామపంచాయతీ సిబ్బందిని తీసుకురావాలని, కారోబార్ బిల్ కలెక్టర్లను సహకార దర్శులుగా నియమించాలని ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలని కోరారు, జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని. విలేజ్ వాటర్ అసిస్టెంట్లుగా నియమిస్తున్న సిబ్బందిని అందరికీ సీనియార్టీని పరిగణంలోకి తీసుకొని ఉద్యోగ భద్రత కల్పించి ఇతర శాఖలో చెల్లిస్తున్న వేతనాలను ఇవ్వాలి, విధినిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారని ప్రభుత్వమే ఇవ్వాలి దీని అమలు పోస్ట్ ఆఫీస్ బీమా పథకం ద్వారా వర్తింపజేయాలి, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులు ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి సహజ మరణానికి ఇన్సూరెన్స్ పథకాన్ని ఐదు లక్షలకు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.2011 జనాభా ప్రకారం కాకుండా అవసర ప్రాతిపదికన కార్మికుల్ని తీసుకోవాలి ప్రస్తుతం పనిచేస్తున్న వారందరికీ వేతనాలు పెంచాలి. ఆదాయం ఉన్న పంచాయతీలలో వేతనాలు పెంచుకునేందుకు అనుమతి ఇవ్వాలని. కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎంపీడీవో గారు స్పందించి గ్రామాల్లో పంచాయతీ కార్మికుల మీద జరుగుతున్న దాడులపై చర్యలు తీసుకోవాలని కార్మికులకు రక్షణ కల్పించాలని కోరారు, ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు, ఈ కార్యక్రమంలో సుగ్రీవుడు, నాగన్న, తిరుపతయ్య, రాజు, రంగస్వామి, చందు, నాగులు. గోవిందు. శుక్ర నాయక్. శారద ,శాంతమ్మ. ఎల్లమ్మ, భాగ్యమ్మ కృష్ణమ్మ. తదితరులు పాల్గొన్నారు

# రైతు ముంగిట్లో పశు వైద్య సేవలు - పశు వైద్యులు



జహీరాబాద్ తెలంగాణ పత్రిక నవంబర్ 23 ఝరసంగం మండల పరిధిలోని బార్థిపూర్ గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ , పశు సంవర్ధక శాఖ , డి డి.స్ . కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యం లో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలోఝరసంగం పశు వైద్య అధికారి డాక్టర్.హర్ష వర్ధన్ రెడ్డి మాట్లాడుతు పశువులు రోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్తగా టీకాలు చేసుకోవాలని పాడి రైతులు గోపాల మిత్రా సేవలు వాడుకొని కృత్రిమ గర్భధారణ చేస్కోవాలి పాడి పరిశ్రమ అభ్రిద్ధికి అన్ని విధాల సేవలు అందిస్తాం అని అన్నారు కృషి విజ్ఞాన కేంద్రం పశు సంవర్తక శాస్త్రవేత్త డాక్టర్ కైలాష్ మాట్లాడుతూ పాల ఉత్పత్తి పెంచుకోవాలని మీ పాడి పశువులు అభివృద్ధి చెందాలి అందుకోసం పోషకాలు గల మేత దానా , మినరల్ మిక్చర్ పశు వులకు అందించాలి అని అన్నారు ఈ శిబిరం లో గర్భకోశ చికిత్సలు సాధారణ చికిత్సలు కృత్తిమ గర్భధారణ, దూడలకు నట్టాల నివారణ చేసారు పాడి రైతులకు మినరల్ మిక్సర్ పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో సిబ్బంది గోపాలమిత్ర సూపర్వైజర్ అర్జునయ్య మరియు ఓఎస్ శంకర్ గోపాలమిత్ర లు అశోక్ శ్రీకాంత్ మరియు పాడి రైతులు , గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# మీడియా సమాజానికి అద్దం లాంటిది





**-జిల్లా ప్రెస్ క్లబ్ ను ప్రారంభించిన:కలెక్టర్ ఇలా త్రిపాఠి**

తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 23:శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి చౌరస్తాలో జిల్లా ప్రెస్ క్లబ్ ను ప్రారంభించారు.అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో మంచితో పాటు,కొన్ని లోపాలు ఉంటాయని, వాటిని తమ దృష్టికి తీసుకువస్తే జిల్లా యంత్రాంగం తరఫున తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మీడియా సమాజానికి పారదర్శకంగా, స్ఫూర్తితో పనిచేసి సమాజానికి మంచి చేసేందుకు కృషి చేయాలన్నారు.మీడియా ప్రతినిధులకు సంబంధించిన సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని, జర్నలిస్టుల ఇంటి స్థలాల విషయం తనతో పాటు, రాష్ట్రా రోడ్లు, భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టిలో ఉందని , ఆ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. నల్గొండ జిల్లాకు శాశ్వత ప్రెస్ క్లబ్ భవనం వస్తుందని అన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి యు. వెంకటేశ్వర్లు, నల్గొండ ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,గౌరవాధ్యక్షులు కృష్ణారెడ్డి, ట్రెజరర్ గుండాల యాదగిరి, సీనియర్ పాత్రికేయులు, పలువురు బ్యూరో రిపోర్టర్లు, స్టాఫ్ రిపోర్టర్లు, వీడియో జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాయికోడ్ పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ

తెలంగాణ పత్రిక నవంబర్ 23 రాయికోడ్ పోలీస్‌స్టేషన్‌ను శనివారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి తనిఖీ చేశారు స్టేషన్ పరిసరాలను పరిశీలించి ఎస్సైని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. నేరాలను నియంత్రించడంతో పాటు శాంతి భద్రతలపై ప్రజలకు నమ్మకం కలగాలంటే విజిబుల్ పోలీసింగ్‌తోనే సాధ్యపడుతుందన్నారు. విలేజ్ పోలీస్ అధికారులు, పెట్రో కార్, బ్లూ కోల్ట్ సిబ్బంది తరచూ గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించాలన్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని తెలిపారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. అనంతరం డీఎస్పీ సిసి కెమెరాలు, సిబ్బంది పని తీరును పరిశీలించడంతో పాటు పెండింగ్ ఫైల్స్, చోరీలు, ఐటీ కేసుల స్థితిగతులపై రికార్డులను తనిఖీ చేశారు. కేసుల దర్యాప్తులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ పద్ధతులను పాటించాలన్నారు. పోలీస్‌స్టేషన్ రికార్డులను, పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ రూరల్ సిఐ జక్కుల హనుమంతు , ఎస్ఐ నారాయణ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరణ.





కొడిమ్యాల నవంబర్ 23. ( తెలంగాణ పత్రిక)కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రతిష్ట జరిగి ఒక సంవత్సరం అవుతున్న సందర్భంగా డిసెంబర్ 4,5,6 రోజులలో ఆలయ ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది.ఈరోజు ఆలయ ప్రాంగణంలో కరపత్రము మరియు ప్రచార రథము ప్రారంభించడమైనది. ఇట్టి కరపత్రం పంపిణీ ఆలయ నిర్మాణ కమిటీ,అర్చకులు, ప్రతి గడపగడపకు చేరుకొని బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రిక భక్తులకు అందజేస్తారు. ఇట్టి బ్రహ్మోత్సవాలలో 5.వ తేది స్వామి వారి కళ్యాణం 6.వ తేది రథోత్సవం నిర్వహించడం జరుగుతుంది. కావున దాతలు,భక్తులు, వివిధ జిల్లాల వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరడమైనది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ, అర్చకులు, భక్తులు, దాతలు పాల్గొన్నారు.

# కార్మికులకు మధ్య జన్మదిన వేడుకలను జరుపుకున్న మున్సిపల్ చైర్ పర్సన్



-గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి
-కార్మికుల కష్టాలలో పాలుపంచుకుంటున్న చైర్పర్సన్
-మున్సిపల్ కార్మికుల సంఘం (సిఐటియు ) రాష్ట్ర కార్యదర్శి రాజనర్సు

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 23:కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ తన జన్మదిన వేడుకలను శనివారం మున్సిపల్ కార్మికుల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలను కార్మికుల మధ్య కార్మికులతో పాటు కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందని తాను కార్మికులకు అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్క కార్మికులు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె కార్మికులకు సూచించారు. అనంతరం మున్సిపల్ కార్మిక సంఘం ( సిఐటియు ) రాష్ట్ర కార్యదర్శి రాజనర్సు మాట్లాడుతూ ప్రస్తుత చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి ఈమధ్య కాలంలో సానిటేషన్ లో విధులు నిర్వహిస్తున్న బిక్షపతి అనే కార్మికునికి కంటికి గాయం గాక చైర్పర్సన్ దగ్గరుండి కార్మికుని హైదరాబాద్ తీసుకెళ్లి ఎల్విఆర్ ఆసుపత్రిలో చికిత్స చేయించడం, ఆర్థిక సాయం అందించడం కార్మికులు మరవలేకపోతున్నారన్నారు. ప్రస్తుతం మాకు మున్సిపల్ నుండి ఇచ్చే బట్టలు గాని సబ్బులు ఇంకా ఇతరాత్ర వస్తువులు నాణ్యమైనవి ఇప్పించేందుకు ఆమె కృషి చేస్తున్నారని, కార్మికులకు ఏ చిన్న సమస్య వచ్చినా ఆమె వెంటనే స్పందించి మా వద్దకు వచ్చి సమస్యను పరిష్కరిస్తూ ఆర్థిక సహాయాన్ని సైతం అందిస్తూ మమ్మల్ని తమ కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్నారు అన్నారు. పేదల ప్రజల (కార్మికుల ) కోసం కష్టపడుతూ పేద ప్రజల మధ్య ఉండే ఇలాంటి నాయకురాలు ముందు ముందు మరిన్ని పదవులు పొంది పేదలకు సాయం చేయాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అనుష ప్రసన్న, పాత శివ కృష్ణమూర్తి,పంపరి లతా శ్రీనివాస్, లద్దు మొయినుద్దీన్, సలీం, అంజద్, మున్సిపల్ కార్మిక నాయకులు ప్రభు, ప్రభాకర్ మున్సిపల్ కార్మికుల పాల్గొన్నారు.

# మాలల సింహగర్జన పోస్టర్ల ఆవిష్కరణ



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 23నిజామాబాద్ నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శనివారం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ గైని గంగారాం ఆధ్వర్యంలో హైదరాబాదులో డిసెంబర్ 1న జరగనున్న మాల సింహగర్జన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కేశపల్లి రవి,సమితి కో-కన్వీనర్ నిరడి లక్ష్మణ్, సుంకరి మోహన్,పులి జైపాల్, బంగారు సాయిలు,విజయ్ కుమార్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



పాలకుర్తి నవంబర్ 23(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన కన్న బోయిన (నాంపల్లి) రమేష్ ఈ నెల 08 వ తేదీన మృతిచెందిన విషయం తెలుసుకుని శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుని తల్లి ఎల్లమ్మ, మృతుని భార్య అనిత, రాములు, రిటైర్డ్ డాక్టర్ గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సునీల్ మహేజన్, మామిండ్ల యాకయ్య, కత్తుల నరేష్, పసులాది ప్రశాంత్, నాయాల హరీష్, యాటాల ప్రేమ్ జిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిభట్ల మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యం



-ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి

ఆదిభట్ల మున్సిపాలిటీ నవంబర్ 23 (తెలంగాణ పత్రిక):-ఆదిభట్ల మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అని ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం రోజు ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగర కలాన్ (5వ వార్డు) లో కచ్చిర్ నుండి లట్టుపల్లి రవీందర్ రెడ్డి ఇంటి వరకు 10 లక్షల రూపాయలతో సిసి రోడ్డు,మరో 10 లక్షలతో రూపాయల అండర్ డ్రైనేజీ పనులను మర్రి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఆదిభట్ల మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. దశలవారీగా ఆదిభట్ల మున్సిపాలిటీని అభివృద్ధి పరుస్తానన్నామని ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కామండ్ల యాదగిరి,కౌన్సిలర్ వనం శ్రీనివాస్,మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,స్థానిక నాయకులు గుబ్బ రాజు,శిగ మహేందర్,శ్రీనాథ్,కాకిమహేందర్,జంగమ్మ,నాగమ్మ,శిగ జంగమ్మ,శ్రీకాంత్,అర్జున్,రమేష్ మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించిన ఎంపీ డీకే అరుణ

-తెలంగాణలో దేవాలయాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచన



"దేవాలయాల జోలికొస్తే ఊరుకునేది లేదు" – ఎంపీ డీకే అరుణ షాద్ నగర్, నవంబర్ 23 (తెలంగాణ పత్రిక ):షాద్ నగర్ పట్టణంలోని జానంపేట బస్తున్న దేవాలయంలో శివలింగం ధ్వంసమైన ఘటనపై ఎంపీ డీకే అరుణ శుక్రవారం దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో దేవాలయాలపైజరుగుతున్నదాడులనుతీవ్రంగాఖండించారు.ఆమెపేం "స్నాదేమిటంటే,"హిందువులమనభావాలను దెబ్బతీసే విధంగా తెలంగాణలో ఇన్ని దాడులు జరుగుతుండడం బాధాకరం. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకుందో ప్రజల ముందు స్పష్టంగా చెప్పాలి. దేవాలయాలపై ఇలాంటి చర్యలు మళ్లీ పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి. ప్రతి దేవాలయంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం అత్యవసరం."ఎంపీ అరుణ, పోలీసు అధికారులను కలుసుకుని ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలమూరు ప్రాంతానికి చెందిన నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, చెంది మహేందర్ రెడ్డి, ఆకుల ప్రదీప్, చెట్ల వెంకటేష్, భూపాల చారి, మోహన్ సింగ్, మనోహర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి. కుదుముల బాలరాజ్, మురళి, వెంకటేష్, మహేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, దొడల వెంకటేష్, మహేష్, గణేష్, కానకు శివ, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఎంపీ అరుణ హిందువుల భక్తి స్థలాలపై జరుగుతున్న దాడులను సీరియస్‌గా తీసుకోవాలని, ఇలాంటి చర్యలు మానుకోవాలని హెచ్చరించారు.

# సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-కొత్త నంబర్ల నుండి వచ్చే కాల్స్, లింక్స్, ఏపీకె మెసేజ్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలి.
-పోలీస్ యూనిఫామ్ తో ఎవరైనా వీడియో కాల్స్ చేసి డిజిటల్ అరెస్ట్ అంటే స్పందించకండి.
-సైబర్ నేరాల పట్ల అప్రమత్తతే ఆయుధం, సైబర్ నేరాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930 కి కాల్ చేయండి.
-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.,



సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 23:రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తతే ప్రధాన ఆయుధం అని, సైబర్ నేరాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930 కి కాల్ చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు.మొబైల్ ఫోన్ కి ఆఫర్లు, డిస్కౌంట్ల పేరుతో వచ్చే లింక్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని,అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే మెసేజ్ లకు,కొత్త నంబర్ల నుండి వచ్చే ఏపీకె ఫైల్స్ డౌన్ లోడ్ చేస్తే మీ మొబైల్హ్యాక్ అయ్యే అవకాశం ఉన్నందున వాటి పట్ల స్పందించవద్దు,సైబర్ మోసగాళ్లు మిమ్మల్ని ట్రాప్ చేయడానికి %ఙ% ఫ్లీస్ చేయడానికి విభిన్నమైన కార్యనిర్వాహణతో బయటకు వస్తున్నారని, వాటిని కట్టడికి అప్రమత్తత, అవగాహనే ఆయుధం అని తెలిపారు.పోలీస్ యూనిఫాంతో ఎవరైనా వీడియో కాల్స్ చేస్తే కంగారు పడొద్దని,డిజిటల్ అరెస్ట్ అంటూ దబాయిస్తే స్పందించవద్దని, కేంద్ర దర్యాప్తు సంస్థలు,పోలీసుల పేరుతో వచ్చే కాల్స్ పట్ల జాగ్రత్త వహించాలని,అసలు డిజిటల్ అరెస్ట్ అనే పద్ధతి లేనే లేదు అట్టి కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.సామాజిక మాధ్యమాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల తీయని మాటల వలలో పడి వ్యక్తిగత విషయాలు, ఫోటోలు అస్సలు ఇవ్వవద్దని,వ్యక్తి గత విషయాల్లో ఎట్టి పరిస్థితుల్లో ఏమరుపాటుగా ఉండవద్దని ,సోషల్ మీడియా అకౌంట్స్ కి తప్పని సరిగా ప్రొఫైల్ లాక్ పెట్టుకోవాలని, సోషల్ మీడియా వేదికగా వేధిస్తే తక్షణమే పోలీస్ వారిని స్పందించాలని తెలిపారు.సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు.1. లోన్ యాప్ లకు దూరంగా ఉండాలి.2. కస్టమర్ కేర్ నంబర్లను గూగుల్ లో అస్సలు వెతకవద్దు. ఆయా సంస్థల అధికారిక వెబ్ సైట్ నుంచి మాత్రమే కస్టమర్ కేర్ నంబర్లను పొందాలి.3.అపరిచిత నంబర్ల నుంచి ఫేస్ బుక్, వాట్సాప్ ద్వారా వచ్చే వీడియో కాల్స్ కు స్పందించవద్దు.4. లాటరీ ఆఫర్లంటూ వచ్చే మెసేజ్ లను నమ్మవద్దు.5.అన్ వెరిఫైడ్ యాప్స్, వెబ్ సైట్స్ అందించే ప్రకటనలు నమ్మవద్దు. వారిచ్చే మోసపూరిత ఆఫర్లకు స్పందించి మోసపోవద్దు.6.%ూఆ, 99ఖిషిఏవం, ఖీఖ్ఖజుఖిఎఔఖిఐఎ%ం% లాంటా యాప్స్ లలో ఆర్మీ సోల్జర్లం, ఆఫీసర్లం అంటూ ఎవరైన సంప్రదిస్తే నమ్మి మోసపోవద్దు.7. ఈజీ రిటర్న్స్, కమిషన్ బేస్డ్ సైట్లలో పెట్టుబడి పెట్టవద్దు.8. పాస్వర్డ్, ఓటీపీ, పిన్ లాంటివివరాలనుఎట్టిపరిస్థితుల్లో ఎవరికీ షేర్చేయవద్దు.9.మీకు లాటరీ తగిలిందంటూ ఎవరైనా మెసేజ్ చేసినా, మెయిల్ పంపించినా స్పందించవద్దు.10.ఒక పోలీసు అధికారి పేరుతో మీకు ఫోన్ చేసి మీ ఆధార్ గురించి మాట్లాడితే స్పందించకండి ఇది ఒస్కామ్..11. మీరు 'డిజిటల్ అరెస్ట్'లో ఉన్నారని వారు మీకు చెబితే, స్పందించవద్దు.ఈది ఒక స్కామ్.12. మీ కోసందిద్దేశించిన లేదామీరు పంపిన ప్యాకేజీలో ద్రగ్సునుగొనబడిందనివారుమీకుచెబితే,ప్రతిస్పందించవద్దు.ఇదిఒకసా మ్.13.ఎవరైనా మీకు కాల్ చేసి, వారు పొరపాటున మీ %ూ× ×ణ%కి డబ్బు పంపారని ఆయన వారు తమ డబ్బును తిరిగి ఇవ్వాలని కోరితే, ప్రతిస్పందించవద్దు. ఇది ఒక స్కామ్.సైబర్ నేరాలకు గురి అయితే వెంటనే 1930 నంబర్ కు ఫోన్ చేయాలి. లేదా %ఃఖ్ఖఃఎఎవఖిఞిఖిఐఎ.స్రజీఏ.జూ% వెబ్ సైట్లో రిపోర్ట్ చేయాలి.

# మాలల సింహగర్జన సభను జయప్రదం చేద్దాం



-మాల మహానాడు మండల అధ్యక్షులు బదుగు శంకర్, నియోజకవర్గ నాయకులు దాసరి రామారావు.

చంద్రుగొండ మండలం నవంబర్ 23 ( తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల ప్రధాన సెంటర్లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. డిసెంబర్ ఒకటో తారీకున మండలంలో ఉన్న మాలలంతా హైదరాబాద్ కు కదలి రావాలని, ఐక్యత, పోరాటాల ద్వారా మాలల హక్కులు సాధింపబడతాయని.. భారత రాజ్యాంగాన్ని, పెరిగిన షెడ్యూల్ కులాల జనాభా కనుగుణంగా రిజర్వేషన్లు పెంచాలని, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని. మతోన్మాద ఎత్తుగడలను చిత్తు చేయడమే లక్ష్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ మాల మహానాడు సభ్యులు బదుగు చిన్న ఎల్లయ్య, లాజరస్, తలారి వెంకటేశ్వర్లు, తలారి రాంబాబు, తంబళ్ల మంగయ్య, తలారి నాగరాజు తాళ్లపల్లి వెంకట్ నర్సు, అల్లి ప్రసాద్, బదుగు రామారావు అంబేద్కర్ యూత్ సభ్యులు ఇల్లంగి బాలకృష్ణ, బదుగు గణేష్, తలారి మధు, బదుగు లక్ష్మణరావు, బదుగు అఖిల్, తదితరులు పాల్గొన్నారు..

# గూడూరు గ్రామ పంచాయతీ లోని వీధి శునకాల తరలింపు.



-మేజర్ గూడూరు గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- అక్టోబర్ 23. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మేజర్ గూడూరు గ్రామ పంచాయితీలోని, వీధి శునకాల స్వైర విహారం రోజు రోజుకు శృతిమించడంతో, గ్రామ ప్రజలు భయ భ్రాంతులకు గురి అయ్యారు. అందులోని కొన్ని పిచ్చి శునకాలు ప్రజలను గాయపరచడంతో, గ్రామ ప్రజలు మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి అట్టి శునకాలను బందించి, శునకాలను తీసుకెళ్లే వాళ్లకు సమాచారం ఇచ్చి, వారు తక్షణమే శునకాలను పట్టుకెళ్ళే విధంగా చర్యలు చేపట్టడంతో .. గ్రామ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఆనందం వ్యక్తం చేశారు. తదానంతరం ప్రజల ఇబ్బందులను తెలుసుకొని, తక్షణమే చర్యలు చేపట్టి, గ్రామ ప్రజలకు సేవ చేయాలనే దృక్పథం ఉన్న ఇలాంటి వ్యక్తులనే, గ్రామ పంచాయితీ సర్పంచ్ గా ఎన్నుకుంటే, మునుముందు అభివృద్ధి పథంలో పయనిస్తామని గూడూరు గ్రామ ప్రజలు, రాజకీయ విశ్లేషకులు, మేధావులు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ శునకాల నుండి ఉపశమనం పొందామని చెబుతూనే.. అడిగిన వెంటనే స్పందించి, సత్వరంగా చర్యలు చేపట్టిన, మేజర్ గూడూరు పట్టణ మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ ను అభినందిస్తూ.. కృతజ్ఞతలు తెలియజేశారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ....

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్



కొడిమ్యాల నవంబర్ 23.తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీ, ల్యాబ్ మరియు డెలివరీ రూమ్, ఐ ఎల్ ఆర్ లను పరిశీలించారు. రికార్డు, రిజిస్టర్ లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని, ప్రజలకి కావలసిన వైద్య పరీక్షలు అన్నీ చేయాలని, లేబర్ రూమ్ పరిశుభ్రంగా ఉంచాలని, వ్యాక్సిన్ టెంపరేచర్ మెయింటైన్ అయ్యేలా చూడాలని తెలిపారు. అనంతరం కొడిమ్యాల ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించి చిన్నపిల్లలకు ఇచ్చే టీకాలను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఏఎన్ఎంలు, ఆశాలు సమయపాలన పాటించాలని చెప్పారు. రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించి అక్కడి నుండి నాచుపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. నాచుపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఎంక్వాస్ (ఎన్ క్యూ ఏ ఎస్.) కు ఎంపికైన సందర్భంగా ఆరోగ్యం సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేసే విజయం సాధించాలని, రికార్డులు, రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోగలరని తెలిపారు. అక్కడే జరుగుతున్న చిన్నపిల్లల టీకాల కార్యక్రమాన్ని కూడా పరిశీలించారు. చిన్నపిల్లలకు టీకాలను జాగ్రత్తగా వేయాలని ఎలాంటి ఇబ్బందులను తలెత్తకుండా చూసుకోవాలని టీకాలు వేసుకున్న వారి వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కే. ప్రమోద్ కుమార్, మండల వైద్యాధికారిని డాక్టర్ ఈ పరమేశ్వరి, డిపిఒ ఎన్సీడీ రవీందర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్, సూపర్వైజర్ వెంకట నరసమ్మ, ఫార్మసిస్టు శ్రీలత, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్ మరియు ఏఎన్ఎంలు,ఆశాలు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహాస్వామి వారికి నిత్య కళ్యాణం



తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 23 శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రం నందు శనివారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి రామాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజినేయచార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కళ్యాణం లో పాల్గొన్న దంపతులు నరసింహారావు, వంశి సాయి, వెంకటేశ్వరరావు, భాస్కర్ రావు దంపతులు వారలు పాల్గొన్నారు.

## ఆసాములకు యారన్ బ్యాంకు ప్రకటించడం సంతోషకరం...

### - సమన్వయ కమిటీ ఆ సామల సభ్యులతో సమావేశం.

సిరిసిల్ల,తెలంగాణ పత్రిక నవంబర్ 23:శనివారం రోజున గణేష్ నగర్ చౌరస్తా కాడ ఆసాముల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఆ సామల సంఘం ఆఫీసులో 20 తారీకున బుధవారం బహిరంగ సభలో ఆసాములకు యారన్ బ్యాంకు ప్రకటించడం జరిగింది దానికి కృతజ్ఞతగా శనివారం రోజున ఆసాముల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో స్వీట్లు పంచుకొని సీఎం కృతజ్ఞత తెలపడం జరిగింది యారన్ బ్యాంకు ప్రకటించడానికి. ఉప ముఖ్యమంత్రి విద్య శాఖ మంత్రి భట్టి విక్రమార్క, మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరావు, స్థానిక నేతలు కేకే మహేందర్ రెడ్డి, వేములవాడ శాసనసభ్యులు ఆది సీనన్న మరియు ఆర్టీసీ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి శ్రీధర్, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మంత్ర వర్యులువ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వరరావు, మంత్రివర్యులు కొండా సురేఖ, ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ జిఎం అశోక్ రావు, యారం బ్యాంకు ప్రకటించడం వెనుక అందరి సహాయ సహకారాలు మరువలేనివి స్త్రీమంత్రుల అందరికీ కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము మీ మేలు మర్చిపోలేము ఇంకొక విషయం కరెంటు సమస్య మీద 80% లుములు బంద్ ఉన్నాయి. ఈసాంచల మీద ఆసామి కార్మికుడు వార్ ఫర్ వై పని అమాలి కండిల వాళ్లు జాపర్లు వడ్రంగి కమ్మరి మొత్తం వ్యవస్థ ఆధారపడి ఉంది కాబట్టి మంత్రివర్యులు విద్యుత్ శాఖ మాత్యులు బట్టి విక్రమార్క, అయ్యా మా సమస్య కరెంటు ఈ సమస్యను తీర్చి సిరిసిల్ల ప్రజలను కాపాడావలసిందిగా కోరుచున్నాము మరియు ఆసాములకు తెలియజేయునది ఏమనగా మీరు జోలి శాఖలో ఆర్డర్ కాపీ తీసుకొని యారన్ బ్యాంకు ద్వారా యారం తీసుకొని సొంతంగా తయారు చేసుకుంటానికి ప్రయత్నం చేయాలి మళ్లీ యజమాని దగ్గరికి పోతే ఎప్పటి చిప్ప అక్కడనే ఉంటది అయ్య యజమానులకు నమస్కారం చేసి



తెలియజేయందేమనగా మేము గత 30 40 ఏళ్ల సంధి మీకు విధేయులుగా మీకు మేము మిత్రులుగా సేవకులుగా ఉన్నాము అయ్యా మా కాళ్ళ మీద మేము నిలబడే టైం వచ్చింది మాకు మీ సహాయ సహకారాలు అవసరం మాకు ఈ సహాయం చేసి మాకు మేము గా సంతంగా చేసుకుంటానికి మాకు మీ సహాయం అవసరం చేస్తారని ఆశిస్తూ ఆసాములను మీ దగ్గర నుంచి విడుదల చేయవలసిందిగా కోరుచున్నాము మాకు మీరు మీకు మేము నమస్కారం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. సిరిసిల్ల రవీందర్ చేర్యాల అశోకు మండల రాజు సాగర్ గాజుల శంకర్ దూస అశోకు ఆమంచి సదానందం అడ్డగట్ల భాస్కర్ సత్తిరెడ్డి, జిందం, కార్తీక్, పోరండ్ల భాస్కర్, గాజుల నరేష్ ,సిరిసిల్ల శ్రావణ్ కుమార్, పులి ఎల్లయ్య, పోచమల్లు, కోడం రవి, బైరి వెంకటరమణ, ఆ సాములు అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

## బండి సంజయ్ కి వినతి పత్రం...



### -ఆదర్శ ఆటో యూనియన్ గంభీరావుపేట ఆధ్వర్యంలో..

(గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 23) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు వచ్చిన కేంద్ర హోమ్ శాఖ సహాయ శాఖ మంత్రి సంజయ్ ని గంభీరావుపేట ఆదర్శ ఆటో యూనియన్ సభ్యులు కలసి వినతి పత్రం అందించారు అనంతరం వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల జీవనోపాధి కొరకై రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని రాష్ట్ర ప్రభుత్వము ఆటో డ్రైవర్ల పొట్ట కొట్టకూడదు అని మహాలక్ష్మి పేరుతో మహిళా సోదరీమణులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించింది అట్టి ఉచిత బస్సు ప్రయాణం వలన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి ఆటోలకు జీవనోపాధి లేకుండా పోయింది ప్రభుత్వము ఉచిత బస్సు ప్రయాణము వలన ఆటోలకు జీవనోపాధి కోసం జీవన భృతి ఇస్తామని చెప్పారు కానీ ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రకటన చేయలేదు. మీరు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటో డ్రైవర్ల కొరకు జీవనోపాధికై జీవనభృతి ఇప్పించడం కోసము రాష్ట ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి మాకు అట్టి సహాయం అందించేలా కృషిచేసి ఆటో డ్రైవర్ కుటుంబాల కాపాడాలని కోరుకుంటున్నామని అన్నారు వినతి పత్రం అందించిన వారిలో ఆదర్శ ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు గుడికాడ మహేష్ బాలకృష్ణ భూమయ్య ప్రవీణ్ తో పాటు ఇతరులు ఉన్నారు

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన శ్రీనివాస్ రెడ్డి

చేగుంట నవంబర్ 23 (తెలంగాణ పత్ మండల కేంద్రంలో శనివారం బోనాల గ్రామానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిది లోని బోనాల గ్రామనికి చెందిన మటం దశరథం లబ్ధిదారులకు 60,000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని అన్నరు ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ మండల్,జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్,మాజీ ఎంపీపీ మసుల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ కాషాబోయిన భాస్కర్, ఓబీసీ సెల్ అన్నం ఆంజనేయులు,ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిరుగోజీ నర్సింలు, కిసాన్ సెల్ సిహెచ్ శ్రీనివాస్ పట్టణ యూవ నాయకులు సంద్రుగు



శ్రీకాంత్,దుబ్బాక యూత్ అధ్యక్షులు సాయికుమార్ గౌడ్,అమర్ రెడ్డి,సోలిపేట ప్రసాద్ రెడ్డి, పద్మ రెడ్డి, ఫిషర్ఎన్ సోమా వెంకటేష్,,సినియర్ నాయకులు ఆగమయ్య మహేష్ బోనాల గ్రామ అధ్యక్షుడు పుల్లూరి రమేష్, సాయి రేవంత్ చిన్నసాయి వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 05 గురికి జైలు శిక్ష, 19 మందికి జరిమానా




### -వేములవాడ పట్టణ సి.ఐ వీరప్రసాద్.

మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు.వేములవాడ, తెలంగాణ పత్రిక నవంబర్ 23:వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 24 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శనివారం కోర్టులో ప్రవేశపెట్టగా 24 మందిలో ముగ్గురికి ఒక రోజు జైలు శిక్ష,1000 రూపాయల జరిమాన,ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష,1500 రూపాయల జరిమాన,19 మందికి ఒక్కక్కరికి 1500 రూపాయల జరిమాన విధిస్తు వేములవాడ %జీఖీజవీ% మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి శనివారం రోజున తీర్పు వెల్లడించినట్లు టౌన్ సి.ఐ శనివారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ సి.ఐ ,ట్రాఫిక్ ఎస్.ఐ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ...ప్రతి రోజు పట్టణ ప్పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మాస్టర్ ట్రెయినర్లకు శిక్షణ పూర్తి



### -ఆన్లైన్లో డేటా ఎంట్రీ షురూ
### -అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ -23సమగ్ర ఇంటింటి కుటుంబ (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల) సర్వేలో భాగంగా సర్వే పూర్తయిన కుటుంబాల యొక్క సమాచారాన్ని కంప్యూటర్ ఆన్లైన్ సాఫ్ట్వేర్ లో నమోదు చేసేందుకు మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ పూర్తి చేశామని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లాలోని 28 మంది మాస్టర్ ట్రైనర్లకు సర్వేలో సేకరించిన డాటా ఆన్లైన్లోనమోదుచేసేవిధానంపైశనివారంఅదనపుకలెక్టర్,జిల్లాప్రణాళి కఅధికారిశ్రీనివాసాచారిశిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.ప్రతి మండలానికి ఇద్దరు అలాగే ప్రతి మున్సిపాలిటీకి నలుగురు చొప్పున మొత్తం 28 మంది మాస్టర్ ట్రెయినీలకు రాజన్న సిరిసిల్ల కేంద్రంలో శిక్షణ పూర్తి చేశామని వివరించారు.అనంతరం మాస్టర్ ట్రైనర్లు మండల కేంద్రాలు, జిల్లాలోని ఆయా మున్సిపాలిటీల్లో ఎంపిక చేసిన 480 మంది ఆపరేటర్లకు సర్వేలో భాగంగా సేకరించిన అంశాల డాటా ఎంట్రీ పై శిక్షణ ఇచ్చారని తెలిపారు.శిక్షణ పొందిన ఆపరేటర్లు డాటా ఎంట్రీ శనివారం(ఈ రోజు) నుంచి జిల్లాలో ప్రారంభించారని వెల్లడించారు.

## గీతాంజలి హై స్కూల్ లో ఫ్రూట్స్ డే సెలబ్రేషన్స్



నర్సంపేట నవంబర్ 23( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో వారాంతపు కార్యక్రమాలలో భాగంగా ఫ్రూట్స్ డే ను ఘనంగా నిర్వహించారని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు వివిధ ఫ్రూట్స్ వేషధారణలో వచ్చి ఆ ఫ్రూట్స్ యొక్క ప్రాముఖ్యత మరియు అందులో లభించే విటమిన్ ల గురించి చాలా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ.. మన నిత్య జీవితంలో ఫ్రూట్స్ తినడం వల్ల కలిగే లాభాలు దానివల్ల లభించే విటమిన్ ల వల్ల మన ఆరోగ్యం నిలకడగా ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమని పిలుపునిచ్చారు. విద్యార్థులందరూ తప్పకుండా ప్రతిరోజు ఫ్రూట్స్ తినాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ వేములపల్లి సుబ్బారావు , ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్, ఇంచార్జ్ రాధ, ఉపాధ్యాయులు శ్రీలత, చందన, యాస్మిన్, వీణ, పింకి, శారద, ఉమా, వెన్నెల మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీజేపీకే పట్టం కట్టిన మహారాష్ట్ర ప్రజలు

### - బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట నవంబర్ 23( తెలంగాణ పత్రిక ప్రతినిధి)ఈరోజు వెలువడిన మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలలో భారతీయ జనతా పార్టీ మరోసారి గెలిచి అధికారంలోకి రావడంతో నర్సంపేట వరంగల్ రోడ్డు చౌరస్తాలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో టపాసులు పేలిచి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్న బీజేపీశ్రేణులుఈసందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... మోదీ , దేశాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రదేశాలకు దీటుగా మన భారతదేశంలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని తెలియజేశారు. ఈ రోజున ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా భారతీయ జనతా పార్టీ అవతరించిందని, అలాగే ప్రపంచంలోనే గొప్ప నాయకుడు భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ అని తెలియచేశారు. మహారాష్ట్రలో భారతీయ జనతా పార్టీ గెలుపు మోడీ చేస్తున్న అభివృద్ధికి నిదర్శనమని తెలియజేశారు. అలాగే ఉత్సాహంతో తెలంగాణ రాష్ట్రంలో అలాగే నర్సంపేట నియోజకవర్గంలో కూడా జరగబోయే అన్ని ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ప్రజలు ఓటు వేసి భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకువస్తారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం ఆంజనేయులు, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు బాణోత్ వీరన్న, జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, నర్సంపేట మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి,



దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్, ఖానాపురం మండల ప్రధాన కార్యదర్శులు జల్లి మధు మరియు పాపయ్య, నూతనకంటి శ్రీనివాస్, నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి తడుక వినయ్, మహిళా మోర్చా జిల్లా నాయకురాలు సూత్రపు సరిత, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, మాజీ వార్డ్ మెంబర్ పొదిళ్ల రామచందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్, ఖానాపురం మండల నాయకులు రాదారపు అశోక్, జిల్లా యువ మోర్చా నాయకులు ఎర్ర రాజ, పల్లంకొండ శ్రీను మరియు అన్వేష్, మల్యాల సాంబమూర్తి, శివాంజన్ సింగ్, విజయ్ సింగ్, తౌటం నిశాంత్, బానోత్ రాజేందర్, తప్పెట్ల సతీష్, బట్టు మదన్, కందికొండ శ్రీను, సామల ప్రవీణ్, భక్తుల నాగరాజు, లవన్, విజయ్, రవీంద్ర చారి, రాజు, యువ మోర్చా నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల చదవు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని





### -గిరిజన సంక్షేమ శాఖా ఉప సంచాలకులు ఆర్ రమాదేవి

కొంరంభీమ్ ఆసిఫాబాద్ నవంబర్ 23,తెలంగాణ పత్రికఆసిఫాబాద్ కేంద్రం లో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసతి గృహ అధికారుల సమీక్షా సమావేశం ప్రభుత్వ ఆశ్రమ గిరిజన పాఠశాల బాలురు ఆసిఫాబాద్ లో నిర్వహించడం జరిగింది, ఈ సమావేశం లో పాల్గొన్న వసతి గృహ అధికారులను ఉద్దేశించి గిరిజన సంక్షేమ శాఖా ఉప సంచాలకులు కుంరం భీమ్ ఆసిఫాబాద్ ఆర్. రమాదేవి మాట్లాడుతూ కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లోని మొత్తం 52 వసతి గృహాలో నాణ్యమైన భోజనం అందించాలని. ముఖ్యంగా ప్రధానోపాధ్యాయులు వసతి గృహ అధికారులు హెడ్ క్వార్టర్ మైంటైన్ చేయాలనీ అక్కడే ఉండి విద్యార్థుల చదువు, ఆరోగ్యం పట్లా శ్రద్ధ వహించాలని పదవ తరగతి లో ఈ సారి వంద శాతం ఉతిర్ణత సాధించాలని, దాని కోసం వంద రోజుల ప్రణాళిక స్పెషల్ యాక్షన్ ప్లాన్ అములు చేయాలనీ,జీసీసీ నుండి వచ్చే సరుకులు చూసి నాణ్యమైనవి ఉంటేనే తీసుకోవాలని లేకుంటే తీసుకోవద్దని చెప్పారు. సకాలంలో సెలబస్ పూర్తి చెయ్యాలని ఎట్టి పరిస్థితి లో వసతి గృహ విద్యార్థులకు బయటి నుండి వచ్చే తిను బండారలు అనుమతి ఇవ్వకూడదని వంట శాలలో పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు ఇట్టి సమావేశంలో పిఏంఆర్సి ఏసిఏంఓ పూర్కా. ఉద్ధవ్, జిల్లా క్రీడల అధికారి బి. మినారెడ్డి గారూ జీసీడిఓ కే,శకుంతల కాగజనగర్ ఏ టి డి ఓ ఖమర్ హుసేన్. జైనూర్ ఏ టి డి ఓ శ్రీనివాస్, ఆసిఫాబాద్ ఏ టి డి ఓ చిరంజీవి పాల్గొన్నారు.

## ఈనెల 27న నారాయణఖేడ్ నుండి అరుణాచలం కు సూపర్ లగ్జరీ బస్సులు.

### -డిపో మేనేజర్ మల్లేష్

రేగోడు నవంబర్ 23: తెలంగాణ పత్రిక: ఈనెల 27న బుధవారం సాయంత్రం నారాయణఖేడ్ డిపో నుండి అరుణాచలం గిరి ప్రదక్ష నకు స్పెషల్ సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరుతాయని నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేశం తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ



బస్సు వేలూరు గోల్డెన్ టెంపుల్ కాణిపాకం సిద్ధి వినాయక గణపతి అలంపురం జోగులాంబ తల్లి శక్తిపీఠం దర్శనం చేసుకోవచ్చున్నారు, సూపర్ స్పెషల్ లగ్జరీ బస్సు బుకింగ్ కోసం పిఆర్ఓ పాండు 9441071134, డిపో మేనేజర్ మల్లేశం బుకింగ్ ఇన్చార్జి , కు సాంప్రదించాలన్నారు, రాను పోను రూ 4, 500 చార్జి ఉంటుందన్నారు.

# రూ.23 కోట్ల కేంద్ర నిధులతో గంభీరావుపేటలో అభివృద్ధి పనులు ప్రారంభం

**-లింగన్నపేట నుండి కోరుట్లపేట వరకు నిర్మించిన రోడ్డును ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

**-గంభీరావు పేట నుండి మల్లారెడ్డిపేట వరకు రూ.8.30 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభం**

**-కాంగ్రెస్ సైతం బిఆర్ఎస్ బాటలోనే నడుస్తోందన్న బండి సంజయ్**

**-తెలంగాణ సొమ్మును ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలకు ఖర్చు చేస్తున్నారని మండిపాటు**

**-హామీల అమలులో మొండి చేయి చూపుతున్నారని ధ్వజం**









సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 23:కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేట మండలంలో రూ.23 కోట్ల కేంద్ర నిధులతో అభివృద్ధి పనులను శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా లింగన్నపేట నుండి కోరుట్లపేట వరకు నిర్మించిన రోడ్డును బండి సంజయ్ ప్రారంభించారు. అట్లాగే గంభీరావుపేట నుండి మల్లారెడ్డిపేటకు వెళ్లే దారిలో రూ.8.30 కోట్ల కేంద్ర నిధులతో నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని సైతం కేంద్ర మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గంభీరావుపేట లోని ఎల్లమ్మ దేవాలయం వద్ద బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే...గతంలో గంభీరావుపేట ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు లింగన్నపేట నుండి కోరుట్లపేట వరకు రూ.15 కోట్ల వ్యయంతో రోడ్డును నిర్మించాం. అట్లాగే గంభీరావు పేట నుండి మల్లారెడ్డిపేట వరకు రూ.8.30 కోట్ల వ్యయంతో నూతనంగా బ్రిడ్జిని నిర్మించాం. ఈరోజువాటినిప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది.గతంలోనూకేంద్ర ప్రభుత్వం సిరిసిల్ల నియోజకవర్గ అభివృద్ధికి ఎన్నో నిధులిచ్చింది. అయితే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం తమ సొమ్ముగా ప్రచారం చేసుకున్నాయి. రాజకీయ వైషమ్యాలతో గత ప్రభుత్వం కుట్రలు చేసింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ తోవలో నడుస్తోంది. రాజకీయ వైషమ్యాలు సృష్టించి అభివృద్ధి జరగకుండా చేస్తోంది. కేంద్రంతో వైరంపెట్టుకుంటోంది. పేరు ప్రఖ్యాతుల కోసం మొండి పట్టుకు పోయి షో పొలిటిక్స్ చేస్తోంది. ఇది మంచి పద్దతి కాదు. మితిమీరి విమర్శలు చేసి తెలంగాణ ప్రజలకు అన్యాయం చేయొద్దని కోరుతున్నా.తెలంగాణ సొమ్మును ఇతర రాష్ట్రాల ఎన్నికల కోసం ఖర్చు పెట్టడం ఏ మాత్రం మంచి పద్దతి కాదు. గతంలో కేసీఆర్ తెలంగాణ డబ్బును పంజాబ్, కర్నాటక రాష్ట్రాల్లో ఖర్చు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం తెలంగాణ సొమ్మును మహారాష్ట్ర ఎన్నికల్లో ఖర్చు చేసింది. ఇక్కడ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మొండి చేయి చూపింది. మహారాష్ట్ర ప్రజలు వాస్తవాలు గమనించారు. కాంగ్రెస్ ను ఓడించి బీజేపీకి పట్టం కట్టారు. అక్కడ వార్ వన్ సైడ్ అయ్యింది. జార్ఖండ్ లో టఫ్ ఫైట్ నడుస్తోంది. ఇతర రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల్లోనూ బీజేపీ మెజారిటీ సీట్లు సాధించింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఆమోదం తెలిపారు. ప్రతి ఒక్క పార్టీ రాజకీయ వైషమ్యాలను పక్కనపెట్టి తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నా..

## పాటిమీద ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



పాలకుర్తి నవంబర్ 23 (తెలంగాణ పత్రిక):పవిత్ర కార్తీక మాసం సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ పాటిమీద ఆంజనేయ స్వామి ఆలయంలో నవంబర్ 28 (గురువారం) రోజున 'సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు' కలవు.వ్రతంలో పాల్గొనే భక్తులు ఫోన్ నెంబర్ 9963863862 ను సంప్రదించగలరు.

## సన్న వడ్ల బోనస్ కు మద్దతుగా రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



ఎల్లారెడ్డిపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 23 ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గొల్లపల్లి బస్టాండ్ లో సన్నవడ్లకు బోనస్ ఇచ్చినందుకు శనివారం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు నాయకులు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ రైతులకు సన్నవడ్లకు అదనంగా 500 రూపాయల బోనస్ రైతుల ఖాతాలలో పడటంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఐకెపి సహకార సొసైటీ కేంద్రాలలో వడ్లకు గిట్టుబాటు ధర 2320 రావడంతో పాటు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ పడడంతో రైతుల్లో ఆనందం వ్యక్తం అయింది అంతేకాకుండా రబీ పంట కోసం రైతులు దొడ్డు వడ్ల విత్తనాలు తెచ్చుకొని సాగుకు సన్నద్ధం కాగా సన్న వడ్లకు బోనస్ రావడంతో దొడ్డువడ్ల విత్తనాలను తిరిగి ఇచ్చివేసి సన్న వడ్ల విత్తనాలను తెచ్చుకుంటున్నట్లు రైతులు తెలిపారు రబీ సీజన్లో అత్యధికంగా సన్నవడ్లు పండించడానికి రైతులు సమయతమైనట్లు తెలిపారు గతంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి తదనంతరం రైతుల పక్షపాతిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరు తెచ్చుకోవడం జరిగిందన్నారు రైతు భరోసా కూడా డిసెంబర్ లో వేస్తామనడంతో రైతులు మరింత ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రైతులతోపాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి మాజీ సర్పంచ్ కొండాపురం బాల్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ పందిర్ల సుధాకర్ గౌడ్ డైరెక్టర్లు కృష్ణారెడ్డి గంట చిన్న లక్ష్మి నారాయణరెడ్డి తిరుపతి రెడ్డి సూడిద రాజేందర్ శ్రీకాంత్ రెడ్డి నాయకులు మర్రి శ్రీనివాస్ రెడ్డి చెన్ని బాబు కొండాపురం శ్రీనివాస్ రెడ్డి బండారి బాల్ రెడ్డి పద్మా రెడ్డి ఎలూరి రాజయ్య రవీందర్ రెడ్డి గిరిధర్ రెడ్డి అంజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి అడ్డుగోడలా నిలుస్తున్న ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి

**-కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి -అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుల మీడియా సమావేశం**

**- ఈ సందర్భంగా కైలాస్ శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ**



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 23:అన్నివసతులుఉన్నకామారెడ్డినియోజకవర్గానికిరావలసినఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఈరోజు జుక్కల్ కితరలి వెళ్ళిపోయింది రాష్ట్రంలో 13 నర్సింగ్ కాలేజీలు రాగా కామారెడ్డికి నీ వైఖరి వల్ల రాలేదుప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఎంతో కష్టపడి కామారెడ్డి అభివృద్ధికి నిధులు తీసుకువస్తే దానిపై కూడా విజిలెన్స్ వారికి ఫిర్యాదులు చేసి తెచ్చిన అభివృద్ధి పనులను అడ్డుకోవడం చేస్తున్నావ్నిజామాబాద్ ఆర్మూర్ లో గెలిచిన ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జిలతో కలిసి అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్నారు. ఇద్దరు ముఖ్యమంత్రులను ఓడించినా అని. నీ మొనార్కిజం నీ సైకో శాడిస్ట్ చేష్టల వల్ల, కామారెడ్డి నియోజకవర్గం ప్రభుత్వ అధికారులు కూడా విసిగి వేశారు. ట్రాన్స్ఫర్ చేయించు కుంటున్నారు. సెలవులపై వెళ్ళిపోతున్నారు. దీంతో కొత్తగా ఎవరైన అధికారులు రావడానికి కూడా జంకుతున్నారు. టీవీ ఇంటర్వ్యూలలో మైకులు పట్టుకుని అవినీతి రహిత పాలన అందించడమే నా లక్ష్యం అని ఉపన్యాసం దంచే నీవుడిగ్రీ కాలేజీ భూములలో అవినీతిచేసి అన్యక్రాంతం చేశావు అరోరా కాలేజీ వారికి అప్పనంగా 26 ఎకరాలు అందించావు దానిపై వారు 17 కోట్ల అప్పు చేశారు వాళ్లు దోచింది ఎంత నీకు ఇచ్చింది ఎంత?నీకు దమ్ముంటే కాలేజీ భూముల అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధమేనా నిన్ను గెలిపించిన కామారెడ్డి ప్రజలు ఈరోజు బాధపడుతున్నారు రేవంత్ రెడ్డి ని గెలిపించుకుంటే రాష్ట్రంలోనే కామారెడ్డి అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉంటుండే అని వాపోతున్నారునీ సొంత నిధులు 150 కోట్లతో అభివృద్ధి చేస్తానని అబద్ధపు ప్రచారాలు చేసి గెలిచి కామారెడ్డి ప్రజలను నట్టేట ముంచినవ్వతంలో కేసీఆర్ ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న సీఎంఆర్ఎఫ్ చెక్కులను షబ్బీర్ అలీ ఎంతో కష్టపడి 300 చెక్కులు మంజూరు చేయిస్తే ప్రోటోకాల్ ప్రకారం చెక్కులు నేనే పంచుతా అని సీఎం ఆఫీసులో ధర్నాకు కూర్చున్నావు మా నాయకుడు పెద్దమనసు చేసుకొని చెక్కులు ఎవరు పంచితే ఏమి? నియోజకవర్గ ప్రజలకు మేలు జరగాలని అన్నారుకామారెడ్డి ప్రజలు ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎంపీ ఎన్నికల్లో బిజెపికి ఆధిక్యం ఇచ్చారువిద్యాసంస్థలు, సాగునీరు,తాగునీరు,ఇండస్ట్రీలు, ప్రాజెక్టులు కామారెడ్డికి రావాలంటే ముఖ్యమంత్రి అత్యంత సన్నిహితులు మన ప్రియతమ నాయకుడు షబ్బీర్ అలీద్వారానే సాధ్యంకామారెడ్డి మేధావులారా విద్యార్థులారా నాయకులారా ప్రజలారా ఇప్పటికైనా ఆలోచించండి ఈరోజు ప్రోటోకాల్ కావాలా అభివృద్ధి కావాలా స్థానిక ఎన్నికల్లో మా సత్తా ఏంటో చాటుతాం మీ సొంత నిధులతో చేస్తానన్న అభివృద్ధి ప్రజలే నిన్ను నిలదీసి గ్రామంలో రాకుండా అడ్డుకునే రోజులు దగ్గరపడ్డాయి.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ చంద్ర కాంత్ రెడ్డి. పండ్లరాజు. భీమ్ రెడ్డి. కారంగుల అశోక్ రెడ్డి. గాల్ రెడ్డి. మోహన్ రెడ్డి. గోనె శ్రీనివాస్. మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు. గూడెం శ్రీనివాస్ రెడ్డి. యాదవ రెడ్డి. నాసిలాల్ నాయక్. గుడుగులశ్రీనివాస్. సుతారి రమేష్ . పల్లె రమేష్ గౌడ్ అనంతరెడ్డి.. గడ్డం చంద్రశేఖర్ రెడ్డి. కౌన్సిలర్ సలీం. అంజద్. పాత శివ కృష్ణమూర్తి. జూలూరి సుధాకర్. సుదర్శన్. తదితరులు పాల్గొన్నారు.

## మాల సింహ గర్జన ఉద్యమానికి ఊపిరి పోస్తున్న గ్రామ కమిటీలు



**- నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబురావు**



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 23హుజూర్ నగర్ మండల పరిధిలోని వేపల సింగారం లో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం కమిటీ సభ్యులు. వేపలసింగారం గ్రామ శాఖ మాల మహానాడు సంఘం. అధ్యక్షులు కాళ్ల తిరిపీ రాజులిఉపాధ్యక్షుడు చింతమల్ల వెంకన్న, కార్యదర్శి లక్కమల్ల చిన్నబాబు ,సహాయ కార్యదర్శి వడగసాగర్, కోశాధికారి మండలం రమేష్, లను ఎన్నుకోవడం జరిగింది ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబురావు కి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ మలిదశ ఉద్యమం ఎగిసిపడి తెలంగాణ సాధించుకున్న విధంగా మాలలు ఐక్యతతో తమ రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని మాలలు అంత ఐకమత్యంతో పోరాడాలనిప్రతి ఒక్కరు సమెదలుగా సైనికులుగా పోరాడాల్సిన సమయం వచ్చిందని అన్నారు.మాలలు తమ ఆత్మగౌరవం కోసం పోరాడాలని ప్రతి గ్రామం నుంచి ప్రతి ఇంటి నుంచి ఒక్కొక్కరు ఉద్యమకారుల ఉద్యమించాలని అన్నారు అనంతరం డిసెంబర్ 1 న జరిగే మాలల సింహగర్జన పోస్టర్ స్టిక్కర్స్ ఆవిష్కరించి ప్రతి ఒక్క మాల సోదరులలో ఈ కార్యక్రమం చైతన్యం అవగాహన తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో,జిల్లా కో కన్వీనర్ గొట్టుముక్కల రాములు, దాసరి పున్నయ్య, బుల్లెట్ అరుణ్, ఇట్టి మల్ల వినోద్, గొబ్బె రాము, కోల్లపూడి ప్రవీణ్, మాడుగుల దశరథ్, గొట్టిముక్కల అశోక్, కామల్ల ప్రభాకర్ మర్రి సోమయ్య కామల్ల మరి అన్న కమల ఆనంద్ జడ శ్రీను కొచ్చర్ల ప్రసాద్ జక్కి లక్ష్మణ్ కొచ్చర్ల నరసయ్య పిల్లి భాగ్యరాజు కుందా నరేందర్ లక్కమల రత్నం పేరం మనోజ్ చింతమల నరేందర్ జడ మహేష్ జంగం భరత్ ఉండిటి అశోక్ బుడిగ కరుణాకర్ మామిడి బిక్షం ఉండిటి రవి భారతం చిన్న పిచ్చయ్య ఒడిగ వీరయ్య కామల్ల రాజారావు మెండం పుల్లయ్య లకమల రాములు కామల్ల క్రాంతి ప్రెస్ భారతం హరికృష్ణ భారతం శ్రీను బిఆర్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందా లాల్ పవర్





తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 23 ప్రజా పాలన ప్రజా విజయేత్సవాల 2024 సందర్భంగా హుజూర్నగర్ లోని కౌండిన్య ఫంక్షన్ హాల్ ను జిల్లా కలెక్టర్ శనివారం సాయంత్రం పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్ లో నేడు సాయంత్రం 5:00 గంటలకు జరుగు ఉత్సవాల ఏర్పాట్లు ఆర్డీవో తో కలిసి పరిశీలించారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నీటిపారుదల సివిల్ సప్లై శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు కందుకూరి రఘువీర్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్, సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి ఇట్టి విజయోత్సవాలకు హాజరవుతున్నారు. అధికారులు ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ శాఖలు వారు చేసిన అభివృద్ధి సంక్షేమల ఫ్లెక్సీలను ఫంక్షన్ హాల్ వద్ద ప్రదర్శించాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిన కార్యక్రమాలను వివరిస్తూ జరిగే కళా ప్రదర్శనలు చూడటానికి ప్రజలు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని హుజూర్నగర్ లో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదానికి గురై మృతి చెందిన కుటుంబానికి 5లక్షల చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 23 (తెలంగాణ పత్రిక) వరంగల్ పశ్చిమ నియోజక వర్గం పరిధిలోని 48 డివిజన్ చెందిన ఇటీవల రామిండ్ల విజయ్ కుమార్ ప్రమాదవ శాత్తు విద్యుత్ ఘాతంలో మృతిచెందగా విద్యుత్ శాఖ రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఎక్స్గ్రేషియా మంజూరు అయిన రూ. 5 లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు క్యాంపు కార్యాలయంలో ట్రాన్స్కో అధికారులతో కలిసి చెక్కును అందించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ అబుబాకర్, డివిజన్ అధ్యక్షుడు సింగారపు రవి ప్రసాద్, నాయకులు ఇప్ప శ్రీకాంత్, దొంగల కుమార్, విద్యుత్ శాఖ అధికారులు ఏడి సుబ్రహ్మణ్యం, ఏఈ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



# కార్తీక వనభోజనాల కార్యక్రమానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి ఆహ్వానం

**- అనంతుల రమేష్ గౌడ**

నర్సంపేట నవంబర్ 23( తెలంగాణ పత్రిక ప్రతినిధి)వరంగల్, హన్మకొండ జిల్లా ల గోపా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 24 న ఖిలా వరంగల్ లోని మధ్య కోటలో జరిగే కార్తీక వనభోజనాల ఆహ్వాన పత్రికను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి హన్మకొండ లో శని వారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ... గౌడ కుల గురువు కౌండిన్య మహా ఋషి, కంఠమహేశ్వరుడు, రేణుక ఎల్లమ్మ, వనం మైసమ్మ దేవతలను కార్తీక మాస మహోత్సవం సందర్భంగా గౌడ కులస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్వర్ గౌడ్,బీసీ సంక్షేమ ప్రిన్సిపాల్ సెక్రటరీ, విద్యా శాఖ సెక్రటరీ బుర్ర వెంకటేషం గౌడ్,వరంగల్, హన్మకొండ జిల్లా ల శాసనసభ్యులు హాజరవుతున్నారని మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. గౌడ బాంధవులు అధిక సంఖ్యలో హాజరై కార్తీక వనభోజనాల కార్యక్రమం విజయవంతం చేయాలని రమేష్ గౌడ్,సుధాకర్ గౌడ్ పిలుపునిచ్చారు.



# పెన్షన్ పొందుతున్న పెన్షన్ దారులు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలి

**- ప్రతి సంవత్సరం ఇవ్వాల్సిన లైఫ్ సర్టిఫికెట్ నవంబర్ 30 లోపు సమర్పించాలి**

**- జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం**

వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 23 తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జర్నలిస్టుల కుటుంబాల్లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు సంక్షేమ నిధి నుండి పెన్షన్ పొందుతున్న పెన్షన్ దారులు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాల్సిందిగా జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం నేడొక ప్రకటనలో తెలిపారు.ప్రతి సంవత్సరం ఇవ్వాల్సిన లైఫ్ సర్టిఫికెట్ నవంబర్ 30 లోపు పెన్షన్ దారులు స్వయంగా జిల్లా పౌర సంబంధాల అధికారి ముందుకు వస్తే అక్కడే లైఫ్ సర్టిఫికెట్ జారి చేయడం జరుగుతుందనీ,సకాలంలో లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వని వారి పెన్షన్ నిలుపుదల చేసే అవకాశం ఉన్నందున జిల్లాలోని జర్నలిస్టు పెన్షన్ దారులు సకాలంలో లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాల్సిందిగా తెలియజేసినారు.



# రామకోటి రామరాజు చిత్రకళ అమోఘం, అభినందనీయం

**- గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 23, (తెలంగాణ పత్రిక):ఎన్నో చిత్రాలను ఎన్నో రకాలుగా చిత్రించడం రామకోటికే సాధ్యమని గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. సత్యసాయి బాబా వారి 99వ జయంతి సందర్భంగా గజ్వేల్ సత్యసాయి మందిరంలో శ్రీరామకోటి భక్త సమాజం అధ్యక్షులు రామకోటి రామరాజు ఉలువలతో రూపొందించిన భారీ సాయిబాబా చిత్రాన్ని శనివారం ప్రతాప్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకోటి రామరాజు తనలో ఉన్న అద్భుత కళను ఉపయోగించి ఈ రోజు ఈ సాయిబాబా అద్భుత చిత్రం వేయడం అమోఘం అన్నారు. ఎన్నో చిత్రాలను ఎన్నో రకాలుగా భక్తితో చిత్రించి అందరి అభినందనలు అందుకుంటున్న రామకోటి రామరాజు ధన్యుడని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా సాయిబాబా చేస్తున్న సేవలు అమోఘం అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈవో యెలగందుల సుకెందర్, కన్వీనర్ చెలిమేటి వెంకటేశం, కౌన్సిలర్ గంగిశెట్టి చందన రవీందర్, గుంటుకు రాజు, నవాజ్ మీరా, మాలే శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ చైతన్య విద్యార్థులచే ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం...






**- ముఖ్య అతిథులుగా సీఐ, రమణ మూర్తి**

**- ఎస్.ఐ అరుణ్**

నర్సంపేట నవంబర్ 23( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట పట్టణంలో గల శ్రీ చైతన్య టెక్నో పాఠశాల నందు ప్రతినెల నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా సేఫ్ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐ రమణ మూర్తి మరియు ఎస్.ఐ. అరుణ్ పాల్గొని రోడ్డు భద్రత గురించి ,ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి విద్యార్థులతో కలిసి పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా కార్లో సీటు బెల్టు ధరించని వారికి, హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి విద్యార్థులు పుష్పగుచ్చాలు అందజేసి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని, కుటుంబ సభ్యులందరూ కూడా సంతోషంగా ఉండవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్ రావు, పాఠశాల చైర్మన్ శ్రీధర్, అకాడమిక్ డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం పద్మాకర్, కోఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి, పాఠశాల డీన్ రాజ్ కుమార్, ప్రోగ్రామ్ ఇంచార్జ్ రమేష్, అజయ్,పిటి శేఖర్ మరియు నిరోష తదితరులు పాల్గొనడం జరిగింది.

# డిసెంబర్ 14న జరిగే జాతీయ లోక్ అదాలత్ పురస్కరించుకొని పోలీసులకు సమన్వయ సమావేశం

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 23, (తెలంగాణ పత్రిక): జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని డిసెంబర్ 14 తేదీన గజ్వేల్ కోర్టు ఆవరణలో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ అడిషనల్ సివిల్ జడ్జ్ మండల సేవాధికార సంస్థ చైర్మన్ ప్రియాంక పేర్కొన్నారు. పోలీస్ వారితో సమన్వయ సమావేశంలో వారు మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు పిలుపు మేరకు జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగ్గ కేసుల పరిష్కారం ద్వారా సత్వర, సమన్యాయం కొరకు లోక్ అదాలత్ చక్కని వేదికని వారు అభివర్ణించారు. కావున కక్షిదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోనేందుకు పోలీస్ విభాగము, సంబందిత అధికారులు కృషిచేసి ఎక్కువ మందికి న్యాయం చేసేందుకు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కోర్ట్ సిబ్బంది మండల లీగల్ సర్వీస్ సిబ్బంది, నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితం

**- ఆర్టీసీ వీబీవోలు ఆర్వీ రెడ్డి, జయేందర్ రెడ్డి**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 23, (తెలంగాణ పత్రిక):ఆర్టీసీ బస్సు ప్రయాణం ప్రయాణికులకు ఎంతో సురక్షితమని ఆర్టీసీ వీబీఓలు ఆర్వి రెడ్డి, జయేందర్ రెడ్డిలు అన్నారు. శనివారం గజ్వేల్ మండలంలోని శ్రీగిరిపల్లి గ్రామంలో గజ్వేల్ ప్రజ్ఞా పూర్ డిపో ఆధ్వర్యంలో వికలాంగులకు రాయితీపై ఆర్టీసీ బస్సు పాసులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని గుర్తు చేశారు. ప్రైవేట్ వాహనాల్లో వెళ్లకుండా, వివాహాలకు, శుభకార్యాలకు, శబరిమలకు అద్దె బస్సులు బుక్ చేసుకోవాలని, ప్రజలు ఆర్టీసీని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# గజ్వేల్లో అట్టహాసంగా ఈషా గ్రామోత్సవం...





గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 23, (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని తెలంగాణ క్రీడా ప్రాంగణంలో ఈశా గ్రామోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈశా ఫౌండేషన్ వారు శనివారం నిర్వహించిన ఈ క్రీడా పోటీల్లో 25 వాలీబాల్ జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి ఇన్స్పెక్టర్ సైదా ముఖ్య అతిథిగా విచ్చేసారు. అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యంరాజు, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ మేనేజర్ వెంకటేశ్వర్ గౌడ్ కూడా ఈ కార్యక్రమానికి విచ్చేసి ఆటగాళ్లను ఉత్తేజపరిచారు. ఆటగాళ్లు, ఇంకా పోటీలను చూడడానికి వచ్చిన గ్రామస్తులు అందరూ ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకలో పాల్గొన్నారు. వివిధ సాంస్కృతిక అంశాలతో కోలాహలంగా గ్రామోత్సవం జరిగింది. 2004లో సద్గురు ప్రారంభించిన ఈశా గ్రామోత్సవం, గ్రామీణ భారతదేశ స్ఫూర్తిని పునరుజ్జీవింప జేయడానికి ఉద్దేశించినదని నిర్వాహకులు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో 26 జిల్లాలలో ఈ పోటీలు నిర్వహించబడతాయి. నవంబర్ 16 నుండి డిసెంబర్ 28 వరకు క్లస్టర్(జిల్లా స్థాయి), డివిజనల్(రాష్ట్ర స్థాయి) %ఢ% ఫైనల్(దక్షిణ భారత దేశ రాష్ట్రాల పోటీ) - 3 దశల్లో మ్యాచ్లు నిర్వహించబడతాయి. ప్రతీ స్థాయిలో మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లకు మెరిట్ సర్టిఫికేట్, నగదు బహుమానం ఉంటుంది. సద్గురు ఇంకా వేలాది మంది సమక్షంలో ఫైనల్ ఈవెంట్ ఈ ఏడాది డిసెంబర్ 28న ఈశా యోగా సెంటర్, కోయంబత్తూరు లోని ఆదియోగి వద్ద జరగనుంది. విజేత జట్లకు ఈశా రిజువినేషన్ ట్రోఫీ ఇంకా నగదు బహుమతులు - వాలీబాల్ (పురుషులు) రూ. 5 లక్షలు, త్రోబాల్ (మహిళలు) రూ. 5 లక్షలు. మొత్తంగా కోటి రూపాయలకుపైగా నగదు బహుమతులు ఉంటాయి.

# జిల్లా పోక్సో కోర్టు స్పెషల్ ప్రాసిక్యూటర్ కు ఘన సన్మానం

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 23 (తెలంగాణ పత్రిక): జిల్లా పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఎస్ పీ పీ) గా నియమితులైన ఏ రాంబాబ్ ను నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్, సోషల్ సర్వీస్ ఆఫ్ ఇండియా సభ్యుడు, అడ్వకేట్ కాగితపు సునీల్ కుమార్ శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షులు, అడ్వకేట్ రాజలింగు మోతె పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ జీవన్ముక్త మహారాజ్ ఉత్సవానికి ముస్తాబైన రుక్మిణి పాండురంగ దేవాలయం ఉత్సవాలు

అందోల్ నియోజకవర్గం నవంబర్. 23 తెలంగాణ పత్రిక గ్రామం అంతార%శీ%,మండల్ మునిపల్లి,సంగారెడ్డి జిల్లా, అంతారం పీఠాధిపతులు జ్ఞానేశ్వర్ బాలరాజ్ మహారాజ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో జరుగు ఉత్సవాలను భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో కోరినవారి కొంగు బంగారమై, అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, ఉండాలని పూజించి అభిషేకాలు నిర్వహించి తమ కోరికలు కోరుకుంటారని, ఈ ఏడాది కూడా జరుగు ఆ యొక్క జీవన్ముక్త మహారాజ్ ఉత్సవ రోజు వారి కార్యక్రమాలు, 25/11/2024వ రోజు సికరస్థాపన.26/11/2024వ రోజు గరుడవాహనం.27/11/2024వ రోజు మహాపూజ.28/11/2024వ రోజు గోపాల్ కాల.29/11/2024వ రోజు రథోత్సవము. జరుగు కార్యక్రమాలలోభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించ గలరని జ్ఞానేశ్వర్ బాలరాజు మహారాజ్ కోరారు.



# దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేసిన వోడ్నాల యగ్నేష్

గంగాధర నవంబర్ 23 (తెలంగాణ పత్రిక) : కాంగ్రెస్ పార్టీకి చెందిన చొప్పదండి నియోజకవర్గ యువజన నాయకుడు వోడ్నాల యగ్నేష్ గంగాధర మండలంలోని ఉప్పర మల్యాల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ (శీతల దేవి) ఆలయానికి తన వంతు సాయంగా 20 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొల్లాడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మోతె నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ ముద్దం నగేష్, విజయేందర్, దోమకొండ మహేష్,కిషన్, పిట్టల మల్లేశం, ఒడ్నాల వంశీ, కమటం%శీ% శ్రీనివాస్, ఆముదాల రోహిత్ రెడ్డి, గ్రామ ప్రజలు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు



## దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేసిన వోడ్నాల యగ్నేష్



గంగాధర నవంబర్ 23 (తెలంగాణ పత్రిక) : కాంగ్రెస్ పార్టీకి చెందిన చొప్పదండి నియోజకవర్గ యువజన నాయకుడు వోడ్నాల యగ్నేష్ గంగాధర మండలంలోని ఉప్పర మల్యాల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ (శీతల దేవి) ఆలయానికి తన వంతు సాయంగా 20 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొల్లాడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మోతే నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ ముద్దం నగేష్, విజయేందర్, దోమకొండ మహేష్,కిషన్, పిట్టల మల్లేశం, ఓడ్నాల వంశీ, కముట%శీ% శ్రీనివాస్, ఆముదాల రోహిత్ రెడ్డి, గ్రామ ప్రజలు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## పాదయాత్రను విజయవంతం చేయండి...

**-తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్.**
**- కరీంనగర్ నుండి వేములవాడ వరకు ఉద్యమకారుల మహా పాదయాత్ర.**
**- కాంగ్రెస్ ప్రభుత్వం పైన తెలంగాణ ఉద్యమకారుల ఆశలు**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-23 (తెలంగాణ పత్రిక): తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ నెల 27న జరిగే తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప మహా పాదయాత్రను విజయవంతం చేయాలని, తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ కరీంనగర్ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. అనంతరం వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి కి మొక్కులు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు , రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ల నేతృతంలో ఉద్యమకారుల సంక్షేమాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఉద్యమ నాయకుడు రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఇటీవలే ముఖ్యమంత్రి కి లేఖ రాసారని, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పొన్నం ప్రభాకర్ కు ఉద్యమకారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ పాదయాత్రలో ప్రతి తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దబ్బెడ చంద్రకళ, పోతు జోతి రెడ్డి, పిడుగు కృష్ణ , తదూరి శ్రీమాన్,కందుల సదాశివ, బింగి రాజు, లలిత ఠాగూర్, కర్నాటి



సీతక్క, అక్క పాక లక్ష్మి, కళావతి, హరిత, బూర్ల ధనంజయ్, మారం మల్లేశం, మద్దెల సంజీవ్, మూల మల్లేశం, గట్టు సమ్మయ్య, పెంచల మల్లయ్య, భాస్కర్, శ్రీనివాస్, తిరుపతి, వీరేశం, రౌతు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**- నిరుపేద మృతురాలి కుటుంబానికి 50 కేజీల బియ్యం వితరణ**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 23. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం పరిధిలోని, మైలారం గ్రామ పంచాయతీలోని నిరుపేద కుటుంభానికి చెందిన, బాధవత్ బాజీ అనే మహిళా అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మైలారం కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బోడ ఈర్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు సిద్దబోయిన లక్ష్మి నారాయణలు హుటా హుటిన ఆ నిరుపేద స్వగృహానికి చేరుకొని, ఆమె పార్థీవ దేహం పై పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తదానంతరం తక్షణం సహాయంగా, 50 కేజీల బియ్యాన్ని ఆ నిరుపేద కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమం లో తండావాసులు



బాధవత్ యంకు, మల్లెల లక్ష్మన్, బానోత్ ఈర్య, బానోత్ వీరన్న, మాజీ సర్పంచ్ బానోత్ కమలమ్మ శంకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ఐదు రూపాయల భోజనాన్ని అమలు చేయాలి

**- నర్రగిరి, భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర కమిటీ సభ్యుడు**

తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో శంషాబాద్, భవన నిర్మాణ కార్మికుల కోసం ఐదు రూపాయల భోజన పథకాన్ని అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు నర్రగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆందోళన కారణాలు:శంషాబాద్ అడ్డాలో భవన నిర్మాణ కార్మికులు గంటల తరబడి రోడ్డు పైన పనుల కోసం ఎదురు చూస్తున్నారు. తగిన సౌకర్యాలు లేకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డిమాండ్లు: కార్మికులు



ఉండడానికి షెడ్డులు నిర్మించాలి. టాయిలెట్స్, మంచినీటి సదుపాయం కల్పించాలి. భవన నిర్మాణ కార్మికులకు ఐదు రూపాయల భోజన పథకాన్ని తక్షణమే అమలు చేయాలి. ప్రభుత్వానికి హెచ్చరిక:నర్రగిరి తన ప్రకటనలో ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ: రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే, భవన నిర్మాణ కార్మికులతో కలిసి శంషాబాద్ తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు."కార్మికుల హక్కుల కోసం పోరాడడం అనివార్యం" అని నర్రగిరి స్పష్టం చేశారు. ఈ డిమాండ్లను మున్సిపల్ అధికారులు మరియు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిశీలించి అమలు చేయాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు.

## కార్తీక వనభోజనాల పోస్టర్ ఆవిష్కరణ...

**- మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్**

నర్సంపేట నవంబర్ 23( తెలంగాణ పత్రిక ప్రతినిధి)వరంగల్, హన్మకొండ జిల్లా ల గోపా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 24 న ఖిలా వరంగల్ లోని మధ్య కోటలో జరిగే కార్తీక వనభోజనాల పోస్టర్ ను శని వారం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ గౌడ్, ధనసరి సీతక్క, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్వర్ గౌడ్, వరంగల్, హన్మకొండ జిల్లా ల శాసనసభ్యులు హాజరవుతున్నారని మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్ తెలిపారు. గౌడ బాంధవులు అధిక సంఖ్యలో హాజరై కార్తీక వనభోజనాల కార్యక్రమం విజయవంతం చేయాలని సుధాకర్ గౌడ్ పిలుపునీచ్చారు. ఈ కార్యక్రమంలో , రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్ ,గౌడ సంఘం నాయకులు కందుకూరి వెంకటేశ్వర్లు గౌడ్, బూర్గు సాయి రాజు గౌడ్,సట్ల సురేష్ గౌడ్, కందుకూరి అశోక్ గౌడ్, మేరుగు రమేష్



గౌడ్, దొమ్మటి శ్రీనివాస్ గౌడ్, బూర్గు కట్టయ్య గౌడ్, గోపగాని రాజు గౌడ్, మంద రవి గౌడ్, కందుకూరి జనార్దన్ గౌడ్, పోశాల జనార్దన్ గౌడ్, గోపగాని చంద్ర మౌళి గౌడ్, జలగం నర్సయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



**- వరి కొనుగోలు కేంద్రంలో ధాన్యం శుభ్రం చేసుకోడానికి ఫ్యాన్ లు ఉండాలి**
**-ఎలాంటి కారణం లేకుండా వరి ధాన్యాన్ని తూకం తక్కువ చూపడానికి వీలు లేదు**
**- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 23 తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతి వరి కొనుగోలు కేంద్రంలో ధాన్యం శుభ్రం చేసుకోడానికి ఫ్యాన్ లు ఉండాలని, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం పెద్దమందడి



మండలం మణిగిల్ల గ్రామంలో ఐ. కె.పి ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కోనుగోలు కేంద్రంలో రైతులకు కల్పించిన వసతులు పరిశీలించి రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రంలో 40 కిలోలకు ఒక అర కిలో అదనంగా తూకం చేసి వరి బస్తాలు మిల్లులకు పంపిస్తే అక్కడ తూకం తక్కువ చేసి చూపుతున్నారని కలక్టర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన కలేక్టర్ లారి వెంట ఒక రైతును మిల్లుకు పంపించాలని రైతు సమక్షంలో తూకం చూసుకోవాలని సూచించారు. కారణం లేకుండా తూకం తక్కువ చూపడానికి వీలు లేదని ఆదేశించారు. డి.పి.యం అరుణ, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు కలక్టర్ వెంట ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పైలెట్ ప్రాజెక్టు జిల్లాలకు చోటు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 23: తెలంగాణ పత్రిక: ఇందిరమ్మ ఇండ్ల సర్వే పైలెట్ ప్రాజెక్టు క్రింద మెదక్ జిల్లాకు చోటు కల్పించబడిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం హవేలీ ఘనపూర్ మండలం లింగసాన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో తెలంగాణ రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు కింద మెదక్, నిజామాబాద్, మహబూబ్ నగర్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు ఎంపిక కాబడినట్టు కలెక్టర్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద మన మెదక్ జిల్లాకు చోటు దక్కడ అభినందనీయమని,ఇందులో హవేలీ ఘనపూర్ మండలం లింగ్ సాన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సర్వే తీరును సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగ్ సాన్ పల్లి గ్రామం, మెదక్ మున్సిపాలిటీలో వార్డ్ నెంబర్-05 ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు. సర్వే వేగం పెంచాలని,తెలంగాణలో సొంత జాగా ఉండి ఇండ్లు లేని నిరుపేదలకు తొలిదశలో ఇందిరమ్మ



ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ ఈ నర్సింలు, ఈడియం సందీప్ హవేలీ ఘన్పూర్ ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ సంధ్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలకు నిలయం బెల్లంపల్లి మున్సిపాలిటి

**- ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్**

బెల్లంపల్లి, నవంబర్ 23 (తెలంగాణ పత్రిక):బెల్లంపల్లి మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ మేనేజర్ కు ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ లు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా, వారు మాట్లాడుతూ, బెల్లంపల్లి పట్టణంలో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని, గత పది, పదిహేను రోజులుగా మంచినీళ్లు రాకపోవడంతో ప్రజలు తీవ్రమైన నీటి ఎత్తడిని ఎదుర్కొంటున్నారని, కనీసం నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని పంపించడం లేదని, చెత్త బండ్లు కూడా రాక ఎక్కడి చెత్త అక్కడే పేరుకు పోతుందని అన్నారు. పాలిటెక్నిక్ కళాశాల రోడ్డుకు ఇరువైపుల వ్యాపారులు చెత్త వేస్తున్నారని, కాలేజ్ దగ్గరి ట్రాన్స్ఫార్మర్ వద్ద చెత్త పేరుకు పోయిందని దీని వల్ల అటు విద్యార్థులకు, బస్తి ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని, అదేవిధంగా అనేక వార్డుల్లో డ్రైనేజీలు లేకపోవడంతో నీరు రోడ్డు మీదే ప్రవహిస్తుందని, పారిశ్యుద్ధ కార్మికులతో శుభ్రపరచడం లేదని దీనివల్ల దోమలు, ఈగలు తో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. కేవలం కొబ్బరికాయలు కొట్టడానికే అధికారులు, ప్రజా



ప్రతినిధులు పరిమితమయ్యారని,సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని, ప్రజలకు హాని కలిగించే కోనోకార్పస్ చెట్లను తొలగించాలని విన్నవించిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,వెంటనే అన్ని వార్డుల్లో నీటి, రోడ్డు, డ్రైనేజి, పారిశ్యుద్ధ, విద్యుత్తు సమస్యలతో పాటు ఇతర ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎంసిపిఐ(యు) పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ కార్యదర్శులు ఆరెపల్లి రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కోమటిపల్లి హై స్కూల్-హాల్ టికెట్స్ పంపిణీ..

**- ఒత్తిడి వద్దు-ఎన్ఎంఎంఎస్ సాధించాలి..**
**- ఎపిసి చైర్మన్ చామంతి.**

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 23:నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలకు హాజరయ్యే మండలంలోని కోమటిపల్లి హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు ఎఎపిసి చైర్మన్ కొట్టం చామంతి యాకమూర్తి,ఇన్చార్జి హెచ్ఎం ఎస్.రంగయ్య శనివారం హాల్ టికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్-హెచ్ఎం లు మాట్లాడుతూ. ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాసి స్కాలర్షిప్ సాధించాలని విద్యార్థులకు సూచించారు. స్కాలర్షిప్స్,ఇతర టాలెంట్ పరీక్షలు రాసే విధంగా విద్యార్థులను ప్రోత్సహించి శిక్షణను ఇచ్చిన ఇల్లెందుల నరేందర్ సార్ తో పాటు,ఉపాధ్యాయ బృందాన్ని వారు అభినందించారు. ఎన్ఎంఎంఎస్ ఇంచార్జి నరేందర్ సార్ మాట్లాడుతూ..పరీక్ష సామాగ్రిని అందజేసిన చైర్మన్ చామంతి యాక మూర్తిని,



మెటీరియల్,ప్రాక్టీస్,ఓఎంఆర్ పేపర్స్ వంటి సాంకేతిక సహకారం అందించిన మాధవ్, రాజయ్య సార్లకు,సహకరించిన హెచ్ఎం జ్యోతి,ఇన్చార్జి హెచ్ఎం రంగయ్య లతోపాటు టీచర్స్ కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజయ్య,దయాకర్,బలరాం మాధవ్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన గ్రామస్థులు

**- గ్రామస్థులు మిత్రుల సహకారంతో**

దుబ్బాక ప్రతినిధి,నవంబర్23(తెలంగాణ పత్రిక):దుబ్బాక మండలం రాజక్కపేట మధిర గ్రామం ఎల్లాపూర్ కు చెందిన జిల్లెల్ల రాజెల్లు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించాడు. మృతునికి భార్య ఒక కూతురు ఉన్నారు. చేయి చేయి కలుపుకొని మంచి మనసుతో



గ్రామస్థులు, మిత్రుల సహకారంతో విరాళాలు సేకరించి బాధిత కుటుంబానికి రూపాయలు 52000/- అందించి. మృతుని కూతురు పేరు మీద కుటుంబ సభ్యులతో కలిసి పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డ్ డిపాజిట్ చేశారు. బిఆర్ఎస్ నాయకులు పర్శరాములు 25 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో కాస్తి చందు, శంకర్,స్వామి,బైకరిబాలరాజు,పర్శ రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను విజయవంతం చెయ్యండి

**- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 23 రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి డిసెంబర్ 7 నాటికి సంవత్సరం పూర్తి చేసుకుని విజయవంతంగా రెండో సంవత్సరం లోకి ఆడిగిడుగుతున్నందున రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.అందులో బాగంగా నేడు ఆదివారం సాయంత్రం 5 గంటలకు హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందనిఈ విజయోత్సవాల కార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసేందుకు గాను ముగ్గురు సభ్యులతో కూడిన సమన్వయ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.హుజుర్నగర్ మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్, తన్నీరు మల్లికార్జున్ లు ఇందులో సభ్యులుగా ఉండి కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు

# ఎమ్మార్పీఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు

తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 23 నల్లగొండలో జరిగే ఆత్మీయ సమ్మేళన మనకు హుజూర్నగర్ నియోజవర్గం నుండి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి.ఎంజెఎఫ్ నాయకులు. హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి బచ్చలకూరి ప్రసాద్ మాదిగ ఆధ్వర్యంలో బయలుదేరారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి బచ్చలకూరి ప్రసాద్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా దండోరా ఉద్యమాన్ని స్థాపించి ఎమ్మార్పీఎస్ పేరుతో సామాజిక న్యాయానికై నిరంతరం గౌరవ శ్రీ మందకృష్ణ మాది గ గారి పోరాటంతో ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది ఆ తీర్పును అమలు చేయడంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించినందుకు శనివారం నల్లగొండలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగింది ఇకనైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఏబిసిడి వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని ఈ సభ ద్వారా డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎం జె ఎఫ్ నాయకులు హుజూర్నగర్



మండల అధ్యక్షులు గుండెపంగు బాబు మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు ఒగ్గు విశాఖ మాదిగ చింతలపాలెం మండల అధ్యక్షులు కనితి ప్రశాంత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నందా లాల్ పవర్





తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 23 హుజూర్నగర్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ఆకస్మికంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. హాస్టల్ నందు భోజన పరివేక్షణ కొరకై విద్యార్థినులచే మిస్ కమిటీ ఏర్పాటు చేయాలని, ఈ కమిటీ వసతి గృహమునకు తీసుకువచ్చే నిత్యవసర సరుకులు, కూరగాయలు, పండ్లు ,కమిటీ పరిశీలించి రిజిస్టర్లలో నమోదు చేసిన తర్వాతే అల్పాహారం, భోజనాలు తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు, వసతి గృహ ఇన్చార్జిలు తప్పక వసతి గృహాలను పరిశీలించి నివేదిక అందజేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం విద్యార్థులతో భోజనం చేస్తు విద్యార్థులతో మాట్లాడారు హాస్టల్ నిర్వహణ విధానాన్ని బోధన విధానాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు జిల్లా కలెక్టర్ పిల్లలు ఆరోగ్యంగా ఉండి మంచిగా చదువుకోవాలని ప్రభుత్వం మీ చదువుల కొరకు అన్ని ఏర్పాట్లు చేసిందని పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. ఇక నుండి ఆన్ని ఆకస్మిక తనిఖీలు ఉంటాయని అన్ని వసతి గ్రుహాలు,రెసిడెన్సియల్ స్కూల్స్, కెజిబివిలు, పరిశుభ్రత గా ఉండాలని,మేను ప్రకారం అహారం అందించాలని, గుణాత్మక విద్యాబోధన చెప్పాలన్నారు.

# ఇతర క్లబ్బులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఇ.వి. వి ఈశ్వర్ కుమార్

లయన్స్ క్లబ్ ఎలైట్ చేస్తున్న విబిన్న సామాజీక సేవా కార్యక్ర మాలు ఇతర క్లబ్లకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఇ.వి.వి.ఈశ్వర్ కుమార్ పేర్కోన్నారు. కాకినాడ అచ్చంపేట జంక్షన్ వద్ద లయన్స్ క్లబ్ ఎలైట్ ఆధ్వర్యంలో అధికార పర్యటనకు విచ్చేస్తున్న లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఇ.వి.వి. ఈశ్వర్ కుమార్ మంగాదేవి దంపతులకు ఘనస్వాగతం పలికారు. అక్కడ నుండి ప్రత్యేక వాహనంపై వారిని భారీ ఊరేగింపుగా అక్కడేగల ఏకంబరేశ్వరస్వామివారి ఆలయంకు తీసుకువెళ్ళి అక్కడ ప్రత్యేక పూజలు చేయించారు. అక్కడ నుండి ర్యాలీగా కల్పన సెంటర్ లోగల మహర్షి బులుసు సాంబమూర్తి వికలాంగ బాలికల ఆశ్రమ పాఠశాల వద్దకు తీసుకువచ్చారు. సాంబమూర్తి పాఠశాల వద్ద చిన్నారులు పూలు జల్లుతూ లయన్ క్లబ్ సభ్యులకు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఎలైట్ ప్రెసిడెంట్ ఎం.ఎస్.ఆర్.వి.సత్యనారాయణ అధ్యక్షత వహించగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఈశ్వర్కుమార్ మంగదేవి దంపతులు ముఖ్యఅతిథులుగాను రీజనల్ చైర్పర్సన్ పద్మతులసి విశిష్ట అతిథిగాను, జోన్ చైర్పర్సన్ చిట్నీడి నాగమణి గౌరవ అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదాశీర్వచనం అందించారు. కార్యక్రమంలో బాగంగా తొలుత ముఖ్యఅతిథులు ఈశ్వర్కుమార్ మంగదేవి దంపతులు, ప్రెసిడెంట్ %మీ=ఎ% సత్యనారాయణలు మహర్షి సాంబమూర్తి వికలాంగ ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలోగల ఉసిరి చెట్టుకు పూజలు చేసి పర్యావరణ పరిరక్షణలో బాగంగా మొక్కలు నాటారు. అనంతరం లక్ష 50 వేల రూపాయలతో నూతనంగా నిర్మించిన ఆర్.ఒ. ప్లాంట్ను ముఖ్యఅతిథి ఈశ్వర్కుమార్ దంపతులు పూజా కార్యక్రమం నిర్వహించి కొబ్బరి కాయలు కొట్టి రిబ్బన్ కత్తిరించి ప్రారంబించారు.అదేవిదంగా క్లబ్ విద్యార్థులకు ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప న్ను డిస్ట్రిక్ట్ గవర్నర్ ఈశ్వర్కుమార్ రిబ్బన్ కత్తిరించి ప్రారంబించారు.అనంతరం చిన్నారులకు ప్యాడ్స్ కాంసెస్ బాక్సు చాక్లెట్లు పంపిణి చేసారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథు



లను మహర్షి బులుసుసాంబమూర్తి వికలాంగ ఆశ్రమ పాఠశాల కార్యవర్గం ప్రెసిడెంట్ జవహర్ ఆలీ, సెక్రటరీ దామెర మురళీ, ట్రెజరర్ సయ్యద్ సలార్, ఈశ్వర్ కుమార్, సత్యనారాయణలను సాలువా కప్పి ఘనంగా సత్కరించారు. గవర్నర్ అధికార పర్యటన ను పురస్కరించుని ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో గవర్నర్ ఈశ్వర్కుమార్ మంగదేవి దంపతులు పాల్గొని చిన్నారు లతో కేక్ను కట్ చేయించారు. ఈసందర్భంగా డిస్ట్రిక్ట్ గవర్నర్ ఈశ్వర్కుమార్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఎలైట్ చేస్తున్న విభిన్న సామాజీక సేవా కార్యక్రమాలు ఇతర క్లబ్లకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయన్నారు. రీజనల్ చైర్మన్ పద్మతులసీ మాట్లాడుతూ ఎలైట్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. క్లబ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ మాట్లాడుతూ చక్కటి సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సహకరిస్తున్న క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో పాస్ట్ గవర్నర్ డా? బాదం బాలకృష్ణ క్లబ్ అడ్మినిస్ట్రేటర్ పాస్ట్ గవర్నర్ ముంజులూరి విశ్వేశ్వరరావు, ఫస్ట్ వి.డి.జి. చిట్నీడి శ్రీనివాస్, క్లబ్ అసిస్టెంట్ సెక్రటరీ రాఘవరావు ట్రెజరర్ కె.వి.వి.సత్యనారాయణ, కెప్టెన్ మంగరాజు, ఎస్.వి.వి.సుబ్రహ్మణ్యం, గుటూరు సత్యనారాయణ, నల్లమిల్లి సత్తిరెడ్డి, కిషోర్, కుమార్, కటకం శ్రీనివాస్, సాగర్, వాణి పెద్ద సంఖ్యలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు..

# నేరాల నిర్మూలన,శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కార్డెన్ అండ్ సెర్చ్ తనిఖీలు

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ : అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపైన చర్యలు తప్పవు కాలనీలలో కొత్త వ్యక్తుల కదలికను పోలీసులకు సమాచారం ఇవ్వాలివనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వనపర్తి డిఎస్పీ,వెంకటేశ్వర రావు , వనపర్తి సీఐ,ఎం. క్రిష్ణ గార్ల ఆధ్వర్యంలో సీఐలు - 02, ఎస్సైలు -12 మంది మొత్తం 80 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి వనపర్తి రూరల్ పోలీస్టేషన్ పరిధిలోని జంగాలగుట్ట, బుడగ జంగాల కాలనీల లో పోలీసులు ఆకస్మికంగా కార్డెన్ అండ్ సెర్చ్ తనిఖీలు నిర్వహించి సుమారు 250 ఇళ్లను సోదాలు చేశారు. పత్రాలు సరిగా లేని మరియు నెంబర్ ప్లేట్ లేని 2,కార్లు3,ఆటో 25 ద్విచక్రవాహనాలుమొత్తం30 వాహనాలు అదుపులోకి తీసుకొని సీజ్ చేసి వనపర్తి రూరల్ పోలీస్టేషన్ కు తీసుకువెళ్లారు. సంబంధిత వాహనాల యజమానులు తమ వాహనాల పత్రాలను చూపించి వాహనాలను తీసుకువెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి , ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా నిషేధిత గుట్కా ల మరియు గుడుంబా తయారీ, గంజాయిని విక్రహిచడం, పీడీస్ రైస్ అక్రమ రవాణా, కలప అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గుడుంబా,గుట్కా,గంజాయి లాంటి అక్రమ వ్యాపారం, చట్ట వ్యతిరేకమైన కార్యాకలాపాలకు పాల్పడకూడదన్నారు.వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. వాహనాల సంబందించిన ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ కలిగి ఉండాలి అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉండి ఏదైనా ప్రమాదం జరిగిన సమయంలో ఇన్సూరెన్స్ వర్తించదు మరియు ఇన్సూరెన్స్ గడువు ముగిషాక ముందే దానిని రెనివల్ చేపించుకోవాలని సూచించారు. మహిళల భద్రతే పోలీసుల లక్ష్యం అన్నారు. మహిళలు, యువతులు, చిన్నపిల్లలతో మర్యాదగా ప్రవర్తించి వారిని గౌరవించాలి. మన కుటుంబ సభ్యులతో ఎంత మర్యాదగా ఉంటామో బయట వారితో కూడా అలాగే మెదలాలని సూచించారు.మహిళ పట్ల, చిన్న పిల్లలపట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారిని మానసిక, శారీరకంగా హింసించిన వారిపట్ల చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు.ప్రజలు, మహిళలు ఆపద సమయంలో, ఎవరైనా చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు



పాల్పడిన, యువకులు గుంపులు గా ఏర్పడి బహిరంగ మద్యపానం సేవించిన, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం ఇచ్చే అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అన్నారు. ప్రజల రక్షణ, ప్రజలకు పోలీసులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారు అనే భరోసా నమ్మకం కలిగించే కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగానే కమ్యూనిటీ కాంటాక్ట్ పోలీసింగ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. కాలనలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు. మీ కాలనీ లో ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే డయల్ 100 కు గాని సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు. సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని మనకు తెలిసినటువంటి నెంబర్ నుంచి వచ్చిన మెసేజ్లను లింకును ఓపెన్ చేయొద్దని, అత్యాశకు పోయి లాటరీ వచ్చిందని, లోన్ వచ్చిందని వచ్చిన, ఏదైనా గిఫ్ట్ లు వచ్చాయని ఫోన్ కాల్స్ వచ్చిన మెసేజ్ లు వచ్చినా వెంటనే వాటికి సమాధానమిస్తూ ఓటిపి లను పిన్ నెంబర్లను చెప్పకూడదు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన ట్లయితే వెంటనే 1930 లేదా డయాల్ 100 కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ, రాందాస్ తేజావత్, వనపర్తి డిఎస్పీ,వెంకటేశ్వర్ రావు, వనపర్తి సిఐ, ఎం, కృష్ణ, కొత్తకోట సిఐ, రాంబాబు, సాయుధ దళ రిజర్వ్ ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు, వనపర్తి రూరల్ ఎస్సై, జలేందర్ రెడ్డి, అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్, మరియు కానిస్టేబుల్స్, మహిళ కానిస్టేబుళ్లు. హెూంగార్డ్స్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో రెవిన్యూ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలి

**- జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా**



శనివారం కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా,డీఆర్వో జె.వెంకటరావుతో కలిసి రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, రోడ్డు భవనాలు శాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ పనులు, పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి తిసుకున్న చర్యలు, నగర వనం, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులకు స్థలం గుర్తింపు, రీ సర్వే గ్రామసభల నిర్వహణ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ వంటి అంశాలపై జేసీ.. క్షేత్రస్థాయి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ.. జిల్లాలో నిర్మాణ పనులకు సంబంధించి ఆటంకం లేకుండా వేమగిరి, తీపర్రు దగ్గర రెండు ఇసుక రీచ్చులు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా కాకినాడ జిల్లాలో కాకినాడ రూరల్, పెద్దాపురం, గొల్లప్రోలు మూడు ప్రాంతాల్లో ఇసుక స్టాక్ పాయింట్ల నిర్వహణకు అవసరమైన ఏజెన్సీలను ఇప్పటికే గుర్తించడం జరిగిందని త్వరలో ఇసుక స్టాక్ పాయింట్లు నుంచి కూడా ఇసుక బుక్ చేసుకివచ్చాని జేసి తెలిపారు. జాతీయ రహదారి పనులకు సంబంధించి భూసేకరణ పనులు వేగవంతం చేసి, పనులు ప్రారంభించేలా చూడాలన్నారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో రెవెన్యూ విషయాలపై అందిన అర్జీలపై శ్రద్ధ వహించి అర్జీదారులకు సంతృప్తికర పరిష్కారాలు అందించాలన్నారు. నగర వనం, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు ఏర్పాటుకు ప్రభుత్వ భూముల గుర్తించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా వరి కోతలు ముమ్మరంగా మొదలయ్యేయని, ధాన్యం కొనుగోలు నిమిత్తం జిల్లాలో 277 రైతు సేవా కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగిందన్నారు. క్షేత్రసాయిలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు రెవెన్యూ అధికారులు కృషి చేయాలన్నారు. రిజర్వేకు సంబంధించ వివిధ మండలాల్లో జరిగిన గ్రామసభలలోని అంశాలను జేసీ రాహుల్ మీనా అధికారులతో చర్చించారు. సమావేశంలో కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీమణి, ఎన్ఎచ్ఏఐ పీడీ డీ.బెనర్జీ, రోడ్డు భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ కాంత్, పౌరసరఫరాల సంస్థ డీఎం ఎం.దేవుల నాయక్ అన్ని మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు జరుగక మునుపే ప్రజలు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించిన పోలీసులు

కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామంలోని ఆదిత్య యూనివర్సిటీ నందు గండేపల్లి ఎస్ఐ యు వి.శివ నాగబాబు ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు...ఈ అవగాహన సదస్సులో భాగంగా ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సంబంధించిన వీడియోలు మరియు సైబర్ క్రైమ్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లను ప్రదర్శించి, సదస్సుకు హాజరైన విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. గుడ్ టచ్,"బ్యాడ్ టచ్ , స్వీయ రక్షణ, బాల్య వివాహాలు, తెలియని వయసులో ప్రేమ, ఆకర్షణ, సోషల్ మీడియాలో పరిచయాలు, ఆన్లైన్ వేధింపులు, ప్రేమ పేరుతో వలవేసి చేసే ఆర్థిక, శారీరక, మానసికంగా ఇబ్బందులు, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, మరియు చట్టాలపై కూడా విద్యార్థినులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని, అవగాహన తోనే సైబర్ నేరాల బారిన పడకుండా ఉండగలమని, కావున ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన ఏర్పరచుకొని సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.అనంతరం సైబర్ నేరాల పై అవగాహన వీడియోలను వాట్సప్ ద్వారా షేర్ చేశారు. సదరు



వీడియోలను సోషల్ మీడియా వేదికగా ప్రజలకు చేర్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.సైబర్ నేరాల పై రిపోర్ట్ కొరకు సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 సంప్రదించాలన్నారు. సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే హెల్ప్ లైన్ నెంబర్ 1930కి , సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో నమోదు చేయండి. విద్యార్థిని,విద్యార్థులంతా నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మద్యం సేవించే వాహనాలు నడపరాదని హెచ్చరించారుద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించారు.